

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం  fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
12-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 312, పేజీలు : 10+4 వెల : 6.50


20న 'యువగళం' జైత్రయాత్ర విజయోత్సవం 3లో

తెలుగు రాష్ట్రాలనుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

## మంగళగిరి వైఎస్సార్సీ ఎమ్మెల్యే
# ఆర్కే రాజీనామా
### ఇంకా ఆమోదించలేదన్న స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీకి చెందిన మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) రాజీనామా చేసారు.అధికార వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు.ఆర్కే రాజీనామా వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది.గత కొంత కాలంనుంచి క్రియాశీలక రాజకీయాలకుదూరంగా ఉంటున్నారు. దాంతో ఆయన పార్టీకి దూరమవుతున్నట్లు ప్రచారం జరిగినా వాటిని ఆర్కే ఖండించారు.ఈ నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే పదవికి సోమవారం రాజీనామా చేసి అధికార పార్టీ వర్గాలకు షాకిచ్చారు.ఎమ్మెల్యే పదవితో పాటు వైకాంగ్రెస్‌కు ఆయన రాజీనామా చేసారు. శాసనసభ్యత్వానికి తన రాజీనామాను ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభాపతి కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి ఆ లేఖను అందజేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీగా ఇటీవల గంజి చిరంజీవికి పార్టీ బాధ్యతలను అప్పగించింది.2019లో అప్పటి రాష్ట్రమంత్రి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై ఆర్కే విజయం సాధించారు.అప్పట్లో ఆయనకు మంత్రి పదవి లభిస్తోందని ఆర్కే ఆశపడ్డారు. ఈ క్రమంలో ఆయన పార్టీకార్యకలపాలకు దూరంగా ఉంటున్నారు. సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితునిగా ఉండే గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంతో ≫2

## గాజువాక వైఎస్సార్సీ ఇన్‌ఛార్జి
# టి దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

**గాజువాక, డిసెంబరు 11, ప్రభాతవార్త:** గాజువాకలో వైఎస్సార్సీకి భారీ షాక్ తగిలింది. విశాఖ జిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి తన పదవికి, పార్టీకి సోమవారం రాజీనామా చేసారు. దీంతో ఇన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనను కాదని అధిస్ఠానం మరొకరికి గాజువాక సీటు కేటాయించినట్లు సంకేతం రావడంతో రాజీనామా చేసినట్లు దేవన్‌రెడ్డి తెలిపారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ నుంచి పోటీచేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు, హీరో పవన్ కళ్యాణ్‌పై నాగిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికలలో నాగిరెడ్డికి 75,292 ఓట్లు రాగా, పవన్ కళ్యాణ్‌కు 58,539 ఓట్లు పోలయ్యాయి. దీంతో పవన్‌పై నాగిరెడ్డి సుమారు 17వేల పైచిలుకు ఓట్లమెజార్టీతో నాగిరెడి గెలిచారు. విశాఖ వైఎస్సార్సీలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కీలకమైననాయకుడు. అంతేకాకుండా జనసేనపార్టీ అధి ≫2



## ఆర్టికల్ 370
# రద్దు సరైనదే

- కేంద్ర ఉత్తర్వులను సమర్ధించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం
- జమ్ము-కాశ్మీర్‌పై కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేయలేం
- ఆ రాష్ట్రం కూడా దేశంలో అంతర్భాగమే: సిజెఐ చంద్రచూడ్
- వచ్చే సెప్టెంబర్‌లోగా జమ్ము, కశ్మీర్, లడఖ్‌లో ఎన్నికలు జరపాలని ఆదేశం
- కేంద్రం తీసుకునే ప్రతి చర్యను వ్యతిరేకించడం సబబు కాదని హితవు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దుచేయం రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఆగస్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగపరిధిలో ఉన్నవేనని అన్నారు. 370వ అధికరణం రద్దును సవాల్ చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. జమ్ముకాశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేయలేమని, భారత్‌లో విలీనం తర్వాత జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని, అప్పట్లో యుద్ధపరిస్థితుల దృష్ట్యా 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటుమాత్రమే కానీ శాశ్వతం కాదని దాన్ని రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉందని,హక్కుల విషయంలో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కూడా ఆ రాష్ట్రం సమానమే, 370వ అధికరణంలోని ఒకటవ అంశం ప్రకారం జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని ఛీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ తీర్పును వెలువరించారు. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ≫2

## అది ప్రజల ఐక్యతను ప్రతిధ్వనించే తీర్పు
### - ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై ప్రధాని నరేంద్రమోడీ ≫2



సోమవారం 'లా నేస్తం' నిధులను బటన్ నొక్కి విడుదల చేస్తున్న సిఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ

### 'లా'నేస్తం నిధులు విడుదల చేసిన సిఎం జగన్
### రాష్ట్ర వ్యాప్తంగా 2807 జూ. లాయర్లకు రూ. 7.99 కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలను సామాజికంగా,ఆర్థికంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్న పెత్తందారులకు దుశ్చర్యలకు చట్టపరంగా,రాజ్యాంగపరంగా రక్షణ కల్పించేందుకు న్యాయవాదులు అండగా నిలవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు..“లా నేస్తం” కార్యక్రమం కింద ప్రభుత్వం న్యాయవాదులకు అండగా నిలబడుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు లబ్ధిని కలిగించారు.వారి తన పాదయాత్ర సమయంలో వాగ్దానం చేసిన మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 చొప్పున ఉపకారవేతనంగా ఇస్తున్నారు.జూలై2023 నుంచి డిసెంబరు వరకు వారికి ఆరునెలలకు రూ.30వేలు చొప్పున ఆర్థిక సహాయం సోమవారం సిఎం జగన్ విడుదల చేసారు. తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఇందుకు సంబంధించిన మొత్తాలను జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు జమ చేసారు.మొత్తం రూ.7,98,95,000ల మొత్తాన్ని వర్చువల్‌గా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు. ఇందుకు సంబంధించిన నగదు మొత్తానికిగాను భారీ నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ కొత్తగా న్యాయ శాస్త్రంలో పట్టభద్రులైన యువ న్యాయవాదులు వృత్తిలో మూడేళ్ల పాటు నిలదొక్కుకునే విధంగా 'లా నేస్తం”అమలు చేస్తున్నామన్నారు. వారికి నెలకు రూ.అయిదువేల చొప్పున ఏడాది రూ.60వేలు ఇస్తున్నామన్నారు.

2,807మంది అడ్వకేట్‌లకు రూ.7,98,95,000ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.న్యాయవాద విద్య కోర్సు పూర్తి చేసిన, మొదటి మూడు సంవత్సరాల్లో ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామన్నారు. మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికి రూ.1.8లక్షలు ఇస్తున్నామన్నారు. దీని వల్ల వృత్తిలో వాళ్లు నిలదొక్కుకుంటారన్నారు.జీవితంలో ముందుకు వెళ్తారన్న నమ్మకం తమదన్నారు. ఇప్పటి వరకు 6,069 మందికి మేలు చేసామన్నారు.తమ ప్రభుత్వపాలనలో గత నాలుగన్నరేళ్ల మొత_ంగా రూ.49.51 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామన్నారు. ఇటువంటి పథకం,ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు.కేవలం మనరాష్ట్రంలో మాత్రమే జరుగుతుందన్నారు.

అడ్వకేట్లకు మంచి జరగాలనే ఉద్దేశంతో రూ.100 కోట్లతో ఇప్పటికు న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును పెట్టడం జరిగిందన్నారు,ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సాయం చేయడం జరిగిందని వివరించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు,మెడిక్లెయిం కానీ,ఇతరత్రా అవసరాలకు రుణాలు కావొచ్చన్నారు. ఈ ఫండ్ నుంచి రూ.25కోట్ల సహాయం చేయడం జరిగిందన్నారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచింది. ప్రభుత్వం తరపు నుంచి న్యాయవాదులను కోరేదొక్కటే,జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు దీని వల్ల మంచి జరిగితే, వీరు స్థిరపడ్డాక ఇదే మమకారం వీళ్లు పేదల పట్ల చూపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారన్నారు.ఒక ≫2



## మధ్యప్రదేశ్ సిఎంగా
# మోహన్ యాదవ్
### రెండు వారాల ఉత్కంఠకు తెర

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్‌ను బిజెపి కేంద్ర పరిశీలకుల సిఫారసుల మేరకు పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి బిజెపి మళ్లీ అధికారాన్ని నిలుపుకుని రెండు వారాలకుపైగా అయింది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న మోహన్‌యాదవ్ ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీలో ఓ సామాన్య కార్యకర్తనని, తనకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెయజేస్తున్నానని అన్నారు. అలాగే డిప్యూటీ సిఎంలుగా జగదీశ్ దియోర, రాజేశ్ శుక్లా పేర్లను బిజెపి పేర్కొన్నది. మల్హాగడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జగదీశ్ డియోర 60వేల ఓట్ల మెజారిటీతో, రెవా ≫2

## విశాఖకు క్యాంప్ ఆఫీసులపై
# నేడు విచారణ

**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు మజిలీ కార్యాలయాల ముసుగులో ప్రభుత్వ కార్యాలయాలను తరలించే అంశంపై హైకోర్టు అమరావతి ప్రాంతానికి చెందిన కొందరు రైతులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది.ప్రభుత్వ మజిలీ కార్యాలయాల తరలింపుపై స్టే ఇవ్వాలని అమరావతి రైతుల తరపున న్యాయవాదులు హైకోర్టును కోరారు.ఈ పిటిషన్‌పై ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ రామ్ తీవ్రఅభ్యంతర చెప్పారు.పిటిషన్‌కు విచారణ అర్హత లేదన్నారు.రోస్టర్ ప్రకారం బెంచ్‌ముందుకు పిటిషన్ వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు.విచారించిన తరువాతే ఆదేశాలు జారీచేసామని న్యాయమూర్తి తెలిపారు.దానిపై మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చునని చూసించారు.రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం,పాలనాపరంగా ఏంచేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవా లన్నారు. ఒకవేళ ఇందుకు సంబంధించి ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోతే తానే విచారిస్తాని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు.ప్రభుత్వం తరపు నుంచి రాజధానిని తరలించడం జరుగదని,కేవలం మజిలీ కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు,ఒక వేళ రాజధానిని తరలించాలనుకుంటే ఆ దిశలో ప్రభుత్వం ఆదేశాల తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వం న్యామవాదికి ఆదేశించింది.దీంతో కేసు విచారణను హైకోర్టు 12కు వాయిదా వేసింది.



## 23నుంచి 8 రోజులు
# వైకుంఠద్వార దర్శనం
### ఎలాంటి సిఫార్సులు చెల్లవన్న టిటిడి

**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది కూడా పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ధనుర్మాసంలో ఏకాదశి ఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈఏడాది డిసెంబరు 23వతేదీ శనివారం వైకుంఠ ఏకాదశి, 24న ఆదివారం వైకుంఠద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన మోక్షమార్గం “వైకుంఠద్వారం”తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందుకోసం 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 5గంటల నుండి సామాన్య భక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ≫2

# మళ్లీ 'అన్న క్యాంటీన్లు'!



సోమవారం మూడువేల కి.మీ. మైలురాయి చేరుకున్న లోకేష్ వెంట బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ

### అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామన్న లోకేష్
### 'యువగళం' 3వేల కి.మీ పైలాన్ ప్రారంభం
### యువతకు స్థానికంగా ఉద్యోగాలిస్తామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 11, ప్రభాతవార్త :** తుని నియోజకవర్గం తేటగుంట విడిది కేంద్రం నుండి 219వ రోజు యువగళం పాదయాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు. చారిత్రాత్మక మైలురాయి మూడు వేల కిలోమీటర్లు అధిగమించిన చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద పైలాన్‌ను యువనేత లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్, సీనియర్ టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం లోకేష్‌తో కలిసి కుటుంబ సభ్యులు నారా బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. దీంతో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంతో ముందుకు సాగారు. చారిత్రాత్మక మైలురాయి చేరుకున్న సందర్భంగా ఆనందంతో యువగళం బృందాలు కేరింతలు కొట్టారు. దీంతో జాతీయ రహదారిపై తునినియోజకవర్గం తేటగుంట వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

వైఎస్సార్సీ ప్రభుత్వం కల్పించిన అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3వేలు కి.మీ మైలురాయికి చేరింది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా వెఎస్సార్సీ సర్కారు మూసేసిన పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించాను అని నారా లోకేష్ ప్రకటించారు. తేటగుంట పద్మనాభ పంక్షన్ హాలు వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య ప్రతినిధులు (ఆర్ఎంపి డాక్టర్లు) యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్ఎంపి డాక్టర్లను కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తిస్తూ 2017లో టిడిపి ప్రభుత్వం జీఓ నెంబర్ 465ను విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ జీఓను అమలు చేయడం లేదని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆర్ఎంపిలకు జీఓ 465ను అమలుచేయాలని కమ్యూనిటీ హెల్త్ ప్రోవైడర్స్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో ≫2

## 23 నుంచి గుంటూరులో
# నంది నాటకోత్సవాలు

### వైఎస్సార్ పురస్కారానికి రూ.5లక్షలు నగదు, ప్రతిమ
### ఎన్టీఆర్ రంగస్థల పురస్కారానికి రూ.1.50లక్షల నగదు బహుమతి
### దరఖాస్తుల గడువు ఈ నెల 20వరకు పొడిగింపు: చైర్మన్ పోసాని



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రంగస్థలానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్‌లో నంది నాటకోత్సవాలు గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరం (బలిజేపల్లి లక్ష్మీకాంతం)లో డిసెంబర్23 నుంచి 29వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చలనచిత్ర టివి, నాటకరంగం అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు. సోమవారం విజయవాడ ఆర్టీసీ కాన్ఫరెన్స్ హాలులో నంది అవార్డుల తుది పోటీల న్యాయనిర్ణేతల సమక్షంలో 22వనంది నాటకోత్సవం-2022కు సంబంధించిన వివరాలను పోసానికృష్ణమురళి మీడియాకు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటక రంగ విస్తరణకు ఎనలేని ప్రోత్సాహం అందించిందని తెలిపారు.నంది నాటకోత్సవాల్లో భాగంగా 115 ప్రదర్శనలకుగాను రాష్ట్రంనలుమూలల నుండి పద్య,.సాంఘిక నాటకాలు,నాటిలు,బాలల నాటిక, కళాశాల, విశ్వవిద్యాలయం నాటిక(ప్లేలెట్స్) అనే ఐదు విభాగాల్లో ఎంపిక చేసిన 38 నాటక సమాజాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఆయా విభాగాల్లో కలిపిమొత్తం 74 అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.పూర్తి పార్శదర్శకంగా నంది అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించినట్లు పోసాని కృష్ణమురళి స్పష్టం చేసారు. తెలుగు నాటక రంగం దేదీప్యమానం వెలగాలని, రంగస్థలానికి పూనర్వైభవం తీసుకునిరావాలన్న సత్సంకల్పంతో నంది నాటకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా తీసుకురావాలన్న నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని పోసాని తెలిపారు.

ఎంట్రీలు ప్రాథమిక ఎంపిక ఈ ఏడాది సెప్టెంబరు 6-18 మధ్య జరిగిందని, ఫలితాలను సంస్థ 19న వెల్లడించనుందని పేర్కొన్నారు.మూడు న్యాయనిర్ణేతలు బృందాల పోటీల్లో పాల్గొనడానికి ముందు వచ్చిన నాటక సమాజాల వద్దకు వెళ్లి వాళ్ల ప్రదర్శనలు తిలకించి ఎంపిక చేసాయన్నారు.

వీటిలో పద్యనాటకాల్లో 26కుగాను 10,సాంఘిక నాటకాల్లో 22కుగాను ఆరు, సాంఘిక నాటికల్లో 49కుగాను 12,కాలేజీ,విశ్వవిద్యాలయాల స్థాయిలో 9కుగాను 5,బాలల విభాగాల్లో 9కుగాను 5ఎంపిక చేయడం జరిగిందన్నారు.వారం రోజుల పోటీల్లో తుది ఎంపిక కోసం సంబంధిత సమాజాల సంస్థల చైర్మన్ సమక్షంలో జరిగిన 'లాటరీ'లో పాల్గొన్న అనంతరం ప్రదర్శనల షెడ్యూల్‌ను సంస్థ ఖరారు చేసిందన్నారు. ప్రతి రోజు ≫2

## క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు
# కేంద్ర కేబినెట్ ఆమోదం
5లో



సోమవారం లా నేస్తం నమూనా చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ

అన్నగా, ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నది ఇదేనన్నారు.దీన్ని ఎప్పుడు మరిచిపోవద్దని సిఎం జగన్మోహనరెడ్డి కోరారు. వృత్తుల్లో అన్యాయానికి గురవుతున్న వారి పక్షాన నిలవాలన్నారు.పేదలకు అవసరమైన విద్య,వైద్యం,ఉపాధి,నివాసం మనం కల్పించాలన్నారు.ఈ లక్ష్యంతో వేసే పనులకు కొందరు ఇబ్బంది కలిగించాలని ప్రయత్నిస్తారు.వారు పెత్తందారులే బాగుపడాలని ఆశతో ఉంటారన్నారు.ఈ క్రమంలో న్యాయవాదులు వారికి అండగా నిలవాలన్నారు.వృత్తిరంగంలో రాణించేందుకు ఆయా ప్రాధాన్యతా రంగాల్లోని యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పించే విధంగా ఇతర విద్యార్థులకు వారికి అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందన్నారు. వారికి,ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలను తాము అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.నైపుణ్యాభివృద్ధిరంగంలో అందరికి తాము శిక్షణ అందిస్తున్నామన్నారు.ప్రతి యువకుడు తమ సృజనాత్మక శక్తి, స్వయం ప్రతిభతో రాణించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రపంచస్థాయి విద్యను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. న్యాయవాదులకు ప్రాక్టీస్‌లో రాణింపుకు అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. ఇందుకు వీలుగా వారు నిలద్రొక్కుకునేందుకు ప్రభుత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. న్యాయవాదులు సామాజికంగా అణగారిన వర్గాలకు అండగా నిలవాలని సిఎం జగన్ పలు సూచనలు చేసారు.వైఎస్సార్ లా నేస్తం పథకానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులున్నా టోల్‌ఫ్రీ నెంబరు 1902కు ఫోన్ చేసే సమాచారం అందించవచ్చునన్నారు.మరింత సమర్థవంతంగా ఈ పథకాన్ని పర్యవేక్షించే విధంగా ఏకకాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్మును అందుకుని వారి అవసరాలు తీర్చిదిద్దేందుకు మరింత ఉపయోగపడే విధంగా రూపొందించామన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒక సారి మీ జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కి లబ్ధిని అందిస్తున్నందున అంశాన్ని గుర్తుంచుకోవాలని న్నారు.ఈ పథకానికిక దరఖాస్తు చేసుకునే యువన్యాయవాదులు సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.అందులోనే బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్లును ఇవ్వాలి. విద్యార్హత ధృవీకరణ పత్రాలను జతపర్చాలన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుంటూరులో నంది నాటకోత్సవాలు

ఉదయం 9.30గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నాటక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.5 విభాగాల్లో స్వర్ణ,రజత,కాంస్య నంది బహుమతుల కోసం జరిగే పోటీల్లో ఒక్కోదానిలో ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది న్యాయనిర్ణేతలు ఈ తుది ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తారని పోసాని తెలిపారు. ఎన్టీఆర్ రంగస్థల, డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 20వరకు పొడిగించినట్లు సమాచార,పౌరసంబంధాల శాఖ కమీషనర్, చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ ఎక్స్ అఫీషియో కార్యదర్శి,ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు.ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం పేరిట రూ.1,50,00నగదు అవార్డును వ్యక్తిగత స్థాయిలో విశేష కృషిచేసిన నటులు,కళాకారులకు అందజేస్తామన్నారు. కళారంగంలో సమిష్టి కృషి(టీమ్) చేసిన సమాజాలు,పరిషత్తులకు రూ.5లక్షల నగదు, వైఎస్సార్ ప్రతిమ మెమోంటో అందిస్తామన్నారు.

# రద్దు సరైనదే

తాము జోక్యంచేసుకోలేమని స్పష్టంచేసింది. ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులుమూడు విభిన్న తీర్పులు వెలువరించారు. దీనితో రాజ్యాంగ ధర్మాసనంలోనే విభిన్న తీర్పులు వెల్లడి అయినట్లు అయింది. 370వ అధికరణం రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ భారత్‌లో అంతర్భాగం అయినపుడు ప్రత్యేక హక్కులు ఉండవని స్పష్టంచేసింది.

ఆరోజు ఉన్న ప్రత్యేకపరిస్థితులు, యుద్ధం కారణంగా 370వ అధికరణాన్ని తీసుకురావాల్సి వచ్చిందని పేర్కొంది. తాత్కాలిక అవసరాలకోసమే 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారని ఈసందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించింది. కేంద్రం తీసుకునే ప్రతీచర్యను సవాల్‌చేయకూడదని 370వ అధికరణం రద్దును వ్యతిరేకించే పక్షాలకు హితవు పలికింది. ఈసందర్భంగా 370వ అధికరణం రద్దుచేసేటప్పటినిర్ణయం సరైనదేనని వెల్లడించింది. బెంచ్‌పై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లు ఉన్నారు. 16 రోజులపాటు సుదీర్ఘ విచారణచేసిన తర్వాత సుప్రీం కోర్టు తన తీర్పును గత సెప్టెంబరు ఐదో తేదీ రిజర్వులో ఉంచింది. పిటిషనర్లు 370వ అధికరణం ఏకపక్షంగా రద్దుచేయడానికి వీలులేదని, ఎన్నికైన అసెంబ్లీకిఅధికారాలుంటాయని, 1957లో జమ్మూకాశ్మీర్ శాసన వ్యవస్థను రద్దుచేసారని వాదించారు. గడచిన నాలుగేళ్లుగా రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధికి కొనసాగుతోందని ప్రభుత్వం వాదించింది. ఉగ్రమూలాలను ఏరివేయడంతోపాటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలతో సమాన అభివృద్ధిని కాక్షించడం కోసమే అధికరణం రద్దు జరిగిందని కేంద్రం వాదించింది.

**సెప్టెంబరులోపు ఎన్నికలు**

ఐదురు సభ్యుల ధర్మాసనం జమ్మూకాశ్మీర్‌కు వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. 2019 ఆగస్టులోనే అధికరణం రద్దయి, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఆవిర్భవించా యని, పరిస్థితులు చక్కబడుతున్నక్రమంలో అక్కడ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం ఆదేశించింది. ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఎదుట కేంద్రం తన వాదనలు వినిపించింది. న్యాయపరమైన వ్యవస్థపరిధిలోనే నిర్ణయాలు తీసుకున్నామని, జమ్మూకాశ్మీర్‌జనజీవన స్రవంతిలో కలవాలని, ఉగ్రవాదం నిర్మూలనద్వారా శాంతి వాతావరణం కల్పించేందుకే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2019లో పిడిపి బిజెపి కూటమి సంకీర్ణ ప్రభుత్వం రద్దయిన తర్వాతనే జమ్మూకాశ్మీర్‌కు నిర్దేశించిన 370వ అధికరణాన్ని కేంద్రం రద్దుచేసింది.

**హక్కుల ఉల్లంఘనపైనా దర్యాప్తు జరగాలి**

370వ అధికరణం రద్దు అంశంపై రాజ్యాంగ ధర్మాసనం మొత్తంమూడు తీర్పులు వెలువరించింది. చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ గవాయ్, జస్టిస్‌సూర్యకాంత్‌లు కలిసి ఒక తీర్పు వెలువరించగా, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్,జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో రెండుతీర్పులు వెలువరించారు. జస్టిస్ కౌల్ తన తీర్పును వెలువరిస్తూ జమ్మూకాశ్మీర్‌లో చోటుచేసుకున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై దర్యాప్తు జరగాలన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని 1980 నుంచి జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, హింసాత్మక ఘటనలపై ఈ కమిషన్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

కాగా ఆగస్టు ఐదు 2019న జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం కేంద్రం రద్దుచేసింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. అసెంబ్లీతోకూడిన జమ్మూకాశ్మీర్ కేంద్రపాలితప్రాంతం, అసెంబ్లీ లేని కేంద్ర పాలితప్రాంతంగా లదక్‌ను ఏర్పాటుచేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆరాష్ట్రానికి చెందిన పలు పార్టీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలుచేసాయి. వాటిపై సుప్రీం చీఫ్‌జస్టిస్ చంద్రచూడ నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఈ ఏడాది ఆగస్టునుంచి సుదీర్ఘ విచారణచేసింది. సెప్టెంబరు ఐదున తీర్పు రిజర్వులో ఉంచి తాజాగా సోమవారం తన తీర్పును వెలువరించింది.

# మోహన్ యాదవ్

స్థానం నుంచి శుక్లా దాదాపు 21 వేల మెజా రిటీతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్ఠానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలను గెలుచుకున్న బిజెపికి ముగ్గురు సిఎంల ఎంపికలో ఇద్దరిని ఎంపిక చేసి నియమించడంతో ఉత్కంఠకు తెరపడినట్టయింది. కాగా, ఆదివారమే విష్ణుదియో సాయిను చత్తీస్‌గఢ్‌కు ముఖ్యమంత్రిగా పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం విదితమే. గత నెలలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుతం రాజస్థాన్‌కు మాత్రమే ఇంకా సిఎం ఎంపిక జరగలేదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేయగా, మిజోరంలో జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం)కు చెందిన లాల్డుహోమా అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లా నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగాగెలిచిన మోహన్‌యాదవ్ (58)ను శివరాజ్‌సింగ్ చౌహాన్‌వారసుడిగా నియ మించారు. శివరాజ్‌సింగ్‌చౌహాన్ విస్తృతమైన రాజకీయ మార్గాన్ని దాటుకుని మోహన్‌యాదవ్ సిఎంగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న యాదవ్ రాజకీయ ప్రస్థానం 2013లో ఎన్నికలో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మొదలైంది. అలాగే 2018లో జరిగిన ఎన్నికల్లోనూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచారు. ఈసారి ఉజ్జయిని దక్షిణ నియోజకర్గంలో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతన్‌ప్రేమ్‌నారాయణ్‌యాదవ్‌పై 12,941 ఓట్ల మెజార్టీతో గెలిచారు.



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆర్కే రాజీనామా

మనస్తాపానికి గురై ఆర్కే రాజీనామా చేసినట్లు సమాచారం. అయితే రాజీనామా అనంతరం ఆర్కే మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవికి, వైకాంగ్రెస్ పార్టీకి తాను రాజీనామా చేసానన్నారు. స్పీకరు కార్యాలయంలో ఆ లేఖను అందజేసానని తెలిపారు. దీన్ని ఆమోదించాలని స్పీకర్‌కు కోరినట్లు తెలిపారు. త్వరలోనే తన రాజీనామాకు గల కారణాలను తెలియజేస్తానన్నారు. 1995 నుంచి రాజకీయాల్లో ఉన్నానన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ కోసం పనిచేసానన్నారు. 2004లో కాంగ్రెస్ నుంచి సత్తుపల్లి సీటు ఆశించానన్నారు,కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదన్నారు. 2009లో పెదకూరపాడు సీటు ఆశించాను. అది దక్కలేదన్నారు. రెండుసార్లు సీటు రాకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు. ఇప్పటి వరకు ఇసిఎం జగన్, వైకాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు. కేవలం వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు ఆర్కే వెల్లడించారు

**ఆర్కే రాజీనామా లేఖను ఇంకా చూడలేదు: స్పీకరు తమ్మినేని**

ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభ్యత్వానికి చేసిన రాజీనామా తమ కార్యాలయానికి చేరిందని శాసన సభా స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. ఆయన అంశాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగాను మాట్లాడాల్సి ఉందన్నారు. ఆపై రాజీనామా లేఖ సరైన ఫార్మట్‌ల ఉందా?లేదా! అన్నది పరిశీలించాలన్నారు. ఆ తరువాతనే నిర్ణయం తీసుకుంటామని స్పీకరు తెలిపారు. అసంతృప్తితో ఆర్కే రాజీనామా చేసారన్న విషయాన్ని ఆయన ఖండించారు. ఆయన అసంతృప్తితో ఉంటే ఎందుకు సిఎం జగన్‌తో సన్నిహితంగా ఉంటారన్నారు.

# ప్రతిధ్వనించే తీర్పు

హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఐక్యత, ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. 2019 ఆగస్టు 5న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు రాజ్యాంగబద్ధంగా సమర్థించింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సోదర సోదరీమణుల ఆశలు, ఐక్యత, పురోగతిని ప్రతిధ్వనించే ప్రకటన ఇది. భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపరిచింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం. ఈ రోజు తీర్పు కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు. రానున్న తరాలకు ఇదో ఆశాకిరణం. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం. బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం అని మోడీ ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్టికల్ 370 రద్దు పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం. వేర్పాటువాదం, రాళ్లు రువ్వే ఘటనలు ఇక గతమే.దేశ ఐక్యత, సమగ్రత నేడు మరింత బలపడిందని కేంద్ర హోంమంత్రి మిత్‌షా అన్నారు.

# దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

నేత, సినీహీరో పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో ఓడించి రాష్ట్ర రాజకీయాలనే తిరగరాసిన నేతగా ఎమ్మెల్యే నాగిరెడ్డి గుర్తింపు పొందారు. వాస్తవానికి నాగిరెడ్డికి మంత్రి పదవి కూడా ఇస్తారని అప్పట్లో పెద్ద టాక్. మంత్రిపదవి ఇవ్వకపోయినా పార్టీకి విధేయులుగా తిప్పల కుటుంబం ప్రస్థానం నడుస్తుంది. అటువంటి చరిత్ర, రాజకీయ అనుభవం గల్గిన ఎమ్మెల్యే తనయుడు రానున్న ఎన్నికలలో గెలుపు గుర్రం అయిన తిప్పల దేవన్‌రెడ్డిని చేజార్చుకోవడంతో పార్టీకి పెద్ద షాక్ తగిలినట్లయింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 561800
2nd Prize Rs.7000/- 39295
3rd Prize Rs.3500/-
14388 23559 35655 53416 56654
67528 80414 87420 97831 97849
4th Prize Rs.200/-
0829 2899 4276 7004 7022 8575 8691
8716 9503 9534
5th Prize Rs.100/-
1128 1925 2382 3616 4327 4462 4852
7453 8417 9180
6th Prize Rs.50/-
0095 1648 3529 5266 6244 7396 9099
0127 1727 3553 5316 6261 7438 9338
0280 1768 3626 5327 6404 7498 9476
0635 1794 3679 5398 6486 7702 9521
0841 1862 3935 5402 6490 7789 9524
0865 1943 4217 5522 6521 7852 9561
0866 2204 4228 5577 6533 8050 9638
1083 2299 4238 5632 6598 8080 9690
1155 2543 4247 5684 6656 8083 9721
1188 2676 4358 5693 6726 8105 9891
1220 2750 4385 5725 6789 8511
1319 2885 4408 6009 6931 8512
1422 3064 4444 6130 7007 8771
1432 3171 4729 6139 7080 8857
1492 3366 5120 6194 7349 8981

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 943799
2nd Prize Rs.7000/- 21165
3rd Prize Rs.3500/-
00735 21206 44436 47917 53851
58918 59020 78410 93231 97703
4th Prize Rs.200/-
4706 4850 5055 5212 6908 7433 7874
8359 8613 9313
5th Prize Rs.100/-
0457 1810 4375 5174 6683 7477 7717
7760 9664 9920
6th Prize Rs.50/-
0040 0863 2373 3694 5523 6943 8049
0130 1286 2444 3737 5533 6982 8053
0148 1389 2523 3781 5623 7070 8185
0278 1554 2614 3802 5657 7098 8532
0304 1738 2628 4103 5713 7125 8568
0396 1768 2736 4474 5957 7173 8871
0421 1993 2777 4481 5970 7403 8894
0430 2025 3016 4484 6073 7617 9010
0592 2076 3156 4490 6129 7626 9622
0605 2134 3170 4491 6417 7627 9864
0640 2189 3185 4772 6611 7684
0690 2195 3379 4778 6744 7766
0710 2266 3413 5124 6758 7773
0744 2319 3510 5371 6863 7776
0837 2350 3691 5426 6885 7938

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 441228
2nd Prize Rs.7000/- 48575
3rd Prize Rs.3500/-
14712 16948 25571 27435 28139
28530 56658 71255 86834 99348
4th Prize Rs.200/-
1496 2631 3539 5296 5536 8549 8630
9421 9474 9611
5th Prize Rs.100/-
0301 1928 3937 4074 5859 6613 7255
8645 9678 9859
6th Prize Rs.50/-
0075 1707 3444 4427 6056 7668 9417
0202 1773 3446 4569 6116 7887 9418
0303 2102 3554 4596 6187 8374 9669
0383 2124 3570 4822 6390 8499 9693
0482 2313 3626 4951 6519 8611 9708
0652 2358 3628 4975 6675 8680 9738
0788 2426 3858 5079 6781 8763 9770
0925 2577 3869 5130 6830 8799 9801
1040 2784 3893 5260 6930 8894 9943
1120 2897 4078 5496 6936 8960 9950
1220 2951 4100 5585 6945 9073
1241 3028 4148 5615 7060 9117
1261 3164 4157 5645 7192 9244
1539 3171 4183 5948 7217 9295
1657 3413 4326 6021 7388 9364

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 255671
2nd Prize Rs.7000/- 32335
3rd Prize Rs.3500/-
32068 33860 39152 40831 41723
44458 52753 82917 85336 93098
4th Prize Rs.200/-
2018 2023 4051 4375 6221 6679 8824
9087 9449 9545
5th Prize Rs.100/-
3408 3597 4068 4410 5137 5432 7091
8826 9112 9366
6th Prize Rs.50/-
0077 1800 3428 5435 6930 8184 9292
0371 1838 3468 5483 7129 8288 9298
0377 2059 3534 5589 7317 8299 9299
0388 2109 3579 5610 7386 8311 9495
0514 2200 3823 5995 7441 8397 9566
0646 2459 3963 6026 7490 8496 9604
0709 2647 3965 6076 7525 8502 9756
0983 2659 4214 6161 7614 8530 9809
1027 2873 4220 6217 7652 8713 9926
1222 2914 4259 6256 7662 8831 9984
1286 2939 4266 6315 7960 8895
1352 3016 4367 6670 8094 8998
1561 3039 4578 6797 8095 9128
1696 3299 4582 6817 8114 9141
1700 3409 4708 6876 8126 9248

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 368242
2nd Prize Rs.7000/- 42262
3rd Prize Rs.3500/-
14167 32716 43189 54971 64123
64401 72011 92059 93577 98964
4th Prize Rs.200/-
1196 2741 6374 7283 8048 8165 8507
8739 9069 9816
5th Prize Rs.100/-
2381 3651 3659 4009 4447 4670 6661
7372 7933 8412
6th Prize Rs.50/-
0055 1743 3064 4548 5406 7065 8887
0082 1774 3093 4599 5474 7142 8985
0286 1935 3163 4605 5524 7380 9077
0365 1967 3172 4623 5607 7404 9195
0426 1999 3440 4625 5687 7825 9257
0893 2007 3551 4626 5688 8083 9352
0917 2024 3585 4804 5852 8116 9464
0954 2075 3618 5020 6236 8192 9524
0995 2142 3846 5056 6394 8429 9823
1201 2326 3902 5061 6481 8501 9939
1499 2358 3905 5083 6651 8606
1574 2401 4150 5290 6660 8730
1617 2416 4255 5317 6725 8767
1643 2502 4375 5319 6733 8768
1682 2933 4446 5385 7053 8875

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 126575
2nd Prize Rs.7000/- 50403
3rd Prize Rs.3500/-
04613 07293 10641 19235 33884
36789 61796 67719 85991 94497
4th Prize Rs.200/-
0432 0787 2875 3042 3230 4038 4536
7098 8703 9577
5th Prize Rs.100/-
0874 1371 1919 2305 2544 3974 6945
7287 9178 9909
6th Prize Rs.50/-
0209 2080 3424 4931 6306 7916 8875
0239 2104 3425 5019 6332 7921 9002
0309 2134 3451 5031 6460 8002 9183
0371 2180 3572 5255 6523 8010 9231
0453 2252 3751 5310 6677 8075 9246
0631 2396 3806 5420 6679 8116 9520
1079 2549 3875 5422 6741 8172 9567
1106 2607 4083 5482 7073 8177 9568
1177 2749 4120 5774 7281 8214 9625
1366 2973 4208 5823 7368 8237 9814
1514 3006 4223 5894 7377 8460
1588 3015 4280 5953 7409 8604
1885 3098 4299 6038 7600 8776
1992 3122 4670 6120 7730 8807
2006 3397 4914 6209 7776 8840

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 217334
2nd Prize Rs.7000/- 65472
3rd Prize Rs.3500/-
05142 12693 39528 43815 66049
66314 72382 82419 85750 97550
4th Prize Rs.200/-
0028 3034 5158 5989 6361 6961 7219
7645 8514 9578
5th Prize Rs.100/-
0150 0477 1078 1429 1785 2400 3502
5744 5954 9285
6th Prize Rs.50/-
0238 1775 3225 4793 6053 7667 8760
0278 1897 3341 4817 6404 7738 8765
0344 2278 3365 4823 6485 7766 8893
0422 2314 3473 5025 6564 7809 9063
0562 2337 3680 5053 6565 7850 9453
0595 2363 3809 5114 6793 7861 9523
0745 2387 4057 5151 6905 7885 9555
0932 2738 4075 5292 7034 7991 9624
0969 2742 4136 5526 7231 8101 9657
1042 2793 4195 5602 7234 8343 9943
1146 2824 4493 5704 7436 8420
1323 2867 4543 5782 7443 8454
1358 2889 4568 5936 7460 8559
1570 2951 4618 6009 7503 8593
1612 3058 4672 6045 7520 8629

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 672710
2nd Prize Rs.7000/- 82899
3rd Prize Rs.3500/-
07977 08026 20095 20432 43403
64865 83434 94952 96042 98487
4th Prize Rs.200/-
1634 2278 2452 3691 4003 5615 6757
7415 8813 9216
5th Prize Rs.100/-
0639 1034 1633 2173 3252 6205 6464
7390 7954 9732
6th Prize Rs.50/-
0090 1364 3441 4863 6738 7914 9089
0145 1461 3548 4918 6796 8028 9190
0329 1543 3561 5071 6804 8068 9287
0486 1960 3590 5166 6872 8267 9480
0561 2268 3822 5225 6957 8315 9595
0600 2282 3855 5247 7020 8545 9597
0820 2345 3915 5375 7033 8604 9687
0896 2559 3947 5577 7084 8680 9769
0921 2662 4062 5589 7187 8795 9883
0934 2766 4177 5744 7205 8898 9973
0982 3084 4530 5951 7379 8901
1086 3098 4555 6003 7618 8955
1090 3273 4712 6199 7673 8997
1197 3308 4809 6291 7875 9029
1273 3309 4826 6690 7881 9041

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 867142
2nd Prize Rs.7000/- 85907
3rd Prize Rs.3500/-
25097 27836 46094 46427 48245
54926 65409 76495 87004 87799
4th Prize Rs.200/-
0211 0513 1875 3379 3422 4150 4216
6007 7154 7471
5th Prize Rs.100/-
0408 0844 1411 2299 5032 5070 5414
6838 9340 9691
6th Prize Rs.50/-
0190 1772 3468 5330 6364 7806 9254
0290 1810 3472 5332 6383 7857 9332
0482 1835 3535 5359 6392 7866 9362
0622 2019 3651 5444 6606 7913 9473
0758 2302 3929 5544 6640 8093 9503
0859 2470 3978 5751 6961 8286 9586
0959 2539 3999 5808 7059 8312 9634
1132 2542 4012 5895 7082 8361 9642
1138 2688 4178 6000 7120 8647 9668
1195 2830 4276 6044 7167 8753 9919
1247 3002 4468 6066 7361 8870
1338 3123 4789 6068 7392 9016
1363 3129 4977 6097 7595 9110
1645 3305 5139 6165 7640 9132
1653 3355 5241 6325 7708 9215

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 743249
2nd Prize Rs.7000/- 37711
3rd Prize Rs.3500/-
08458 17613 18423 69062 71051
79611 81202 84919 90258 96204
4th Prize Rs.200/-
0042 2462 2998 3628 5964 6076 6982
7324 8899 9304
5th Prize Rs.100/-
0146 2200 3091 4330 6126 6724 6999
7636 8456 8642
6th Prize Rs.50/-
0068 1383 2218 3848 4974 6902 8649
0129 1387 2322 3974 5054 6941 8803
0136 1617 2391 3991 5349 7220 8833
0175 1691 2453 4021 5396 7448 9013
0250 1807 2670 4102 5437 7536 9115
0432 1861 2783 4114 5610 7655 9215
0488 1882 2850 4341 5691 7748 9337
0534 1917 2912 4356 5785 7755 9638
0558 1972 2934 4376 6050 7884 9642
0670 1988 3012 4542 6329 8089 9871
0671 2045 3496 4680 6351 8199
0708 2047 3506 4781 6361 8286
1000 2130 3638 4782 6428 8321
1043 2131 3643 4815 6565 8619
1309 2201 3717 4838 6574 8623

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 351105
2nd Prize Rs.7000/- 73892
3rd Prize Rs.3500/-
16375 16890 27487 27768 49589
51975 62632 73246 84559 95733
4th Prize Rs.200/-
0551 2075 2148 4057 4444 6583 7001
7093 7358 9425
5th Prize Rs.100/-
2685 3210 3411 4079 4614 5927 6124
6243 7483 9535
6th Prize Rs.50/-
0140 2333 3140 4441 5734 7361 8899
0209 2364 3207 4551 5784 7380 8952
0390 2417 3236 4599 6035 7494 9230
0823 2429 3471 4604 6172 7520 9273
0998 2430 3491 4801 6313 7702 9314
1022 2558 3722 4919 6742 7885 9389
1132 2572 3729 5048 6780 7931 9473
1698 2604 3746 5068 6803 7967 9654
1821 2683 3752 5176 6852 8101 9700
1833 2699 3775 5190 6914 8108 9713
1931 2762 3871 5220 6935 8217
1962 2763 3899 5278 7043 8291
2021 3032 3973 5369 7208 8355
2131 3035 4023 5544 7281 8511
2133 3096 4064 5672 7305 8713

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 761169
2nd Prize Rs.7000/- 61640
3rd Prize Rs.3500/-
15861 26725 37411 48504 59106
61458 72341 83405 83964 94922
4th Prize Rs.200/-
1447 1719 2009 2822 4079 4511 6085
7729 7950 9891
5th Prize Rs.100/-
0021 2799 6499 6840 6919 7022 8016
8850 9349 9735
6th Prize Rs.50/-
0175 2409 3846 5252 6603 8138 9009
0260 2694 3860 5341 6696 8139 9125
0422 2797 3922 5655 6809 8190 9147
0529 2967 3984 5663 6848 8372 9248
0681 2995 4098 5711 6950 8411 9328
0686 3052 4313 5776 7027 8461 9384
0714 3136 4400 5806 7166 8531 9621
0836 3269 4708 5919 7218 8653 9690
0892 3459 4811 5969 7269 8674 9769
1012 3518 4815 6018 7319 8718 9857
1668 3767 4840 6400 7799 8721
1767 3777 4955 6417 7894 8784
2017 3812 4966 6446 7973 8839
2049 3823 5053 6478 8109 8898
2085 3837 5135 6555 8110 9002

# వైకుంఠద్వార దర్శనం

టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రంచేసి గేట్లను ముస్తాబు చేస్తు న్నారు. వైకుంఠద్వార దర్శనాలను ఈ ఏడాది కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది.

**23న స్వర్ణరథం, 24న చక్రస్నానం:**

పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 24వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు:**

డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు సామాన్యభక్తులకు వీలుగా తిరుపతి,తిరుమలలో 9కేంద్రాలలో 94 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు.తిరుపతి,తిరుమల పరిసరాల భక్తులతో బాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఆధార్‌కార్డుతో క్యూలైన్లలో నిలబడితే టోకెన్లు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు.

**ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్:**

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. అంతేగాక టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.

# మళ్లీ 'అన్న క్యాంటిన్లు'!

అవకాశం కల్పించాలని సీనియర్ ఆర్ఎంపీలకు జీవిత భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ సదుపాయం కల్పించాలని, కరోనా సమయంలో మృతిచెందిన ఆర్ఎంపిల కుటుంబాలకు పరిహారం ఇప్పించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని కరోనా సమయంలో ఆర్ఎంపీ వైద్యులు సేవలందిస్తూ చనిపోవడం బాధాకరమని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఆర్ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్య, నిపుణులు ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**యువనేత లోకేష్‌కు విద్యార్థుల అపూర్వ స్వాగతం**

తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద యువనేత లోకేష్‌కు వందలాది మంది విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. యువనేతకు సంఘీభావం తెలియజేస్తూ ... సెల్ఫీ కోసం విద్యార్థినీ విద్యార్థులు పోటీపడ్డారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువనేత లోకేష్ అడిగి తెల్సుకున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజాస్వామ్యం పరిశ్రమల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పిన యువనేత టిడిపి- జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని లోకేష్ భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

12-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య తె.5.01, అనూరాధ ఉ.11.56,
వ.సా.5.20-6.53, దు.ఉ.8.40-9.25,
2) రా.10.43-12.39
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిష్ణాతుల నుండి సలహాలను తీసుకుంటారు. ప్రకటనలు లాభిస్తాయి.

**వృషభం :** విద్యా, వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అధిక ధన వ్యయం చేస్తారు.

**మిథునం :** మీ శక్తి సామర్థ్యాలకు తగినటువంటి అవకాశాలు కలిసి వస్తాయి. విందు, వినోదాలు.

**కర్కాటకం :** నూతనమైన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. దైవదర్శనం.

**సింహం :** మనస్సులోని భావాలను మిత్ర వర్గంతో పంచుకుంటారు. గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** భూమి, గృహసంబంధమైన విషయాలు సానుకూల పడతాయి. వ్యాపార దక్షతను కనబరుస్తారు.

**తుల :** ఖర్చులు అధికంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు.

**వృశ్చికం :** మీ ఆలోచనలు చురుగ్గా సాగుతాయి. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**ధనుస్సు :** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. రాజకీయ పరపతిని పెంచుకుంటారు.

**మకరం :** ఇతర భాషలలో ప్రావీణ్యతను సాధించాలని నిర్ణయించుకుంటారు.

**కుంభం :** నూతన ఉద్యోగ ప్రయత్నాలలో సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్తు లాభం.

**మీనం :** అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడంలో సఫలమవుతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజయనగరం జిల్లాలో 18న ముగియనున్న లోకేష్ పాదయాత్ర

### 20న బహిరంగ సభ

### పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ

**విజయనగరం,డిసెంబర్11 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయనగరం జిల్లాలో ముగియనుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. ఈనెల 18వ తేదీన పాదయాత్ర ముగియనుందని, ఒక రోజు విరామం తర్వాత ఈనెల 20వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. లోకేష్ పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి భోగాపురం మండలంలోని పోలిపల్లిలో ఆయన ఈరోజు లాంఛనంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ముగింపు, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉత్తరాంధ్రాలో ప్రవేశించిన లోకేష్ పాదయాత్ర ఈనెల 18వ తేదీతో ముగుస్తుందన్నారు. నిజానికి పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉందని, అయితే సమయాభావం వల్ల విజయనగరం జిల్లా భోగాపురంలో ముగించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని యువతీ యువకులను మోసం చేసి, దగా చేసి జగన్ అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. ప్రతీ ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న జగన్ మాటలు నమ్మిన యువత ఆశలన్నీ జగన్ అడియాశలు చేశారని విమర్శించారు. ఈ తరుణంలో యువతలో స్ఫూర్తినిచ్చేందుకు లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేపట్టారన్నారు. యువగళం ప్రారంభించిన తొలి రోజుల్లో పాదయాత్రను వైసీపీ హేళన చేసిందని, అయితే ప్రజల నుంచి లభించిన అనూహ్యమైన స్పందన చూసి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని, అనేక ఇబ్బందులు పెట్టిందని అచ్చెన్నాయుడు విమర్శించారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఆచరణ సాధ్యమైన హామీలనే ఇస్తూ అన్ని వర్గాల వారికీ భరోసా కల్పించారన్నారు. ఇది చూడలేక వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించిందని ఆరోపించారు. తదనుగుణంగా లోకేష్ పాదయాత్రకు బ్రేక్ పడిందన్నారు. యువగళం ముగింపు సభ విశాఖలోని ఏయూ ప్రాంగణంలో నిర్వహిద్దామని తొలుత నిర్ణయించామని, ఇందుకు ఏయూ ఉన్నతాధికారులు కూడా సానుకూలంగానే స్పందించారని చెప్పారు. కానీ ఆ తర్వాత ఉన్నత స్థాయిలో వత్తిడులు రావడంతో ఆర్గానిక్ డే పేరిట ఏయూలో సభ నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని, ఇలాంటిది ఇంతకు మునుపెన్నడూ లేదని ఆయన ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఈనెల 20 వ తేదీన సుమారు ఐదు లక్షల మందితో లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సభలో చంద్రబాబు నాయుడుతో పాటు జనసేనాని పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొంటారని చెప్పారు. ఈ సభకు సంబంధించి బస్సులు ఇవ్వాలని ఇప్పటికే ఆర్టీసీ అధికారులను కోరామని, ఒకవేళ ఇప్పటికే వెంటిలేటర్ మీదున్న వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలు విని నిరాకరిస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా హెచ్చరించారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావుతో పాటు పార్టీ నాయకులు బండారు సత్యనారాయణ మూర్తి, కోండ్రు మురళి, కిమిడి నాగార్జున తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.


సోమవారం పోలేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

**అమరావతి: సలహా కమిటీ:** సీనియర్ నేతలు యనమల రామ కృష్ణుడు, అశోకగజపతిరాజు, అయ్యన్న పాత్రుడు, కళా వెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కావలి ప్రతిభా భారవతి ఉన్నారు. సమ న్వయ కమిటీలో కింజరాపు అచ్చెన్నాయుడు, దామర్ల సత్య, రవికుమార్, మంతెన సత్యనా రాయణ రాజు, రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ ఉన్నారు. మీడియా కమిటీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడి జనార్ధన్, బివి వెంకట్రాయుడు, ఆలూరి రమేష్, సభా ప్రాంగణ కమిటీలో నిమ్మకాయల చినరాజప్ప, పల్లా శ్రీనివాసరావు, బండారుసత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, భరత్, కూన రవికుమార్, ఫుడ్ అండ్ వాటర్ కమిటీలో అయ్యన్నపాత్రుడు, దేవినేని ఉమ, పీలా గోవింద్, కెఎస్ఎన్ఎస్ రాజు, జ్యోతుల నెహ్రూ, వసతి కమిటీలో గంటా శ్రీనివాసరావు, బుద్దా వెంకన్న, దీపక్‌రెడ్డి, గండి బాబ్జి, వీరంకి గురుమూర్తి, వాసు , పార్కింగ్ కమిటీలో రామరాజు (ఉండి ఎమ్మెల్యే), చిం తమనేని ప్రభాకర్, వెలగపూడి రామకృష్ణ, నజీర్, వేదిక నిర్వహణ కమిటీలో నిమ్మల రామానాయుడు, దీపక్‌రెడ్డి, రవినాయుడు, వలంటీర్స్ కోఆర్డినేషన్ కమిటీలో గణబాబు, రాంగోపాల్‌రెడ్డి, ప్రణవ్ గోపాల్, బ్రహ్మం చౌదరి, రవాణా కమిటీలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్సీ వేసాడ చిరంజీవి, ఆర్థిక వనరుల కమిటీలో అనగాని సత్యప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బిసి జనార్ధన్‌రెడ్డి, మెటీరియల్ కమిటీలో శ్రీకాంత్ (పార్టీ కార్యాలయం), మలిశెట్టి వెంకటేశ్వర్లు, విశాఖ బ్రాండింగ్ కమిటీలో వెలగపూడి రామకృష్ణ, గణబాబు, గండి బాబ్జీ, మాస్టర్ ఆఫ్ సెర్మనీలో కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యా వుల కేశవ్, ఎంఎస్ రాజును పార్టీ అధిష్ఠానం నియమించింది.

## నార్మల్ రూట్‌లోనే హంపీ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఇకపై నార్మల్ రూట్ లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే, బెంగుళూరు డివిజన్ పరిధిలోని సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లే రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న రైల్వే భద్రతా పరమైన పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే అనేక రైళ్లను రైల్వే శాఖ ఈ నెల 08 శుక్రవారం నుంచి 2024 ఫిబ్రవరి 08 వరకు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా, ఇంకొన్ని రైళ్లను దారిమల్లించి నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా, హుబ్లీ-హైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా రెండు మాసాలపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలతోపాటు, రైల్వే యంత్రాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశాలున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని అంశాలను పరిశీలించిన నైరుతీ రైల్వే అధికార యంత్రాంగం హంపీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనరల్ రూటులోనే నడపాలని రైల్వే వర్గాలు ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో హుబ్లీ-మైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను యధావిధిగా నార్మల్ రూట్‌లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



## తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డివిజన్ 11 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ మరికొన్ని ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-కొల్లాం-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి కొల్లాం వ ఎళ్లే నెంబర్ 07109 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లోప్రతి సోమవారం రాత్రి 11:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, బుధవారం త ఎల్లవారుజామున 5:30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07110 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20, 27, జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారం ఉదయం 10:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, గురువారం మధ్యాహ్నం 03 :45 గంటలకు కాచిగడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, శ్రీరాం నగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపర్తఇ, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం టౌన్, కొట్టయాం, చెంగనశేరి, తిరువళ్ల, చెంగనూరు, మవళికెర, కన్యాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## లాండ్ టైట్లింగ్ చట్టంపై హైకోర్టులో సవాల్ చేస్తాం

### బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఈ మధ్య ప్రవేశపెట్టిన ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం చెల్లుబాటుపై హైకోర్టులో రిట్ పిటీషన్‌ను దాఖలుచేస్తామని రాష్ట్రబార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. ఈ చట్టం గురించి సుదీర్ఘంగా బార్ కౌన్సిల్‌లో చర్చించామని, ఇది ప్రజా ప్రయోజనాలకు ప్రత్యేకించి పేద, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. కాబట్టి దానిని రద్దుచేయడానికి చర్యలు తీసుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేయాలని బార్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని ఆయన తెలిపారు. ఇదేఅంశంపై న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలియవచ్చిందని, విధులను బహిష్కరించకుండా ప్రత్యామ్నాయమార్గాలలో తెలియ చేయాలని ఆయనఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## టిడిపి జాతీయ కార్యాలయంలో 'యువగళం' విజయోత్సవం


లోకేష్ 'యువగళం' 3వేల కి.మీ పాదయాత్ర విజయోత్సవ వేడుకలో పార్టీసీనియర్ నేతలు

**అమరావతి, డిసెంబర్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర సోమవారం 3వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడి పార్టీ జాతీయ కార్యాయంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో భారీకేక్‌ను కట్ చేసి వేడుక జరిపారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి మాజీ చైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మీడియా కోఆర్డినే టర్ దారపనేని నరేంద్ర, పార్టీనాయకులు బొద్దు లూరి వెంకటేశ్వరరావు, కట్ట జనార్ధన్, పంతగాని నరసింహ ప్రసాద్, దారు నాయక్, పాతర్ల రమేష్, హసన్‌రావు, దేవినేని శంర్ నాయుడు, తెలుగు యువత సభ్యులు గద్దిసుశీల్ , పెద్ది శరత్, బండి సాయి, కందెల శివరామ్, వర్ధన్, బసవయ్య, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు



**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తోపాటు జనసేన నాయకులను విశాఖలో అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విశాఖలో అత్యంత రద్దీగా ఉండే టైకూన్ జంక్షన్‌ను వైకాపా నేతలు స్వప్రయోజనాల కోసం మూసేసి ప్రజలను ఇబ్బంది పెట్టటం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులు దౌర్జన్యం చేయటం సరికాదన్నారు. వైకాపా నేతల ఆస్తులకు వాస్తుదోషం ఉందంటూ ప్రజా రహదారిని మూసివేయటం వైకాపా అరాచకాలకు అద్దం పడుతోందన్నారు. నాలుగున్నరేళ్లలో కొత్తగా ఒక్కరహదారి నిర్మించకుండా ఉన్న రహదారులను వాస్తు పేరుతో మూసేస్తారా? అని ప్రశించారు. కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను కూడా దారిమళ్లించి అక్రమాలకు పాల్పడతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా' అమలవు తుందా? అని ప్రశ్నించారు. ప్రజాప్రయోజనాల కోసం ఉపాయోగించాల్సిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, వెంటనే టైకూన్ జంక్షన్‌ను తెరిచి రహదారిని పునరుద్ధరించాలని, అరెస్టు చేసిన జనసేన నేతలను వెంటనే విడిచిపెట్టాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**మనోహర్ అరెస్టును ఖండిస్తున్నాం: లోకేష్**

ప్రజాసమస్యలపై శాంతియుతంగా విశాఖలో నిరసన తెలుపుతున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నిరసన తెలిపే హక్కు కూడ లేకుండా చేసిన నియంత పాలనకు చరమగీతం పాడుదామని ఆయన పిలుపునిచ్చారు.

## పడవల ద్వారా గట్టుకు చేరుతున్న వరి

### వరి చేలల్లోనే పడవలు

### వర్షం లేకపోయినా తగ్గని నీరు

### మళ్లీ తుఫాను ముప్పుతో ఆందోళన

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** కాయకష్టం చేసి అప్పులు తెచ్చి పండించిన వరి మిచౌంగ్ తుఫానుతో నీట మునిగింది. తుఫాను వెళ్ళాక వర్షం తగ్గిపోయింది. గత నాలుగు రోజుల నుండి వర్షం లేదు. కానీ చేలల్లో నీరు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పల్లాలు మెరకలు అనే తేడా లేకుండా వరి చేలపై నీరు అలాగే నిలిచి వుంది. తుఫానుకు నేలకు వరిగిన వరి దాదాపు అన్నీ చోట్ల మొక్కలు వచ్చింది. దీంతో రైతులు వాటిని వదులుకున్నారు. మరో వైపు దాళ్వా ఆకు కోసం వేసిన నారుమడులు నామరూపాల్లేకుండా పోయాయి. నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, ఆచంట, పెనుగొండ, పోడూరు, వీరవాసరం మండలాల్లో అత్యధికంగా వరికి చేటుకల్గింది. మిగతా మండలాల్లో నష్టం పాక్షికంగా వుంది. మునిగిన చేలల్లో నుండి వరిని కోసి పడవల్లో తెచ్చుకుంటున్నారు అది కూడా కుళ్ళిపోకుండా కనీసం 50 శాతం చేలల్లో రైతులు కుటుంబ సభ్యులతో వెళ్ళి సొంతంగా కోత కోసుకుని వరిని గట్టుకు తెచ్చుకుని రోడ్డు పొడవున ఆరబెట్టుకుంటున్నారు. నరసాపురం, పాలకొల్లు, భీమవరం, పోడూరు, ఆచంట మండలాల్లో ఈ దృశ్యాలు ఎక్కువుగా కనబడుతున్నాయి. రంగుమారిన మొక్కలు వచ్చిన ధాన్యాన్ని కొంటామని తేమ శాతాన్నీ పరిగణలోకి తీసుకోమని ప్రభుత్వ అధికారులు నేతలు చెబుతున్నా అది క్షేత్ర స్థాయిలో అమలు జరుగుటలేదని రైతులు ఆలోచిస్తున్నారు. తుఫాను నాలుగు రోజులు ముమ్మరంగా వరి క్షేత్రాలలో తిరిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆ తర్వాత మొఖం చాటేసారు. తిరిగి అధికారులు ఆడుదాం ఆంధ్రా, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలకు నిమగ్న మైపోయారు. రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు. ఇంతవరకు గ్రామాల్లో నష్టపోయిన రైతుల లెక్కలను నమోదు చేయలేదు. ఈ పరిస్థితిపై పూర్తిగా నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగు మారిన ధాన్యానికి సంచులు ఇవ్వాలని మొక్క వచ్చిన తడిచిన ధాన్యాన్ని ఏ రేటుకు కొనేది. ఏ ప్రాంత రైతులు ఏ మిల్లుకు తరలించాలి అనేది ఏరియా వారిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల పరిస్థితులపై సర్వే జరిపి ఎకరాకు ఏ మేరకు సహాయం అందించేది వెంటనే ప్రకటించాలని కోరుతున్నారు. ఈ నెలలో రెండో తుఫాను మీదపడేలోగా ధాన్యం ఏ పరిస్థితులో వున్నా ముందుగా మిల్లుల్లో దించుకుని రశీదులు ఇచ్చేలా చూడాలని కోరుతున్నారు.


సరిపల్లిలో పడవలో నుండి కోసిన వరిని దించుతున్న రైతులు, రంగు మారిన ధాన్యాన్ని వబ్బిడి చేస్తున్న రైతు

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ: నదుల్లో పుణ్యస్నానాలు..శివాలయాల్లో ప్రత్యేక పూజలు

**నందిగామ, డిసెంబరు11 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు, నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరి సాయి. దాదాపు అన్నిన ప్రముఖ పుణ్య క్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువ జాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్య స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెల కొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో పుష్కరఘాట్, కోటిలింగాలఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలి వచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాలనుంచి విజయవాడ వరకు దాదాపు మూడు, నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉండే పర వ్వతశ్రేణులపై వెంచేసియున్న ప్రాచీన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. గుడిమెట్ల, రామన్నపేట, కాసరబాదా, ముక్త్యాల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్యస్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు. ఇక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలన్నింటిలోను మహిళా భక్తులు వేకువ జామునే ఆలయానికి తరలివెళ్ళి ఆయా ఆలయాల ప్రాంగణాల్లో దీపారాధనలు చేసారు. పలు జిల్లాల్లోని పట్టణాల్లోని శైవాలయాల్లో జ్వాలతోరణం, కోటి లింగార్చాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు పట్టణాలు, నగరాల్లో అద్భుతంగా లక్షదీపార్చన కార్యక్రమాలను ప్రత్యేక ప్రాంగణాల్లో నిర్వహించారు.



# తిరుమల సమాచారం



## భక్తిమార్గంతోనే ముక్తి: విద్యాదీశ తీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం భగవంతుని నామస్మరణ చేయడంతోనే ప్రజలు ముక్తికి చేరువవుతారని ఉడిపి పాలిమర్ మఠం మఠాధిపతి విద్యాదీశ తీర్థస్వామి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ధర్మారెడ్డి ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భక్తులసేవలో తరించండి

### అసౌకర్యం లేకుండా స్వామిదర్శనం చేయించాలి

### చెన్నై ఎల్ఎసి సభ్యుడు రాధాకృష్ణకు చైర్మన్ భూమన హితవు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నైనగరంలోని శ్రీవేంకటేశ్వర స్వామిఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనం సంతృప్తికరంగా చేయించాలని, భక్తుల సేవలో స్థానిక సలహామండలి సేవలందించాలని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హితవు చేశారు. చెన్నై స్థానిక ఆలయ సలహామండలి సభ్యుడిగా నియమితులైన రాధాకృష్ణ సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ చైర్మన్ నివాసంలో నియామకపత్రం అందుకున్నారు.



## 17నుండి పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పారాయణం

### సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు, జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2024 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి, భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.



## భక్తులకు నాణ్యమైన లడ్డూలు

### టిటిడి దిట్టం ప్రకారమే ముడిపదార్థాలు వినియోగం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ కొండల రాయుడు దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు నాణ్యతగా, రుచికరంగా తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారిస్తోంది. లడ్డూల నాణ్యతపై ఇప్పటికే భక్తుల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రసాదాల తయారీ పోటులో వైష్ణవ బ్రాహ్మణులు ఎంతో భక్తితో, పవిత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. టిటిడి నిర్ణయించిన దిట్టం ప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నారు.

లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారు పోటులో వినియోగిస్తున్న పదార్థాలను తనిఖీ చేస్తున్నారు. కలకండ, ఎండుద్రాక్ష, యాలకులు, జీడిపప్పు వినియోగం దిట్టం ప్రకరామే ఉండేలా పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజూ 4లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు నుంచి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది. ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు కూడా దృష్టి పెట్టారు. ప్రతినెలా కోటి లడ్డూలఅమ్మకాలు జరుగు తున్నాయి. తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేల వరకు తయారుచేస్తున్నారు.

వార్త

ఇతరుల మాటలను శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.

-విల్సన్ మైజ్నర్

# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!


జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. అంతేకాదు జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసం కాదు.ప్రజారోగ్యంపై దాడిచేస్తున్న విషజ్వరాలు,గుండె, కేన్సర్, తదితర ప్రాణాంతక జబ్బులతో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అల్లాడుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తుండగా కోట్లాది మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. అయితే అందరికీ ఆర్యోగం అనేది ఇప్పటికీ అందుబాటులోకి రాలేదనే చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా,వెచ్చిస్తున్నా ఇంకా లక్ష్యానికి కనుచూపుమేరలో కూడా చేరుకోలేదు. మొన్న కరోనా రక్కసి విజృంభణతో దేశంలో కోట్లాదిమంది ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో, మనవైద్య ఆరోగ్య వ్యవస్థ డొల్లతనం తేటతెల్లమైంది. ఆ అనుభవాల దృష్టితోనైనా పాలకులు వైద్యరంగానికి అవసరం మేరకు నిధులు కేటాయించడం లేదు. ఇప్పటికీ అవసరం మేరకు సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ అందుబాటులోకి తీసుకురాలేదనేది వాస్తవం.వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలకవర్గాలు విఫలమవుతున్నాయి. సాధారణ ప్రజల కన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారు, మద్యం సేవించేవారు ఇలాంటి వ్యాధులకు అధికశాతం గురవుతున్నారని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. ముఖ్యంగా మద్యం కంటే ధూమపానంతోనే అధికశాతం ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కేవలం పొగతాగడం వల్ల యేటా దాదాపు ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.పొగతాగేవారే కాదు. వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా మరో ఇరవై లక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల కేన్సర్ వంటిరోగాలు విజృంభించిపోతున్నాయి. ప్రజల అనారోగ్యానికి కారణమైన ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాలు సమగ్రమైన అధ్యయనం చేసి చట్టాలవల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు.అసలు ఈచట్టంపై సమగ్ర అధ్యయనం, పరిశీలన అనంతరమే విడుదల చేశారా?అనే విషయంలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ధూమపానం సమస్యపెరిగిపోతున్నది.దాదాపు 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నట్లు అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుఉత్పత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలుతాగేవారే ఎక్కువమంది ఉన్నారు.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై,ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయస్సులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం.ఒక్క భారత్‌లోనే మరోపదేళ్ల నాటికి యేటా ఇరవైఐదు లక్షల మందికిపైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.సిగరెట్ పొగలో నాలుగువేల ఐదువందల ప్రమాదకరమైన విషవాయువులున్నాయని గుర్తించారు.ఇవిఅనేక రోగాలకు కారణాలవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలోఉంచుకొని కేంద్రప్రభుత్వం ఏనాడో పొగాను పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఆ మేరకు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోలేదు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.జీవనోపాధి కోల్పోతున్నామనిఅప్పట్లోనే ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో,పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేనివాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లోఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీవినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురుతిరగడం, బీడీ ఆకుల కాంట్రాక్టర్లు మరికొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా విరమించుకోవాల్సి వచ్చింది.దీనికితోడు పొగాకుపై ఆధారపడి లక్షలాదిమంది రైతులు సాగుచేస్తున్నారు. ఈ కుటుంబాలను వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు ఆధారపడ్డాయి.ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనంఉండదు.అమలుచేయలేని,ఆచరణసాధ్యంకానీ చట్టాలుచేస్తే నవ్వులపాలవుతారు.

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.



బాబాసాహెబ్

మన అదృష్ట. దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.



సర్.డబ్ల్యూ.ర్యాలీ

# ప్రజావాక్కు



## ప్రజాదర్బార్ ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదర్బార్ జరపడం శుభపరిణామం. కానీరాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా జరుగుతున్నది. ఫిర్యాదులు ఇవ్వడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం కూడాఉంది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. నెలలు గడిచినా ఫిర్యాదులు చూడడం లేదు.కావున కొత్తగా వచ్చినప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చూపిస్తే, ప్రజలు ప్రజాదర్బార్‌కి హైదరాబాద్ రావాల్సినవసరం ఉండదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం 'పిజిపోర్టల్.గవర్నమెంట్.ఇన్'చాలా బాగుంది ఫిర్యాదులు ఇవ్వడానికి, పరిష్కారం కూడా 30 రోజులలో వస్తుంది. ఈ విధంగా ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారం డెవలప్ చేయాలి.

-సునీల్ కుర్రే, భూపాలపల్లిజిల్లా

## కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

అనేకరకాల రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేకఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీఉండదు. ముఖ్యంగా కేన్సర్ బారిన పడిన వ్యక్తులు కేన్సర్‌వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగుపరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం, వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.ఒక్క హైదరాబాద్‌లోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన కేన్సర్ డూప్లికేట్ మందులు పట్టుబడితే దేశవ్యా ప్తంగా ఈ దందా ఎంతగా విస్తరించి ఉంటుందో.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## బడులకు ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ చర్యలతో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఫ్రీగా కరెంట్ ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపచేస్తే ఇంకా బాగుంటుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఎంపీ బహిష్కరణ

తృణమూల్ ఎంపి మొహువా మొయిత్రీని లోక్‌సభ అనైతిక వర్తనం,ధిక్కారంప్రాతిపదికన బహిష్కరించింది. అధికార పక్షం ఇది తనచర్యకు సరైనశిక్షగా భావిస్తుండగా,ప్రతిపక్షాలు తమపై దాడిగా భావిస్తున్నాయి.అయితే ఈవిషయంలో జరిగిన నేరాని కన్నా శిక్ష మరీకఠినం అనిపిస్తుంది. ఆమె పాల్పడిన లేదా చేసినట్టుఆరోపించబడ్డ పార్లమెంటు నిబంధనల అతిక్రమణలు రెండు.అందులో మొదటిదిపార్లమెంట్ ధిక్కార చర్యలు. రెండోది సభ్యులుగా అనైతికవర్తనం.ప్రశ్నలు సంధించడానికి ఉపయోగించాల్సిన తనవ్యక్తిగత ఖాతాపాస్ వర్డ్ ఇతరుల చేతిలో పెట్టడం. ఆ చర్య ద్వారా లోక్‌సభ గౌరవం కోల్పోయే అవకాశం ఉన్నందున ధిక్కారచర్యగా నేరారోపణ. అలా చేయడం మా మూలేనంటూ, అయినా అది ధిక్కారచర్యగా నిబంధనల్లో రాసిలేదన్నది ఆమె వాదన. ఇక రెండోది ఒక కంపెనీ వారి నుండి డబ్బులు తీసుకొని,వారి ప్రత్యర్థి కంపెనీపై లోక్‌సభలో ప్రశ్నలు గుప్పించడం ద్వారా నైతికంగా ప్రవర్తించడం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

భారతదేశానికిస్వాతంత్య్రంవచ్చి 76సంవత్సరాలు పూర్తి అయినది. వికలాంగుల చట్టం 2016 వచ్చి ఏడు సంవత్సరాలు పూర్తి అయినది. గ్రామపంచాయతీ నుండి పార్ల మెంటు స్థాయి వరకు వికలాంగులు ఓటు వేసే యంత్రాలుగానే మిగిలిపోయారు.కానీ ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవ చేసేవారుగా మారడానికిగాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. వికలాంగులు శారీరకంగా వివిధ రకాలైన వైకల్యం కలిగి ఉన్నారు. కానీ వివిధ రంగాల్లో ప్రతిభ కృషి పట్టుదల నైపుణ్యం కలిగిన వికలాంగులు కూడా ఉన్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## మనుషులలో మార్పు రావాలి

ఈగోమనిషిని నిలువునా దహించి వేస్తోంది. అహంను, అడ్డుపెట్టుకొని ఎన్నో యుద్ధాలు జరిగాయి. కారణం లేకుండా ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఒక మెట్టుదిగరు, ఒక మెట్టు ఎక్కరు. పంతానికే పెద్దపీట వేస్తూ ముందుకు దూకుతారు. తరువాత పరిణామాలగురించి పట్టించుకోరు. ప్రపంచమంతా వ్యాపించిన ఈగోను మానవుడు అదుపులో పెట్టుకుంటే శాంతికి మారుపేరుగా గుర్తింపు పొందగలడు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తెలంగాణలో 'మహాలక్ష్మి' సిరులిస్తుందా?

*సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది.*

డి.జె.మోహన్‌రావు

వ్యవసాయ కార్యకలాపాలు క్షీణిస్తున్నందున గ్రామీణ మహిళలకు ఉద్యోగ అవకాశాల కొరత కొనసాగుతోంది. నిరుపేద ప్రజలలో సాధారణమైన కుటుంబంలో ఆర్థికసంక్షోభం ఉంటే మహిళలే మొదట ప్రభావితమవుతారు. తెలంగాణలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అనేదిచాలా ఉపయుక్తకరమైన ఆలోచన. చాలా మంది అనుకుంటున్నట్లు అది ఓట్లకోసం ప్రవేశపెట్టిన పథకంకాదు. ఈపథకం వలన మహిళల సాధికారత పెరుగుతుంది.ఫేర్-ఫ్రీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది అమాయక భావన కాదు.దాని అమలుకు సంబంధించి అనేకట్రయల్స్, ప్రయోగాలు నిర్వహించబడ్డాయి. ప్రపంచ దేశాలలో మొట్టమొదటి సారిగా అన్ని ప్రజారవాణాను ఉచితంగాఉపయోగించే విధానాన్ని 29ఫిబ్రవరి2020న లక్సెంబర్గ్ దేశం ప్రవేశపెట్టింది. తరువాత మాల్టా దేశం 1అక్టోబరు 2022న ప్రవేశపెట్టింది. 4,20,000కంటే ఎక్కువమంది జనాభాకలిగిన ఎస్టోనియా దేశ రాజధాని టాలిన్ నగరంలో, అలాగే అనేక మధ్యస్థ జనాభా కలిగిన యూరోపియన్ నగరాలలో, ప్రపంచంలోని అనేక చిన్న పట్టణాలు తమ ప్రజారవాణా నెట్‌వర్క్‌లను జీరో-ఫేర్‌గా మార్చుకున్నాయి. బెల్జియంలోని హాసెల్ట్ నగరంలో 1997లో ఛార్జీలు రద్దు చేయబడ్డాయి.అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 14గ్రామీణ రవాణా వ్యవస్థలు 2020 సంవత్సరంలో శాశ్వతంగా జీరో-ఫేర్ విధానాన్ని అవలంభిస్తున్నాయి. ఇక్కడ సెప్టెంబర్ 2022 నుండి చాలా లోకల్, అంతరనగర రవాణా వ్యవస్థలలో 18యేళ్లు లేదాఅంతకంటే తక్కువ వయస్సుగల ప్రయాణీకులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఇక మనదేశంలో చూస్తే మహిళలకు ఉచితబస్సుప్రయాణాలకోసం పథకాన్ని 3జూన్ 2019న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించారు. దీని కింద ప్రభుత్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులలో మహిళలకు ఉచితప్రయాణాన్ని అమలుచేసింది. 2021న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా బేసిక్ ఫేర్ ప్రభుత్వబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలో (నాన్ ఎ.సి ప్రభుత్వ బస్సుల్లో) విద్యార్థులు, మహిళలతోపాటు ట్రాన్స్జెండర్‌లకు ఉచిత బస్సుప్రయాణాన్ని అందించేశక్తి అని పిలువబడే పథకం జూన్ 11,2023న ప్రారంభించబడింది.ఈ ప్రకటనను మహిళా జనాభాలోని విస్తారమైనవర్గాలు సంతోషంతో స్వాగతించాయి.దీనివలన అనేక ఉపయోగాలున్నాయి. వ్యక్తిగత వాహనాలు లేని మహిళలు,తక్కువ సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన మహిళలు ఎక్కువగా వారి నివాసానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. ఇదివారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల సంఖ్య పరిమితం చేస్తుంది.ఛార్జీల రహితబస్సు ప్రయాణాన్ని అందించడం వల్ల మహిళలుఇంటికి దూరంగా ఉన్న ఉద్యోగాలను కూడా చేసేందుకు వీలు కల్పిస్తుంది. శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. కుటుంబంపై ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. బస్సులలో నగరాలలో మహిళలు ఉపాధికొరకు వెళ్లడం వలన ఇంతకుముందు వారు పొందుతున్న వేతనాలకంటే ఎక్కువ సంపాదించుకోగలుగుతారు. ప్రస్తుతం తమ సంపాదనలో కొంత భాగాన్ని బస్ ఛార్జీల కోసం వెచ్చిస్తున్న మహిళలు ఆదా చేసుకోగలుగు




తారు. దీనిని విద్య లేదా ఆరోగ్య సంరక్షణ వంటి ఇతర ప్రాథమికఖర్చులకు దానిని ఉపయోగించుకుంటారు. ఇంతకు ముందు తమపని ప్రదేశానికివెళ్లి తిరిగి వచ్చే మహిళలు ఇప్పుడు బస్సులో ప్రయాణించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చు.ఛార్జీరహిత బస్సు ప్రయాణం ఈ మహిళలు ఎంచుకంటే వారి సమయాన్ని మరింత ఉత్పాదకంగా గడపడానికి శక్తినిస్తుంది. నగరాలలోని కళాశాలల సొంత బస్సుల ఛార్జీలమోత భరించలేక కేవలం దగ్గర్లో ఉన్న కారణాన్న బోధనలో నాణ్యతా ప్రమాణలు లేకపోయినా కొన్ని కళాశాలలో బాలికలు తమవిద్యను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు వీరు ఉచితప్రయాణం వలన నగరాలలో నాణ్యత కలిగిన విద్యను అభ్యసించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది మహిళలు వారి తక్కువ ఆదాయం కారణంగా నాణ్యమైన వైద్యసేవలను పొందలేకపోతున్నారు. తనిఖీలు, అపాయింట్‌మెంట్‌ల కోసం క్రమం తప్పకుండా ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించేటప్పుడు అయ్యేఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి.కాబట్టి ఈ పథకం ప్రయాణానికి అయ్యే ఖర్చు లేకపోవడం వలన నాణ్యమైన చికిత్సలను పొందడానికి పట్టణాలకు పోవచ్చు. ఇది వారి ఆరోగ్యం, మెరుగైన స్థితిని పొందవచ్చు. ఢిల్లీలో ఛార్జీలు లేని బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత,ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణించడం కంటే ప్రభుత్వబస్సుల్లో ప్రయాణించడం సురక్షితంగా మారిందని,మహిళా ప్రయాణీకులసంఖ్య పెరగడంతో సాధారణ వేధింపుల సంఘటనలు తగ్గాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎక్కువ మంది మహిళలతో ఉన్నప్పుడు సుఖంగా భద్రత ఉంటుంది. ఇది మహిళలకు ఎక్కువ భద్రతకు దారి తీస్తుంది. వ్యక్తిగత వాహనాలతో పోల్చితే బస్సుప్రయాణం పర్యావరణానికి అనుకూలంగా మారుతుంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ ప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోవచ్చు.కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి.సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది. కొంత మంది రాజకీయాలు చేయాలని ఈపథకాన్ని విఫలయత్నం చేయడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. పరిష్కారాలు వాళ్లని తలదన్నే విధంగా ఉండాలి. బస్సు సర్వీసుల సమయపాలన, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి. మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఉపయోగించకుండా సిగ్గుపడటానికి మరొక కారణం అధికరద్దీ. రద్దీ తరచుగా లైంగిక వేధింపులకు సహాయపడే పరిస్థితిని సృష్టిస్తుంది.దీనికి పరిష్కారంగా అప్పుడప్పుడు బస్సులలో మఫ్టీలో మహిళా పోలీసులు ప్రయాణించాలి. దీనికోసం ఒక ప్రత్యేకమైన స్క్వాడ్ను ఏర్పాటు చేయాలి. చివరి స్టాప్ వచ్చేంత వరకూ మహిళల భద్రతకు భరోసా కల్పించాలి.బస్‌డ్రైవర్లు,కండక్టర్లు,సెక్యూరిటీగార్డులు, టికెట్ కలెక్టర్లు, మొదలైన ఫ్రంట్‌లైన్ పాత్రల్లో ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపరచవచ్చు. ప్రయాణించే మహిళలు వాళ్ల ఫీడ్‌బ్యాక్, వారు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలి. పరిశోధనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని సమీక్షించి, అవసరమైన దగ్గర మార్పులు చేర్పులు చేపట్టాలి. జనాదరణ పొందిన ఈపథకం మహిళలు, ట్రాన్స్‌జండర్లకు ఉచిత బస్సుప్రయాణం రాజకీయ జిమ్మిక్ కాదని, ఇది మహిళా సాధికారతకు దారితీసే మొదటి అడుగు అని నమ్మకం కలిగించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం. •

# ఎస్సీవర్గీకరణపై కేంద్రం హామీ అమలయ్యేనా?

బూర్గుల నాగేందర్

ఎస్సీ,ఎబిసిడి వర్గీకరణ పోరాటం మొదలై మూడు దశాబ్దాలు అవుతుంది. ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 1994లో 20 మంది మాదిగ యువకులతో వ్యవస్థాపక అధ్యక్షులుగా మందకృష్ణ మాదిగ నాయకత్వన ఎమ్మార్పీఎస్ ఉద్యమం పురుడు పోసుకుంది. తూర్పున పొడుస్తున్న సూర్యునివలె మాదిగ పల్లెలకు, అణగారిన వర్గాల పల్లెల్లో వెలుగులు నింపడానికి రాజ్యాంగపరంగా రావలసిన హక్కులు సాధించుకునే దిశగా మాదిగ డప్పుపై చిర్రా చిటికెన పుల్లతో దరువేస్తూ దండోరా మోగిస్తూ దళిత ఉద్యమం తనప్రస్తానాన్ని ప్రారంభించింది. మూడు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలే కాక దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీలను కూడగట్టుకొని ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీల మద్దతును కూడగడుతూ పార్లమెంటులో ఎస్సీవర్గీకరణ చట్టం చేసేలా పోరాటాలు కొనసాగిస్తుంది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం శక్తివంతమైన ఉద్యమంగా గ్రహించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాలకులు తమ పబ్బం గడుపుకున్నారే తప్ప దళితుల మధ్య ఉన్న చిన్న సమస్యను పరిష్కరించలేకపోయారు.ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఎమ్మార్పీఎస్ పోరాటం జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత అనే నినాదంతో ముందుకు సాగుతుంది. 2011జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీజనాభా 1,38,78,078 ఉండగా వీరిలో మాదిగలు 67,02,609 మందికాక మాలలు 55,70,244 మంది ఉన్నారు. అంటే మాలల కంటే మాదిగలు ఉమ్మడి రాష్ట్రంలో 11లక్షల మంది ఎక్కువగా ఉన్నారనేది అక్షర సత్యం. అయితే ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటాలను పరిగణనలోకి తీసుకున్న పాలకులు 1997లో న్యాయమూర్తి రామచంద్రరాజు నేతృత్వంలోని కమిషన్ ఎస్సీలను వర్గీకరించాలని సిఫార్సు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో 15శాతం ఎస్సీ కోటాను విభజిస్తూ జీవోను విడుదల చేసింది.'ఎ' గ్రూపులో రెల్లి దానిఅనుబంధ కులాలుసహా మొత్తం 12కులాలను కలుపుతూ వారికి ఒకశాతం కోట ఇవ్వగా, 'బి' గ్రూపులో మాదిగ దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ ఏడుశాతం కోటాలను కేటాయించింది. 'సి' గ్రూపులో మాల దానిఉపకులాలు 25కులాలను చేరుస్తూ ఆరు శాతం కోటా కేటాయించగా 'డి'గ్రూపులో అది ఆంధ్రులతో పాటు నాలుగు కులాలనుచేర్చి ఒకశాతం కోటాను నిర్ణయించారు. దీనిపై అప్పట్లో మాలమహానాడు కోర్టుకు వెళ్లింది. ఈ జీవో రాష్ట్రప్రభుత్వ అధికార పరిమితికి మించిందని,రాజ్యాంగ విరుద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆనాడు ప్రకటించింది. ఆ తర్వాత రెండువేల సంవత్సరంలో తిరిగి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. అప్పటి ఎపి ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ ఆమోదంతో అమల్లోకి వచ్చింది.అప్పట్లోనే ఎస్సీలను ఎబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తూ జనాభా నిష్పత్తి ప్రకారం ఆ కులాలకు కోటాలను నిర్ణయించారు. కానీ 2004 నవంబరులో సుప్రీంకోర్టు ఆ అంశాన్ని కొట్టివేయడంతో మళ్లీ మొదటికొచ్చింది. 2004సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్గీకరణ విషయంపై ఒత్తిడి పెరిగి రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించారు. దీనికి ప్రతిస్పందనగా ఆనాడు సామాజిక న్యాయం, సాధికారిక మంత్రిత్వశాఖ ఉషామెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2008లో మంత్రి మీరా కుమార్‌కు కమిషన్ నివేదిక సమర్పించింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 సవరించాలని ఆర్టికల్ 3వ క్లాజును చేర్చడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేసినపక్షంలో కులాల వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చని ఉషామెహ్రా కమిషన్‌సిఫారసు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఉషామెహ్రా కమిషన్ నివేదికను సీరియస్‌గా తీసుకోకపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. అనంతరం 2014ఎన్నికలప్పుడు తాము అధికారంలోకివస్తే 100రోజుల్లోనే ఎస్సీవర్గీకణ చేస్తామని బిజెపి ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది.వర్గీకరణ విషయంలోఅప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఫలితం లేకుండాపోయింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందే హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరై వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు కమిటీని వేస్తున్నామని ప్రకటించి ఎస్సీ కులాల్లో ఆశలు రేపారు.తాను ఎమ్మార్పీఎస్‌కు నాయకత్వం వహిస్తున్న కృష్ణ మాదిగ సహచరుడిగా వర్గీకరణ ఉద్యమంలో పాలుపంచుకుంటానని ప్రసంగించిన ప్రధానిమాటలు మరింతఆసక్తినిరేపాయి. జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనైనా ప్రధాని హామీమాట నిలుపుకుంటారా?ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం తీసు కుంటున్న విధానాలపై ఎస్సీకులాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. •

# సైబర్ నేరాలను అధిగమించడం ఎలా?

మోటె చిరంజీవి

రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. సాంకేతికత పెరుగుదలతోపాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. గతంలో డబ్బులు దోచుకుని వెళ్లేవారు. ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. మన దైనందిన జీవితంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు ఇప్పుడు మామూలయ్యాయి. టికెట్లు, వస్తువుల కొనుగోళ్లు, బిల్లులు చెల్లింపులకు ఆన్‌లైన్ మార్గమే శరణ్యమనేంతగా ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు మాటువేసి అమాయకులను లూటీ చేయడం పెరిగింది. ఏదో ఒక రకంగా మభ్యపెట్టి నగదు దోచేస్తున్నారు. విద్యావంతులు కూడా వీరివలలో పడుతున్నారు. అలా పోయిన డబ్బు పోలీసులకు, బ్యాంకులకు, ఫిర్యాదు చేస్తే 100 శాతం తిరిగి వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుకే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడడమే ఉత్తమమైన మార్గం. సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఆర్థిక నేరాల్లోనూ రాష్ట్రం ముందుందని జాతీయ నేరాల నమోదు సంస్థ నివేదిక విడుదల చేసింది. 2022లో దేశంలో నమోదైన నేరాలకు సంబంధించిన నివేదికను ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. తెలంగాణతోసహా మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నేరాల రేటు జాతీయ సగటు 66.4శాతం కంటే ఎక్కువగా నమోదైందని తెలిసింది. వీటిలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా హర్యానా, 118.7శాతం,తెలంగాణ 117 శాతం, రాజస్థాన్ 115.1 శాతం,ఒడిశా 103శాతం, ఆంధ్రప్రదేశ్ 96.2శాతం, అండమాన్,నికోబార్ 93.7శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా కేరళ 82శాతం,అసోం 81శాతం, మధ్యప్రదేశ్ 78.8శాతం, ఉత్తరాఖండ్ 77శాతం, మహారాష్ట్ర 75.1 శాతం,పశ్చిమబెంగాల్ 71.8 శాతంలో ఉన్నాయి. భారతదేశంలో సైబర్ నేరాలు ఏవిధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిచేస్తున్నాయి. జాతీయ నేర గణాంకసంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటియాక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. ఒక్క యేడాదిలోనే 60శాతం పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్)



ప్రకారం2011లో 422 సైబర్ నేరాలునమోదైతే, 2012లో 601 సైబర్ నేరకేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క యేడాది వ్యవధిలో 42.4శాతం పెరుగుదల నమోదయిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ, ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం 2021-22లో రూ.60,414 కోట్ల మేర సైబర్ మోసాలు చోటుచేసుకున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75 శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేళ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది.33శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరుచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్ల చేతికి అందడంతో వంచనకు గురవుతున్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ దాడుల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ మౌలిక సదుపాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇంటర్నెట్ భద్రత వికాసం 2013ను రూపొందించి విడుదల చేసింది. తద్వారా సైబర్ భద్రత విధానం కలిగిన కొద్దిదేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. నూతన విధానం కింద 14 సరికొత్త అంశాలను లక్ష్యాలుగా ప్రకటించింది.దేశ ఇంటర్నెట్ అస్థిరతను,ఆర్థిక అస్థిరతతో సమానంగా భావిస్తున్నట్లు పేర్కొంది.ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొన్ని లక్షల మంది ఇంటర్నెట్ భద్రతా నిపుణులతో కూడిన సమర్థ సిబ్బంది వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.సాంకేతికశిక్షణ, సామర్థ్య నిపుణులతో ఈ లక్ష్యాన్ని సాధించాలని నిర్దేశించింది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లలో విస్తృతంగా అవగాహన కల్పిస్తుంది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే టోల్‌ఫ్రీ 1930 నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు తెలియచేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి ఇచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దు.అవసరం లేని సమయంలో ఇంటర్నెట్‌ను ఆఫ్ చేసి పెట్టుకోవడం మంచిది. సామాజి మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని అప్‌లోడ్ చేయకపోవడమే మంచిది. గోప్యత పాటించాలి. •

## క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు

# కేబినెట్ ఆమోదం



## నేడు లోక్‌సభకు రానున్న బిల్లులు

### వచ్చే వారం రాజ్యసభలో ప్రవేశపెట్టేందుకు నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే హోంశాఖ స్థాయీసంఘం చేసిన రెండు సిఫారసులకు మాత్రం ఆమోదం తెలపలేదు. ప్రస్తుతం ఉన్న సవరణ బిల్లులతో యధావిధిగా ముందుకు పోవచ్చని హోంమంత్రి అమిత్‌షాకు అనుమతి నిచ్చింది. వ్యభిచారం, హోమోసెక్సువల్ సెక్స్‌లపై స్థాయీ సంఘం చేసిన సిఫారసులకు అటుప్రధాన మంత్రి మోడీ, ఇటు కేంద్ర కేబినెట్ రెండూ కూడా ఆమోదంతెలపలేదు. వ్యభిచారంశిక్షార్హమైన నేరంగా భారతీయ న్యాయసంహిత బిల్లులో పొందు పరచాలని యధావిధిగా కొనసాగించాలని స్థాయీ సంఘం సూచించింది. అయితే ఈ బిల్లులో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు 2018లోనే కొట్టివేసింది. మహిళల పట్ల వివక్ష చూపించినట్లుగా ఉందని, లింగవివక్షవైపు దారితీస్తుందని, మహిళలను కించ పరిచినట్లుగా ఉందని ఈక్లాజ్‌ను తొలగించింది. అలాగే స్థాయీ సంఘం మరో సిఫారసు కూడా చేసింది. చట్టసమ్మతంకాని ధోరణులు ఐపిసిలోని సెక్షన్ 377ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని సూచించింది. అయితే సుప్రీంకోర్టు హోమోసెక్సువల్ సెక్స్‌ను నేరంగా పరిగణించకూడదని ఈ క్లాజ్‌ను తొలగించింది.

ఇద్దరు వయోజనుల పరస్పర అంగీకారంతో జరిగే ప్రక్రియ అని సూచించింది. అయితే స్థాయీ సంఘం మాత్రం పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్‌లలో ఈ వైఖరికి పాల్పడితే శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని సూచించింది. ప్రధాని కార్యాలయంతోపాటు ప్రధాని, కేబినెట్ ఈసిఫారసుకు అంగీకరించలేదు. అందువల్ల ఐపిసి సెక్షన్ 377ను తొలగించాల్సి వచ్చింది. ఇక వ్యభిచారం లేదా శృంగారం అన్న పదంపై సుప్రీంకోర్టు గతంలోనే తీర్పులు ఇచ్చింది. భార్యను భర్త తన సంపదగా భావిస్తారని, మహిళల స్వయం సంపత్తి, ఆత్మగౌరవాన్ని కాదని శిక్షార్హంగా చూపించలేమని గతంలోనే వెల్లడించింది.

అయితే వివాహం అనేది ఎంతో పవిత్రమైనదని, భారతీయ సమాజ సాంప్ర దాయాలను పరిరక్షించేందుకు లింగవివక్షను పారద్రోలాలని స్థాయీ సంఘం సూచించింది. ప్రధాని, ఆయన కార్యాలయం, ఇతర కేబినెట్ సభ్యులు మాత్రం ఇందుకు అంగీకరించారు. వ్యవస్థీ కృత నేరాలు, ఉగ్రవాదం వంటి వాటినిర్వచనాలపై కొన్ని సవరణలు మార్పులు కూడాచేసారు. మొత్తం ఈ మూడు బిల్లులు కూడా లోక్‌సభలో బుధవారం ప్రవేశపెడతారని, లోక్‌సభ ఆమోదం పొందిన తర్వాత వచ్చే వారం రాజ్యసభకు వెళుతుందని తెలుస్తోంది. కొత్తక్రిమినల్ చట్టాల సవరణ బిల్లులపై ఎంతో వివాదం నడుస్తున్నప్పటికీ ఈ బిల్లులు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపచేసుకునేందుకు అధికార పక్షం అవిరళ కృషిచేస్తోంది.



## అలాగైతే బందీలు ప్రాణాలతో ఉండరు..

### ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక

**జెరూసలెం, డిసెంబరు 11:** గాజాలో హమాస్ మిలిటెంట్ల లక్ష్యంగా ఇజ్రాయెల్ తీవ్రంగా విరుచుకుపడుతోంది. ఉత్తర గాజాలో భూతల పోరాటం ఉద్ధృతమైంది. దక్షిణ గాజాలో బాంబుల మోత మోగుతోంది. ఖైదీల విడుదల కోసం తాము చేసిన డిమాండ్లు నెరవేరకపోతే ఇజ్రాయెల్‌కు చెందిన బందీలు సజీవంగా గాజా నుంచి బయటపడలేరని హమాస్ బెదిరింపులకు పాల్పడింది. ఈ హెచ్చరికల తర్వాత కూడా సోమవారం ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది.

'మా ఖైదీల విడు దల, చర్చలులేకుండా ఇజ్రాయెల్ బందీలు సజీవంగా తమ స్వదేశానికి వెళ్లలేరు' అని హమాస్ బెదిరించింది. గాజాలో హమాస్‌చెరలో 137 మంది బందీలు ఉండగా, 7వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయెల్ జైళ్లలోఉన్నారు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రదాడి అనంతరం గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. హమాస్ మిలిటెంట్లు వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. హమాస్ ముగింపుదగ్గరపడిందని ఆయన అన్నారు. ఓ వైపు కాల్పుల విరమణను చేపట్టాలని అంతర్జా తీయంగా ఒత్తిడి వస్తున్నా ఇజ్రాయెల్ విరమించడం లేదు. కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా అడ్డుకోవడంతో ఇజ్రాయెల్ సైన్యం దాడుల్ని తీవ్రతరం చేసింది. ఈ పోరులో తీవ్రంగా ధ్వంసమైన అల్‌షిఫా ఆసుపత్రిలో ఇప్పటికీ 30వేల మంది ఆశ్రయం పొందుతున్నారని కొన్ని కథనాలు వెలువడ్డాయి. 'మా జీవితం నరకప్రాయంగా ఉంది. ఆహారం, నీరు, కరెంటు లేదు. అనారోగ్యంతో బాధపడు తోన్న చిన్నారులకు ఔషధాలు అందడం లేదు' అని ఓ వ్యక్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2.4 మిలియన్ల గాజా జనాభాలో 1.9 మిలియన్ల మంది తమ ఇళ్లను వదిలి పారిపోయారు. అందులో దాదాపు సగం మంది పిల్లలే ఉన్నారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. వారిని దక్షిణ గాజాకు వెళ్లిపొమ్మన్న ఇజ్రాయెల్, ప్రస్తుతం అక్కడ కూడా దాడులు చేస్తుండడంతో శరణార్థుల రక్షణ ప్రమాదంలో పడింది. హమాస్ ఆరోగ్య శాఖ తెలిపిన లెక్కల ప్రకారం ఈ యుద్ధంలో ఇప్పటివరకు 17,900 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు.



### టిఎంసి ఎంపి మహువా

## సుప్రీంకు అప్పీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** టిఎంసి నేత మహువా మొయిత్రా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై ఆమె సోమవారం కోర్టులో పిటిషన్ వేశారు. ఆధారాల్లేకుండా వచ్చిన ఆరోపణలపై సరైన దర్యాప్తు చేయకుండానే తనపై చర్యలు తీసుకున్నారంటూ ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టాలని ఆమె సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు. ముడుపులు తీసుకుని అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ఆమె ప్రశ్నలు అడిగారంటూ అభియోగాలు వచ్చాయి.

ఆ అభియోగాలపై విచారణ జరిపిన పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ నిజమేనని నివేదిక సమర్పించగా పార్లమెంట్‌లో చర్చ జరిగిన తర్వాత లోక్‌సభ స్పీకర్ డిసెంబర్ 8వ తేదీన మహువా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ ముందు వరకు ఆమె పశ్చిమబెంగాల్‌లోని కృష్ణానగర్ ఎంపిగా ఉన్నారు. క్యాష్ ఫర్ క్వరీ కేసుకు సంబంధించిన తీర్మానానికి అనుకూలంగా సభ్యులు ఓటు వేసిన తర్వాత లోక్ సభలో హై డ్రామా నడిచింది.

ఎంపిలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో మొయిత్రా పార్లమెంట్ నుండి బహిష్కరించబడ్డారు. అదే సమయంలో ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ విపక్ష సభ్యులు పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసారు. కేసు మూలాలను తీసుకోకుండానే ఎథిక్స్ కమిటీ నన్ను ఉరి తీయాలని నిర్ణయించింది. సాక్ష్యమివ్వడానికి వ్యాపారిని పిలవడానికి అది నిరాకరించింది. ఈ కేసులో ఇప్పటికే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పిఇ దాఖలు చేసింది అని ఆమె వేటు సందర్భంగా వ్యాఖ్యానించారు.

## ఇక ప్రతి వారం కేంద్రపథకాల ఫీడ్‌బ్యాక్



### నమో యాప్‌పై అప్‌లోడ్ చేయాలని బిజెపి హైకమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులనుంచి అభిప్రాయసేకరణ నేరుగా తీసుకోవాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ప్రతి శనివారం ప్రధానిమోడీ మన్‌కీబాత్‌తోపాటు వారి అనుభవాలను కూడా పంచుకుంటారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రయూనిట్ అధ్యక్షులు, పార్టీ తరపున ఎన్నికైన ముఖ్యమంత్రులకు ఈ సమాచారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ప్రధాని నేరుగా సంభాషిస్తారని, ఆయన మనసులోని మాటనుకూడా వారికి తెలపడంతో పాటు వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటారన్నారు. ఇందుకోసం మూడువేలకుపైగా పబ్లిసిటి కమ్ ఎన్‌రోల్‌మెంట్ వ్యాన్లను దేశవ్యాప్తంగా నడిపేందుకు నిర్ణయించారు. ఈ వీడియో వ్యాన్లు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలగురించి వివరిస్తాయి. వారినికూడా ఈ లబ్దిపొందేందుకు ఎన్‌రోల్ చేసుకోవాలని ఆహ్వానిస్తాయి. జనవరి 2024 కల్లా దేశంలోని 2.70 లక్షల గ్రామాలను కవర్‌చేయాలని లక్ష్యం విధించారు. బిజెపి నాయకులకు ఇందుకు సంబంధించి హోర్డింగ్‌లు, పోస్టర్లు వేయడం ద్వారా భారీ ఎత్తున ఈ పథకంపై అవగాహన పెంచేందుకు కృషిచేయాలని, యాత్ర వారిప్రాంతాలకు వెళ్లేసరికి అత్యధిక సంఖ్యలో లబ్దిదారులు వచ్చేటట్లు చూడాలని బిజెపి ఆదేశించింది.

వికసిత్ భారత్ వ్యాన్‌ల ద్వారా ఇప్పటికే కోటిమందికిపైగా చేరుకున్నామని పార్టీ నాయకులు జెపి నడ్డాకు వివరించారు. ఎక్కువగ్రామీణ ప్రాంతాల్లోనే ఈ యాత్రలు ఏర్పాటుచేయాలని సూచించారు. అంతేకాకుండా ప్రధానిమోడీ నమో యాప్‌ను కూడా పథకాలకు సంబంధించి వన్‌స్టాప్ షాప్‌గా మారుస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు వికసిత్ సంకల్ప్ యాత్రను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపికి మేలుజరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బిజెపి రాజ్యసభ ఎంపి అనిల్‌జైన్‌ను ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర యూనిట్లకు చేరువగా వెళ్లి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కేడర్ మొత్తం నమో యాప్‌ను సద్వినియోగంచేసుకునేలా చూడాలని కోరారు. నమో యాప్ జాతీయ కన్వీనర్ కుల్‌జీత్‌సింగ్ చాహల్ కూడా ఇందుకు సంబంధించి అనిల్‌జైన్‌తో సమన్వయం చేసుకుంటారు. వికసిత్ సంకల్ప్ యాత్ర ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అప్‌లోడ్‌చేసేందుకు నమో యాప్‌ను వినియోగంచాలని ప్రధాని సూచించారు. బిజెపి క్షేత్రస్థాయి సైనికులు కూడా ప్రధానిమోడీతో నేరుగా సంప్రదించే వీలు ఈ యాప్‌తోనే వస్తుంది.

2024 ఎన్నికల ప్రచారంతోపాటు మొత్తంపార్టీ అనుబంధ విభాగాలను అప్రమత్తంచేయడంకోసం ఇపుడు కొత్తతరహా పబ్లిసిటీ వ్యాన్‌లతో కేంద్ర ప్రభుత్వపథకాలను ప్రచారంచేయడం ప్రధాన లక్ష్యంగా బిజెపినిర్ణయించింది.

## బిజెపి దగ్గరున్న లక్షకోట్ల నల్లధనం మాటేమిటి?


### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్ సూటిప్రశ్న



**పూణె, డిసెంబరు 11:** ఇండియా కూటమి నాయకుడివద్ద 200 కోట్లు లభ్యం అయితే భారతీయ జనతాపార్టీ వద్దఉన్న నల్లధనం సుమారు లక్ష కోట్లకుపైబడి ఉంటుందని శివసేన థాకరే వర్గంనేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. ఆదాయపు పన్నుశాఖ దాడులపై ఆయన మాట్లాడుతూ ఈ దాడులను కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి, ధీరజ్‌సాహు, ఆయన డిస్టిలరీ బిజినెస్‌కుసంబంధించినవని ఈ వ్యాపారం మొత్తం ఆయన సంతానంపర్యవేక్షిస్తారని అన్నారు. ఇప్పటివరకూ 335 కోట్లు లెక్కలు లేని ధనాన్ని స్వాధీనంచేసుకున్నారు. బిజెపి ఇంటిపైకప్పులపైకి ఎక్కిమరీ ధీరజ్‌సాహు కేస్‌ను అదేపనిగా ప్రచారం చేస్తోందని, అదే ఎన్సీపీ నాయకుడు ప్రఫుల్ పటేల్‌కు సంబంధించి ఉన్న 400 కోట్ల కేసు గురించి ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. తాను డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు ఇదే విషయమై లేఖరాయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకగా దాఖలయిన అనర్హత పిటిషన్లపై మాట్లాడుతూ అనేకమంది థాకరేవర్గం నుంచి వీడిన ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతోపాటు వెళ్లారని, అధికార కూటమి నేతలు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సొంతపార్టీవారే ప్రస్తావించాలని తపనపడుతున్నారన్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. అజిత్‌పవార్, జయంత్‌పాటిల్, దిలిప్ వాల్సే పాటిల్, సునీల్ తత్కరే వంటివారు షిండే సిఎం కావడం అంగీకరించరని, మహావికాస్ అగాడిప్రభుత్వంలోనే వారు ఈ అంశాన్ని ప్రస్తావించారని సంజయ్‌రౌత్ గుర్తుచేసారు.

## పుతిన్‌కు నెతన్యాహు ఫోన్..


### ఇరాన్‌కు సహకారంపై అసంతృప్తి



**టెల్ అవీవ్, డిసెంబరు 11:** ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రష్యా ప్రతినిధులు మద్దతు తెలపడంపై నెతన్యాహు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణ పాటించాలని శనివారం ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి రష్యా మద్దతు ఇవ్వగా, అమెరికా వీటో అధికారంతో అడ్డుకుంది. ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై కూడా ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రమాదకరమైన సహకారమని పుతిన్‌తో నెతన్యాహు చెప్పినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై పుతిన్ స్పందిస్తూ, ఇరువురి మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని ఖండించి తీరాలని పుతిన్ పేర్కొన్నట్లు మాస్కో తెలిపింది. ఉగ్రవాద చర్యలను ఎదుర్కొనే క్రమంలో సామాన్య పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. అంతర్జాతీయ పర్యవేక్షణ బృందం గాజాలో పర్యటించి అక్కడి పౌరులకు అందుతున్న మానవతా సాయాన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కూడా రష్యా విదేశాంగ శాఖ అభిప్రాయపడింది.


మరోవైపు హమాస్ ఉగ్రవాదులకు నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు చేశారు. హమాస్ ఉగ్రవాదులంతా వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని, పాలస్తీనియన్ గ్రూప్ ముగింపు దగ్గరపడిందని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా పదుల సంఖ్యలో హమాస్ ఉగ్రవాదులు తమ బలగాల ఎదుట లొంగిపోయినట్లు ఆయన చెప్పారు. అయితే మిలిటెంట్లు లొంగిపోయినట్లు ఇజ్రాయెల్ ఇంత వరకు సాక్ష్యం చూపెట్టలేదు. మరోవైపు తమవారు లొంగిపోయినట్లు వస్తున్న వార్తలను హమాస్ తోసిపుచ్చింది.

## రాజ్యసభలో జమ్ముకాశ్మీర్ బిల్లులు ప్రవేశపెట్టిన అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పార్లమెంటు శీతకాల సమావేశాల్లోఎనిమిదోరోజు కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులు రాజ్యసభలో హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు. అధికరణంరద్దును సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మాసనం కేంద్రనిర్ణయం రాజ్యాంగబద్ధమేనన్న తీర్పును వెలువరించడంతో అధికార ఎన్డీయేకు కొండంత ఊరట లభించింది. ఈ బిల్లులను రాజ్యసభలో చర్చకు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు అధికారపక్షం కసరత్తులు ముమ్మరంచేసింది. ఈ బిల్లులతోపాటే జలవనరుల స్థాయీ సంఘం నివేదిక, జలశక్తి గ్రాంట్ల డిమాండ్, జలవనరుల శాఖ, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళణ కార్యాచరణ వంటివి గుమన్‌సింగ్ దామోర్‌ప్రవేశపెడతారు. ఇక జమ్ముకాశ్మీర్ బిల్లులపరంగాచూస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లతోపాటు నియామకాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, వృత్తి నైపుణ్య సంస్థల్లో నివాసాలు వంటి వాటిపై చర్చలుంటాయి. ఈ రిజర్వేషన్ల బిల్లులో రెండో సెక్షన్‌ను సవరించారు. క్షీణించిన అణగారిన వర్గాలు (సామాజికకులాలు) అన్నది చేర్చారు. ఇతర వెనుకబడిన తరగతుల కేటగిరీలో వీటినిచేర్చారు. తర్వాత జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు చర్చకు వస్తున్నది. హోంమంత్రి రాజ్యసభలో ఈబిల్లులపై చర్చకు ప్రవేశపెట్టారు.

## భూటాన్ సరిహద్దుల్లోకి చొరబడిన చైనా




### ఓవైపు చర్చలు జరుగుతుంటే.. మరోవైపు

### గ్రామాలు, ఔట్‌పోస్టులు నిర్మాణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పొరుగు దేశాల భూభాగాలను కబ్జాచేయడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. విస్తరణ కాంక్షతో రగిలిపోయే డ్రాగన్.. పక్క దేశాల ప్రాంతాలను తమవిగా చెప్పుకుంటూ జెండా పాతేయడం అలవాటుగా చేసుకుంది. భూటాన్‌తో సరిహద్దు వివాదంపై ఓపక్క చర్చలు జరుగుతుంటే.. తాజాగా, ఉత్తర భూటాన్‌లోని జకర్లుంగ్ వ్యాలీలో అనుమతి లేని నిర్మాణ కార్యకలాపాలను చైనా చేపట్టినట్టు ఉపగ్రహ ఫొటోలు బయట పెట్టాయి. అరుణాచల్‌ప్రదేశ్ నుంచి 50 కి.మీ. దూరంలో ఉన్న భూటాన్ తూర్పు సరిహద్దు.. ఈ ప్రాంతంలో చైనా చర్యలను అంగీకరించడం తప్ప థింపునకు వేరే మార్గం లేదని శాటిలైట్ ఫొటోలు సూచిస్తున్నాయి. 'ఇంతకుముందు పశువుల కాపరుల చర్యల ఆధారంగా ఒక ప్రాంతాన్ని తమదిగా చైనా వాదించేది.. కానీ, ఇవి మునుపెన్నడూ లేని చర్యలు.. ఏకపక్షంగా భూభాగాన్ని స్వాధీనం చేసుకుని, గ్రామాలు, సైనిక బ్యారక్‌లు, ఔట్‌పోస్టులతో స్థిర ఆవాసాలను ఏర్పాటు చేసుకుని ఆక్రమణకు పాల్పడుతోంది' అని యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎస్ఓఎఎస్) టిబెటన్ చరిత్ర నిపుణుడైన ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్‌కి అన్నారు. 'జకర్లుంగ్ బేయుల్ ఖెంపాజోంగ్‌కు ఆనుకొని ఉంది.. ఇది భూటానీలకు ముఖ్యమైన సాంస్కృతిక, మతపరమైన ప్రాంతం. సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాంతం తమదేనంటూ చైనా ఇటీవల వివాదాస్పద వాదన తెరపైకి తెచ్చింది.. దీనిపై ప్రతిస్పందనకు సంబంధించి కొన్ని ఎంపికలు ఉన్నాయని తెలుసు' అని ఆయన పేర్కొన్నారు.

మాక్సర్ టెక్నాలజీ నివేదికలోని శాటిలైట్ ఫొటోలు జకర్లుంగ్ లోయలో చైనా భౌతిక ఉనికిని రెండేళ్లుగా ఎలా పెంచుకుందో చూపిస్తుంది. ఈ నెల 7వ తేదీనాటి చిత్రాలు.. నివాస గృహాలుగా కనిపించే కనీసం 129 భవనాలు, కొద్ది దూరంలో ఉన్న రెండో ఎన్‌క్లేవ్‌లో నిర్మాణంలో ఉన్న కనీసం 62 భవనాలను చూపుతున్నాయి. 2021 ఆగస్టుకు ముందు అక్కడ ఎటువంటి భవనాలు లేవని గత ఫొటోలు వెల్లడించడం గమనార్హం. 'ఈ గ్రామాలు కేవలం ఔట్‌పోస్టుకావు.. చైనా ప్రాదేశిక ఆశయాలకు మద్దతు ఇచ్చే సమగ్ర పర్యావరణ వ్యవస్థను ఏర్పరుచుకునే సమగ్ర భాగాలు.. భూటాన్ ప్రకృతి స్థలాకృతి మరింత దోహదం చేస్తుందని ఈ అభివృద్ధి కార్యకలాపాల పూర్తిస్థాయి అని నొక్కి చెబుతుంది' అని డామియన్ సైమర్ చెప్పారు. తన భూభాగంలోకి చైనా చొరబాటన్లను భూటాన్ ముగించే ప్రయత్నంలో వారితో సంబంధాలను పెంచుకున్న సమయంలో కొత్త ఫొటోలు వెలుగులోకి వచ్చాయి. ఈ యేడాది అక్టోబరులో విదేశాంగ మంత్రి తండిదోర్జీ భూటాన్‌కు తొలిసారిగా బీజింగ్‌కు వెళ్లారు. అదే నెలలో ప్రధానమంత్రి లోటే షెరింగ్ మాట్లాడుతూ..'ఇటువైపు భూటాన్, ఆవైపు చైనాను చూడాలని మేము ఆశిస్తున్నాం.. ప్రస్తుతం అది దగ్గరగా లేదు' అని వ్యాఖ్యానించారు.

విశేషమేమిటంటే షెరింగ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. బీజింగ్, థింపు భూమార్పిడికి అంగీకరించే అవకాశాన్ని తిరస్కరించలేదు. డోక్లామ్ పీఠభూమి మరింత దక్షిణాన ఉంది. నవంబరులో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యేల్ వాంగ్‌చుక్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ఉమ్మడి ప్రకటనలో కొనసాగుతున్న సరిహద్దు చర్చల వివరాలు పేర్కొనలేదు. అయినప్పటికీ ఇరుపక్షాలు 'ద్వైపాక్షిక సహకారం, పరస్పర ప్రయోజనాల ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపాయి.

ఇక, 2017లో భారత్, చైనా దళాల మధ్య రెండున్నర నెలలపాటు డోక్లామ్ వద్ద ప్రతిష్టంభన కొనసాగింది. డోక్లాం త్రికూడలిలో అక్రమంగా చైనా చేపట్టిన రహదారుల నిర్మాణాన్ని భారత సైన్యం అడ్డుకుంది. ఇది ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది.

## పంజాబ్ సరిహద్దుల్లో 95 డ్రోన్లు రికవరీ

**చండీఘర్, డిసెంబరు 11:** పంజాబ్‌ప్రాంతంనుంచి సుమారు 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్‌ఎఫ్ పశ్చిమకమాండ్ డైరెక్టర్ జనరల్ యోగేష్‌బహాదూర్ ఖురానియా వెల్లడించారు. కీలక ప్రాంతాల్లో సిబ్బందిని పెంచి నిరంతరగస్తీవల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. మత్తుమాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టాలంటే ముందు డ్రోన్లను రికవరీచేయాలని ఆదిశగానే బిఎస్‌ఎఫ్ కృషిచేసిందన్నారు. పశ్చిమకమాండ్ బిఎస్‌ఎఫ్ సరిహద్దు నిర్వహణలో కీలకంగాపనిచేస్తోంది. కాశ్మీర్, జమ్ము, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని భారత్ పాకిస్థాన్ సరిహద్దును పర్యవేక్షిస్తోంది. పంజాబ్, రాజస్థాన్, జమ్ము రాష్ట్రాల్లో డ్రగ్స్ స్మగ్లింగ్‌ను అరికట్టడం సవాల్‌గా మారిందని, ముందు డ్రోన్లను రికవరీచేస్తే ఈసమస్య మూలాన్ని అరికట్టవచ్చని అందుకే డ్రోన్లను రికవరీచేసినట్లు తెలిపారు. రాష్ట్ర పోలీసులు, బిఎస్‌ఎఫ్ సంయుక్త ఆపరేషన్‌లో 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ముందు ఎక్కడెక్కడ ఈ అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయో వాటన్నింటినీ గుర్తించామని, తర్వాత అటుగా నిఘా పెంచితే డ్రోన్లు పట్టుబడ్డాయని ఆయన అన్నారు. అంతకుముందు బిఎస్‌ఎఫ్ బృందాలు కేవలం సరిహద్దు గస్తీకి మాత్రమే నియమించడం జరిగిందని ఇపుడు డ్రోన్ల రికవరీలో కూడా కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ప్రామాణిక ఆపరేషన్ వ్యవస్థతో వీటన్నింటినీ సాధించామన్నారు. సాంకేతిక, మానవనరుల వినియోగంతోడ్రోన్లు ఎక్కడినుంచి వస్తున్నాయన్నది గుర్తించి పట్టుకోగలిగామన్నారు. పెద్దడ్రోన్లు మూడు నుంచి ఐదు కిలోల డ్రగ్స్‌ను మోసు కొచ్చేవని, ఇపుడు రానురాను 500గ్రాముల బరువు మాత్రమే తీసుకొచ్చే చిన్న డ్రోన్లు కూడా వచ్చాయ న్నారు.

చిన్న డ్రోన్లు కారుచౌకగా లభిస్తాయని, అంతేకాకుండా డ్రోన్‌ను కూల్చినా తక్కువ డేమేజి అవుతుందని అందువల్లనే చిన్న డ్రోన్లను గుర్తించడం కూడా కష్టమేనన్నారు. సరిహద్దుగ్రామాల్లో నివసిస్తున్న రైతులను ఆయన ప్రశంసించారు. వాళ్లే మాకు కళ్లు చెవులుగా పనిచేసారన్నారు. 755 కిలోల మత్తుఉత్పత్తులు, 15 రైఫిల్స్, 38 పిస్తోళ్లు డ్రోన్లనుంచి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 36మంది పాకిస్థానీయులను అరెస్టుచేసామని, సరిహద్దులమీదుగా చొరబడుతున్న తొమ్మిది మందినిమట్టుబెట్టినట్లు ఆయన తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# వేగంగా ప్రజా సమస్యల పరిష్కారం – జెసి లావణ్య వేణి





నూజివీడు డిసెంబరు11 ప్రభాతవార్త: జగనన్నకు చెబుదాం..స్పందన కార్యక్రమం ద్వారా వేగంగా ప్రజా సమస్యలను పరిష్కరించబడుతుందనీ, అందిన దరఖాస్తులను ప్రజలకు సంతృప్తి కలిగే రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అధికారులను ఆదేశించారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం 'జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో డి .ఆర్ .ఓ ఎం. వెంకటేశ్వర్లు, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, డి పీ ఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్ తో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ప్రజల నుండి అందే విజ్ఞప్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తరువాత, పరిష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా దరఖాస్తులు రీ ఓపెన్ అవుతున్నాయన్నారు. స్పందన దరఖాస్తులు రీఓపెన్ కానీ రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ,వార్డ్ సచివాలయ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తెలియజేసిన సమస్యలను పూర్తిగా అర్ధం చేసుకుని, క్షేత్రస్థాయిలో విచారణ చేసి, దరఖాస్తులు ఎందుకు రీ ఓపెన్ అవుతున్నాయో కారణాలు తెలుసుకుని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం,స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై జిల్లా స్థాయిలో కూడా సమీక్షించడం జరుగుతుందని, స్పందన ధరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ హెచ్చరించారు. శుక్రవారం స్పందన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు అందాయని జేసీ చెప్పారు. స్పందనలో అందిన దరఖాస్తులలో కొన్ని నూజివీడు మండలం మెర్సపూడి సర్పంచ్ శెట్టిపల్లి హరి రామకృష్ణ ప్రసాద్ తన దరఖాస్తులో తమ గ్రామంలో కొంతమంది నిరుపేదలకు జగనన్న ఇళ్ల పథకం కింద ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనీ కోరారు. తమ గ్రామంలో డొంక పోరంబోకు స్థలాన్ని కొంతమంది రైతులు ఆక్రమించుకున్నారని ఆక్రమణలు తొలగించాలని, తమ గ్రామంలో స్మశానానికి దారి సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించాల్సిందిగా తాసిల్దార్ ను జేసి ఆదేశించారు. ఆగిరిపల్లి మండలం నరసింగపాలెం కు చెందిన మందపాటి లక్ష్మి తనకు అసైన్మెంట్ భూమి ఉందని సదర భూమికి బీ ఫారం పట్టా మంజూరు చేయవలసిందిగా కోరగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. చింతలపూడి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన కొక్కుల సరస్వతి తనకు రైతు భరోసా పిఎం కిసాన్ పథకం కింద లబ్ది మంజూరు కాలేదని తెలుపగా వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని జెసి ఆదేశించారు. ఆగిరిపల్లి మండలం నరసింగపాలెం చెందిన కోలాంటి ఏసేబు తన భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని తనకు న్యాయం చేయాలని కోరగా వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని తాసిల్దారుని ఆదేశించారు.

## కారు ,ఆటో డి పలువురికి గాయాలు....


ఉండి. డిసెంబర్11. ప్రభాతవార్త : ఉండి, భీమవరం216 జాతీయ రహదారిపై పాల కేంద్రం వద్ద కారు ఆటో ఢీ కొట్టిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. కారు ఆటో ఎదురెదురుగా ఢీకొనటంతో ఆటో లోని పలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. ఇదే సమయంలో అటువైపుగా వెళుతున్న ఉండి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు పార్టీ కార్యకర్తలు 108 ఫోన్ చేశారు. క్షేత్రగ్రతులను 108 వాహనంలో భీమవరం లోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద సంఘటనతో 216 జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోయింది.

## బలుసులమ్మ గుడిలో శివాకృతిలో కార్తీక దీపోత్సవం



బలుసులమ్మ గుడి లో కార్తీక దీపోత్సవం తాడేపల్లిగూడెం, డిసెంబర్ 11: ప్రభాతవార్త పురప్రజల ఇలవేల్పు, గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మ వారి దేవస్థానంలో సోమవారం రాత్రి కార్తీక దీపోత్సవం నిర్వహించారు. శివాకృతిలో 365 ఒత్తులతో లలిత పారాయణ బృందం సభ్యులు, అమ్మవారి సేవకులు దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరావు, ఉత్సవ కమిటీ సభ్యులు అప్పన రమేష్, వట్టిపోలు రాము, గుంటుబోయిన రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా సాగుతున్న లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవార్ల దేవాలయ నిర్మాణం



ఆరుగొలనుపేట(చాట్రాయి) డిసెంబర్11, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. సుమారు 104 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన శ్రీ లక్ష్మమ్మ అంకమ్మ వారి దేవాలయం శిథిలావస్థకు చేరడంతో నూతన ఆలయం నిర్మాణం కోసం శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉన్న అమ్మవారి విగ్రహాలు దేవాలయ ప్రాంగణంలోనే ఉన్న పొంగలి గదిలో భద్రపరిచారు. ఆలయ నిర్మాణం కొరకు శంకుస్థాపన ఈ ఏడాది సెప్టెంబర్ 4వ తేదీన చేయగా అప్పటినుండి పనులు చురుగ్గా సాగుతూ స్లాబ్ పోసేందుకు సిద్ధమవుతోంది. గ్రామంలోని దాతలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావడంతో పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది. ఆరుగొనలపేట గ్రామం కట్టుబాటు కలిగిన గ్రామం కావడంతో ప్రతి ఎకరాకు 2000 చొప్పున ఆలయానికి విరాళంగా ఇచ్చేందుకు గ్రామస్తులు అందరూ అంగీకారం తెలిపారు. ఆలయ నిర్మాణానికి సుమారు 60 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆలయ కమిటీ తెలియజేస్తుండగా ఇప్పటికీ 30 లక్షలు వరకు విరాళాల రూపంలో వచ్చినట్లు కమిటీ తెలియజేసింది. ఆరుగొలను పేట లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవారి దేవాలయానికి మహిమ ఉన్నట్లుగా గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా విరివిగా ఈ ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం అనిగ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఆలయ శిథిలాలను వెలికితీస్తుండగా 104 సంవత్సరాల క్రితం ఆలయాన్ని నిర్మాణం జరిగినట్టు అవశేషాలు బయటపడ్డాయి. దీనికి సంబంధించిన ఒక రాయి బయటపడటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆరుగొలనుపేట గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే దైవంగా లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవారిని గ్రామస్తులు కొలుస్తూ ఉంటారు. ప్రతి ఏటా మే నెలలో జరిగే తిరునాళ్లకు చాట్రాయి మండలం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరాటం అనుమతిగా వస్తోంది. నూతన ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ కోరుతున్నారు.

# మొలకలొస్తున్న కన్నీళ్లు

- రెండున్నర లక్షల ఎకరాల్లో ధాన్యం గట్టుకు చేరాలి
- తడి చిన రంగు మారిన మొక్కలు వచ్చిన ధాన్యం ఎవరు కొంటారు
- నష్టం ఎ న్యూమరేషన్ ఎప్పుడు చేస్తారు
- అసలు ఆదుకుంటారా లేదా
- మరో తుఫాన్ హెచ్చరికతో గజగజ







**నరసాపురం.... ప్రభాతవార్త** తుఫాను వెళ్లి నాలుగు రోజులైంది. అయినా పొలాల్లో నీరు ఏమాత్రం తగ్గలేదు. నాలుగు రోజులుగా ఎండలు విపరీతంగా కాస్తున్న పొలాల్లో నీరు మాత్రం మురుగు కాలువల్లోకి దిగడం లేదు. ఎక్కడికక్కడ ఆక్రమణలు తూటు పెరిగిపోయాయి. చాలా చోట్ల పంట మురుగబోదులు కనబడడం లేదు. వర్షాలు తగ్గడంతో నీరు లాగుతుందనుకునే రైతులకు నిరాశ మిగిలింది. జిల్లాలో ఇంకా రెండున్నర లక్ష ఎకరాల్లో వరి ఓబ్బి డి కావలసి ఉంది. ముంపు చా ల్లో నుంచి పడవల ద్వారా వదిని గట్టుకు తెచ్చుకుంటున్నారు. తుఫాను నాటికి పన మీద ఉన్న ధాన్యం మొత్తం రంగు మారిపోయింది. కొయ్యకుండా నీళ్లలో వదిలేసిన ధాన్యం మొక్కలు వచ్చింది. దాదాపు 75 వేల ఎకరాల్లో ధాన్యం నీళ్లలో ఉన్నట్టు అధికారులు అంచనా వేశారు. ఎకరాకు వచ్చి 25 వేల నుండి 40 వేల వరకు దిగుబడి వచ్చేలా రైతు పెట్టుబడి పెట్టారు. కానీ వారి ఆశలను తుఫాను పెనుగాలులు భారీ వర్షం మటు మాయం చేశాయి

## నందమూరులో "వై ఎ.పి. నీడ్స్ జగన్"

తాడేపల్లిగూడెం,డిసెంబర్ 11: ప్రభాతవార్త తాడేపల్లిగూడెం రూరల్ మండలం నందమూరు గ్రామంలో సోమవారం "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ కొట్టు విశాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరాలతో కూడిన బోర్డులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలో సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కొట్టు విశాల్ మాట్లాడుతూ నందమూరు సచివాలయం పరిధిలోని నందమూరు,మారంపల్లి గ్రామాల పరిధిలో వైకాపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు 25 కోట్ల 65 లక్షల 79 వేల 730 రూపాయలు ప్రభుత్వం వెచ్చించిందని గణాంకాలతో సహా వివరించారు. గతంలో ఏ ప్రభుత్వమైనా, ఏ ముఖ్యమంత్రి అయిన ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చారా అని ప్రశ్నించారు. జగనన్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబం ఆర్థిక లబ్ధి పొందింది అన్నారు.




## బస్సు ఢీకొని వ్యక్తి మృతి

అత్తిలి – డిసెంబర్ 11( ప్రభాత వార్త ): అత్తిలి పోలీస్ స్టేషన్ పరిధిలో కేఎస్ గట్టు గవర్లపాలెం గ్రామాల మధ్య ప్రైవేట్ కళాశాల బస్సు ఢీకొన్న ప్రమాదంలో కేఎస్ గట్టు కు చెందిన బుంగా రామ కృష్ణ ( 35)మృతి చెందాడు . రామకృష్ణ పొలం కు నడుచుకుంటూ వెల్లుతుండగా బస్సు ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అత్తిలి ఎస్ ఐ వి. రాంబాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న ఉండి మెయిన్ పంట కాలువ....

ఉండి. డిసెంబర్11. ప్రభాత వార్త : ఉండి మెయిన్ పంట కాలువ చూపరులను ఆశ్చర్యపరుస్తుంది. చెత్త,చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో వృక్షాల కొమ్మలతో డంపింగ్ యార్డ్ ను తలపించేలా దర్శనమిస్తుంది . వ్యర్థాలు కుళ్ళిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. పేరుకుపోయిన చెత్తా,చెదారం, ప్లాస్టిక్, ప్లాస్టిక్ వ్యర్థాలు చెట్లు కొమ్మలు నీటిపారుదలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే సందంగా ఇరిగేషన్ అధికారులు వ్యవహార శైలి ఉంది. పంట కాలవాల నిర్వహణలో ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పూర్తి నిర్లక్ష్యంతో పంట కాలువలను గాలికి వదిలేస్తున్నారు. చెత్త ,చే దారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, తుడు గుర్రపు డెక్క పంట కాలువలు నిండిపోయిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఉండి మెయిన్ పంట కాలువ సుమారు 45 గ్రామాలకు, తాగు సాగునీరు అందించే ప్రధాన కాలువ. ప్రజలకు ,రైతులకు జీవనాధారమైన ఇంతటి ప్రాధాన్యత గల పంట కాలువ వ్యర్థాలతో నిండిపోయి దర్శనం ఇస్తున్న ఇరిగేషన్ అధికారులకు చీమకుట్టినట్లు లేదని పలు ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల నాయకులు విమర్శిస్తున్నారు. అసలు ఇరిగేషన్ అధికారులు ఉండి లో పనిచేస్తున్నారా లేదా కాలువలో నిర్వహణలో అంత నిర్లక్ష్యం ఏమిటి అనే సవా లక్ష ప్రశ్నలు ప్రజలు సంధిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులను తమ తప్పిదాలను ఎవరైనా ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నార నే ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది. వివిధ పంట కాలువలు ద్వారా వివిధ గ్రామాల మంచినీటి చెరువులకు ఉండి మెయిన్ పంట కాలవ నుండి వచ్చే నీటితోనే చెరువులు నింపుకోవలసిన పరిస్థితి ఉంది. ఆయా గ్రామాల ప్రజలకు ఈ కాలువ నీరు తాగునీరు వివిధ అవసరాలకు వినియోగిస్తారు. పేరుకు పోయిన వ్యర్థాలతో నీరు కలుషితం అవుతుంది. గ్రామాల్లో కలుషితమైన నీటితోనే చెరువులను నింపుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. దీంతో ప్రజలు కలుషిత నీటితో అనారోగ్య బారిన పడే దుస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు, వివిధ ప్రజాసంఘాల, నాయకులు స్వచ్ఛంద సంస్థల నాయకులు, విమర్శిస్తున్నారు. కాలువల నిర్వహణను ఇరిగేషన్ అధికారులు గాలికి వదిలేయడంతో ఏ గ్రామంలో చూసిన చుక్క మంచినీరు దొరక నీ పరిస్థితులు దాపురించాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీంతో ప్రైవేట్ సంస్థలు అందించే మంచినీటిని టీన్నికి 20 నుండి 60 రూపాయలు వే చ్చించి కొనుగోలు చేయవలసి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలి నాలి చేసుకుని తెచ్చుకు నే సొమ్ముల లో మూడో వంతు మంచినీళ్లకు ఖర్చు చేయవలసి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు పంట కాలువలు నిర్వహణను గాలికి వదిలేయకుండా పంట కాలువ లో డంపింగ్ యార్డుల పేరుకుపోయిన చెత్తా,చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను, చెట్లు కొమ్మలను తొలగించి ప్రజలకు రైతులకు మంచినీరు అందించే దిశగా అడుగులు వేయాలని ప్రజలు వివిధ ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల నాయకులు అభ్యుదయవాదులు కోరుకుంటున్నారు. ఇరిగేషన్ అధికారులు ఆ దిశగా అడుగులు వేస్తారో లేదో వేచి చూడవలసిందే.



## నేడే ఏలూరు జిల్లాలో గవర్నరు అబ్దుల్ నజీర్ పర్యటన



ప్రభాతవార్త–ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు ఎస్.అబ్దుల్ నజీర్ ఈ నెల 12వ తేది ఏలూరు జిల్లాలో పర్యటిస్తారు. దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొంటారు. గవర్నరు 12వ తేదీ ఉదయం 9.35 గంటలకు విజయవాడ రాజ్ భవన్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి ఉదయం 10.50 గంటలకు ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామానికి చేరుకుంటారు. ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.40 గంటల వరకు గ్రామంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.45 గంటలకు గాలాయిగూడెం గ్రామం నుండి రోడ్డు మార్గంలో విజయవాడ రాజ్ భవన్ కు చేరుకుంటారు.

## ఆడుదాం..ఆంధ్ర క్రీడా టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ 12వ తేదీలోగా పూర్తి చేయండి : కలెక్టర్



ప్రభాతవార్త–ఏలూరు : శారీరక దృఢత్వంపై అవగాహన పెంచడం, అత్యుత్తమ క్రీడాకారులను గుర్తించడం మరియు వారికి శిక్షణ అందించడం కోసం ఈ నెల 15 నుంచి నిర్వహించే ఆడుదాం–ఆంధ్ర లో పాల్గొనే వారి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబ%శీ%ధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ, (యువజన సర్వీసుల శాఖ) పి ఎస్.ప్రద్యుమ్న ఆడుదాం ఆంధ్ర నిర్వహణ ఏర్పాట్ల పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించడం ఆడుదాం ఆంధ్రా ప్రధాన ఉద్దేశ్యమన్నారు. బ్యాడ్మింటన్ ,క్రికెట్, కబాడి, ఖో ఖో, వాలీ బాల్ పోటీల్లో టీమ్ పార్టిసిపేషన్ పెరిగేలా చూడాలన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందించడం కోసం, రాష్ట్ర యువ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడుదం ఆంధ్రా క్రీడా పోటీల ప్రాథమిక లక్ష్యమన్నరు. ఈ పోటీలో పదిహేనేళ్లకు పైబడిన వారు పాల్గొనవచ్చుని, క్రీడలలో పాల్గొనే వారు ఈనెల 12వ తేదీ మంగళవారం లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో డిఆర్వో యం.వేంకటేశ్వర్లు, డిఎస్డివో బి.శ్రీనివాసరావు, డిఎల్డివో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు విజయవంతం చేయాలి :జె సి రామ్ సుందరరెడ్డి

భీమవరం డిసెంబర్ 11 ప్రభాతవార్త : ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు.స్థానిక జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారుల బృందాలను ఇంకా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడం పట్ల వీరవాసరం, ఇరగవరం మండల ఎంపీడీవోలు, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంకు సంబంధించి ఉన్న పెండింగ్ పనులను రేపు సాయంత్రం నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసుకోవాలని సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం సమిష్టిగా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆటలకు ప్రతి సచివాలయం పరిధిలో స్త్రీ, పురుషులకు వేరువేరుగా రెండు బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి సచివాలయంకు సుమారు 400 చొప్పున ఆడియెన్స్ రిజిస్ట్రేషన్ కూడా పూర్తి పూర్తిచేయాలని తెలిపారు. క్రీడలకు సంబంధించిన కిట్ లను ప్రతీ గ్రామ సచివాలయంకు అందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని. జిల్లా నుండి ప్రతి మండలానికి రెండు రకాల కిట్లు పంపడం జరిగిందని, ఒకటి సాధారణ కిట్టు, మరొకటి ప్రొఫెషనల్ కిట్ అని వివరించారు. సచివాలయం పరిధిలో ఆటలను పూర్తిచేసుకుని విజయం సాధించిన బృందాలతో మండల స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు ప్రొఫెషనల్ కిట్టులను ఉపయోగిస్తారని వివరించారు. ఆటలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా క్రీడా మైదానాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో డి ఎల్ డి ఓ కె సిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి, జీవీకే మల్లికార్జునరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె మురళీకృష్ణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ముంపు గ్రామాలకు రుణాలు లేవ్

## -డిపాజిట్లు,ఇన్సూరెన్స్ లు బేషుగ్గా కట్టించుకుంటాం
## -రుణాలు మాత్రం ఇచ్చేది లేదంటున్న వేలేరుపాడు బ్యాంకులు.




వేలేరుపాడు, డిసెంబర్ 11 ప్రభాత వార్త : మా ఇంటికి వస్తే మీరేం తెస్తారు, మీ ఇంటికివస్తే మాకేం పెడతారు అనే చందగా వేలేరుపాడు బ్యాంకులు ప్రవర్తిస్తున్నాయి. బ్యాంక్ లో నగదును డిపాజిట్ చేపించుకుంటున్నారు అలాగే భీమా లు కూడా చేపించుకుంటున్నారు. కానీ ముంపు మండలం పేరు చెప్పి వేలేరుపాడు లో నివసించే ముంపు గ్రామాల ప్రజలకు మాత్రం రుణాలు ఇవ్వం అని వేలేరుపాడు లోని బ్యాంక్ మేనేజర్ లు తెగేసి చెప్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కొరకు స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా రుణాల రూపంలో ఇస్తారు. ఖాతాదారులు మళ్ళీ ప్రతి నెల వడ్డీ రూపంలో అసలు మొత్తం చెల్లిస్తూ వుంటారు. కానీ వేలేరుపాడు మండల కేంద్రం లో వున్న బ్యాంక్ లో రుణాల కోసం వెళ్తే రేపు రమ్మంటారు,నాలుగు రోజుల తరువాత రమ్మంటారు,ఈ విధంగా నెల రోజుల వరకు బ్యాంక్ చుట్టూ కాళ్ళు అరిగేలా తిప్పుకుంటూ ఆఖరికి రుణాలు ఇవ్వడం కుదరదు అని చెపుతారు. వీరి పనితీరు పట్ల ఖాతాదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అదేవిధంగా ఒక బ్యాంక్ మేనేజర్ ఐతే ఖాతాదారుల పై చిరాకు పడుతూ ఉంటారని. సేవ చేయడానికి వచ్చిన అధికారులు వారి పనితీరు మర్చిపోయి ప్రవర్తిస్తుంటారని ఖాతాదారులు వాపోతున్నారు.

# ముంపు తో సంబంధం లేకుండా తుఫాను బాధిత రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి



వేలేరుపాడు,డిసెంబర్ 11 ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం లో ఇటీవల కాలంలో వచ్చిన తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్, జిల్లా నాయకులు మడివి దుర్గారావు లు మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాను వలన వేలేరుపాడు మండలంలోని అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. పంటల వారి,రైతుల వారి నష్టం అంచనా తయారు చేసే ఎన్యూమరేషన్ ప్రక్రియ నేటికీ ప్రారంభం కాకపోవడం వలన రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని వారు అన్నారు. నష్టం తీవ్రత కనిపించినప్పుడే అంచనా వేస్తే తమకు న్యాయం జరుగుతుందని, ఆలస్యం అయ్యే కొద్ది అన్యాయం జరిగే ప్రమాదం ఉందని రైతులు భావిస్తున్నారని అన్నారు. పడిపోయిన వరి చెలల్లో నీరు బయటకు పోయాక,తడిసిన ధాన్యాన్ని, వరి పనలను ఆరబెట్టుకున్నాక అధికారులు వచ్చినా ఫలితం ఉండదని వాపోయారు. కాబట్టి ముంపు తో సంబంధం లేకుండా తుఫాను వలన నష్టపోయిన రైతంగానికి నష్టాన్ని అంచనా వేసి పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం వెంకట్రావు, గుమ్మల వెంకట నరసయ్య, కొత్త వెంకటేశ్వర్లు, కరటం ప్రకాష్, కుంజ చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రతిభ జూనియర్ కాలేజ్ ఆవరణలో ఓటు హక్కుపై అవగాహన




లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 11.... లింగపాలెం మండల పరిధిలోని తాసిల్దార్ మురళీకృష్ణ మరియు ఎంపీడీవో ఆశీర్వాదం ధర్మాజీగూడెం ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంనిర్వహించటం జరిగింది. ఓటు వేయటం మన అందరి భాధ్యత అని, ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పెనుగొండ భాష్యంలో ఘనంగా కార్తీక వనమహోత్సవం




పెనుమంట్ర-ప్రభాతవార్త : పెనుగొండ భాష్యం పాఠశాలలో సోమవారం-కార్తీక మాస చివరి సోమవారము సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులంతా తమ ఉపాధ్యాయులతో కలసి, పాఠశాల ఆవరణలో పవిత్ర దేవతా వృక్షం ఉసిరి చెట్టు కు పెనుగొండ గ్రామ ప్రముఖ బ్రాహ్మణోత్తములు శ్రీ జోష్యుల ప్రభాకర్ శర్మ కోడలు జోష్యుల జ్యోతిచే దీపారాధనలో పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు ఆడి-పాడి, అంతా కలసి సహపంక్తి భోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జ్ ఎ.శ్రీమన్నారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.అప్పారావు, శ్రీమతి రాణీ రోజాజీ , ఉపాధ్యాయ-ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను వెళ్లిన రైతులకు సాయమేది ? మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి - డిసెంబర్ 11 ( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం పేకేరు, కాకిలేరు, ఓగిడి గ్రామాలలో మీచౌంగ్ తుఫాన్ వల్ల 3 రోజులు కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను,తడిచిన ధాన్యం రాశులను నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాను ప్రభావంగా 3 రోజులు కురిసినటువంటి వర్షాల వలన కోతలకు వచ్చిన వరి పంట పెద్ద ఎత్తున దెబ్బ తిన్నదని అన్నారు. ఇరగవరం మండలం గ్రామాల్లోని పంటంతా మునిగిపోయి మొలక వచ్చిన పరిస్థితి వుందని అన్నారు. కనీసం 10 శాతం కూడా హార్వెస్టింగ్ అవ్వ లేదనీ 80 శాతంపైగా హార్వెస్టింగ్ చేయవలసినటువంటి పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటివరకు రైతులకు ఉపశమనం కల్పించే విధంగా ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎంత శాతం మాయిశ్చర్ వచ్చిన సరే కొనుగోలు చేస్తామని చెప్పి మంత్రి ఇప్పుడు రైతులకు ఎక్కడా కనిపించట్లేదని అన్నారు. కాకిలేరు గ్రామంలోని రైతు లు తుఫాన్ కారణంగా చాలా వరకు నష్టపోయాయని ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటినష్టపరిహారాన్ని అందించలేదని అన్నారు. రైతుల దగ్గర మాయిశ్చర్ 17 శాతం దాటుతుంటే పాయింట్ కు 22 రూపాయలు చొప్పున కోత వేసి ధాన్యం కొంటున్నారని అన్నారు. ఇక్కడ వరిచేలన్నీ మొలకలు వచ్చి అంతా కుళ్ళిపోయినటువంటి పరిస్థితి ఉందని చెప్పారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా రైతులందరిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 80 శాతం మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, మూడు గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నరసాపురం ప్రభాతవార్త : నర్సాపురం డిసెంబర్ 11 మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మిచౌంగ్ తుఫానులో నష్టపోయిన రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని అన్ని రకాల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని పంట కాలువలు మురుగుకాలు ఆధునీకరణ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను అపార నష్టాన్ని మిగిల్చిందని వరి సెనగ పెసర కంది మొక్కజొన్న మిరప మినప పొగాకు కూరగాయలు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు చేతికొచ్చిన పంట నీట మునిగిపోయి నీరు నిలవుండిపోయి పంట ఎందుకు పనికిరాదని రైతులు కన్నీరు మునీరు అవుతున్నారు అన్నారు కళ్ళలోనూ రోడ్ల పైన ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవట్టంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు పడిపోయిన పొలాలను నిలబెట్టుకుంటూ తడవగా మిగిలిన ధాన్యాన్ని కాపాడుకుంటూ తడిసిన ధాన్యాన్ని కొనే దిక్కు లేక రైతు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు ప్రభుత్వము అన్ని రకాల పంటలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారము చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలి అన్నారు పొలాల్లో నీరు లాగటానికి పూడుకలు ఆటంకంగా ఉన్న మురుగు డ్రైనేజీలను పంట కాలవలను యుద్ధ ప్రాతిపదికన ఆధునీకరణ పనులు చేపట్టాలన్నారు వర్షాలు వల్ల ఉపాధి కోల్పోయిన వృత్తిదారులు వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం నిత్యవసర వస్తువులు నగదును అందజేసి ఆదుకోవాలని అన్నారు అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఏవో గారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చరల త్రిమూర్తులు మండలం కార్యదర్శి జాలీ రాంమోహన్ రావు మండల కమిటీ సభ్యులు గూతూల శ్రీ రామ చంద్రుడు గుంపులు మోహన్ గుబ్బ ల గోపీ కవురు శ్రీను పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణ రావు పొన్నాడ రాము నోముల కొండ బుడి ది జోగేశ్వరవు రావు మరియు తది తర రైతులు పాల్గొన్నారు

## గిరిజన యువకులకు క్రికెట్ వాలీబాల్ కిట్లు



పోతనపల్లి(చాట్రాయి), డిసెంబర్ 11 ప్రభాతవార్త : చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామానికి చెందిన గిరిజన యువకులకు క్రికెట్ మరియు వాలీబాల్ కిట్స్ ను సోమవారం నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య అనుచరులు అందజేశారు. పోతనపల్లి గ్రామానికి చెందిన యువకులు ఇటీవల రామకోటయ్య చిన్నంపేట గ్రామానికి రాగా క్రీడల పై ఆసక్తి ఉందని మాకు క్రికెట్ వాలీబాల్ కిట్స్ అందజేయాల్సిందిగాకోరారు. దీనిపై స్పందించిన రామకోటయ్య యువకులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కిట్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడలలో వెనకబడి ఉన్నారని ముందంజలో ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. గిరిజనులకు ఉద్యోగాలలో క్రీడలలో రాణించిన వారికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అందువల్ల క్రీడలపై ఆసక్తి చూపి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దీనిలో భాగంగా దారా సుందర రావు తో కిట్లు పంపగా యువకులకు అందజేశారు. దీనిపై యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ రామకోటయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.
పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

## 13న డయల్ యువర్ డీఎం కార్యక్రమం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో ఆవరణలో ఈ నెల 13వ తేది ఉదయం 11 నుంచి 12 గంటలవరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంత ప్రజలు తమ ప్రయాణ సంబంధ సమస్యలను, బస్టాండ్‌లో ఏర్పాటు చేయవలసిన సదుపాయాల, సమస్యలు, సలహాలను 9959225489కు ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు.

## ఆంజనేయస్వామికి తమలపాకు అర్చన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో సోమవారం లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించారు. కార్తీక మాసోత్సవాల్లో భాగంగా తమలపాకు అర్చన నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. కార్తీక సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అనంతరం ఆలయ నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వినియోగం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జ వ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు పర్యవేక్షించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.


## ఘనంగా జరిగిన పోడూరు మండల ఐక్య ఫ్యామిలీ క్రిస్మస్ వేడుక

### - ముఖ్య అతిథిగా మాజీమంత్రి శ్రీరంగనాథరాజు



పోడూరు డిసెంబర్ 11, ప్రభాత వార్త : మండలం లోని పోడూరు గ్రామం జీవముగల దేవుని మందిరంలో పోడూరు మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్, ఐక్య ఫ్యామిలీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీమంత్రి,స్థానిక ఎమ్మెల్యే,జిల్లా పార్టీ అధ్యక్షులు చెరకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా క్రిస్మస్ కేకును కట్ చేసి. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, మండల ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, గ్రామ సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు, ఆచంట మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారాం, వైయస్సార్ సిపి సోషల్ మీడియా కన్వీనర్ పోతుమూడి రామచంద్రరావు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఈ ఐక్య క్రిస్మస్ వేడుకల్లో పాలకొల్లు మండలం,పూలపల్లి నుండి విచ్చేసిన పాస్టర్ సామ్యూల్ పొలమూరి తన అద్భుతమైన క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ వేడుకలో యూపీఏ అధ్యక్షులు రెవరెండ్ జి ఎస్ కుమార్,గౌరవ అధ్యక్షులు, సిహెచ్ సూర్యప్రకాష్,గౌరవ అధ్యక్షులు రెబల్ బి డి వి ప్రసాద్, యూపీఏ కార్యదర్శి రెవ. యోసేపు రాజు,ఉప కార్యదర్శి బి ప్రకాష్ రాజ్, యూపీఏ కోశాధికారి రెవ. వై. కిషన్ కుమార్, ఉప కోశాధికారి ఎన్ రాజబాబు, యూపీఏ ఈసీ మెంబర్లు కే నోవాహు, సి హెచ్ ఎన్ రాజు, సిహెచ్ ఇశ్రాయేలు, యు రత్న రాజు, డి ఏసు రత్నం,తదితరులు ఉన్నారు.

## నాగమ్మ తల్లి దేవాలయంచే అన్న సమారాధన



అత్తిలి - డిసెంబర్ 11 ( ప్రభాత వార్త ): అత్తిలి బస్సు స్టాండ్ సెంటర్ వద్ద గల నాగమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ముగింపు సందర్భంగా నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తోపుడు బండ్ల వర్తక సంఘం వారిచే భారీ అన్నసమారాధన నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపం వద్ద ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటుచేసి అన్న సమారాధన జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొన్నారు.

# 'నాదెండ్ల'ను అడ్డుకోవడం దుర్మార్గం



నిడమర్రు, డిసెంబరు 11, ప్రభాతవార్త : విశాఖ టైకూన్ జంక్షన్ మూసివేతకు నిరసనగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వెళుతున్న జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను నోవాటెల్ హోటల్ వద్ద పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ పత్సమట్ల ధర్మరాజు గారు తెలిపారు. సోమవారం ఉంగుటూరు జనసేన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం ఖూనీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని దూరం చేస్తూ, అరాచకాలు, దౌర్జన్యాలను పెంచి పోషిస్తూ ప్రజల గొంతు నొక్కుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలను అంతమొదించేందుకు సీఎం జగన్ రెడ్డి, ఆయన అనుచరులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్న పోలీసు యంత్రాంగం చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇంకా మూడు నెలలే సమయం ఉందన్న విషయం జగన్ రెడ్డి సర్కారు గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వానికి తిలోధకాలిచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. మూర్ఖుడిని సీఎం చేయడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తూ ప్రజలను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. ప్రజలకు శాంతి లేకుండా అరాచకాలకు పాల్పడుతుందన్నారు.

# లక్షణాలు గుర్తిస్తే వ్యాధి బారిన పడం



ప్రభాతవార్త కొయ్యలగూడెం :వ్యాధిని సకాలంలో గుర్తించినట్లయితే వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు అని రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వైద్యాధికారి సత్యనారాయణ బయ్యనగూడెం గ్రామ సచివాలయం రెండు పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రస్తుత ఆధునిక కాలంలో ఆహార అలవాట్లు వత్తిడి వ్యాయామం శరీర శ్రమ లేకపోవడం వంటి అవ లక్షణాల ద్వారా మనుషులకు షుగరు రక్త పోటు క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధులు బారిన పడుతున్నారని అన్నారు 30 సంవత్సరాలు పైబడినవారు తప్పనిసరిగా రక్తపోటు షుగరు వంటి పరీక్షలను చేయించడం వల్ల వ్యాధిని ముందుగా గుర్తించి చికిత్స అందిస్తే కిడ్నీ కంటి చూపు వంటి సమస్యలు రావని వైద్యులు సలహాలు తీసుకుని ఆహార అలవాట్లు మార్చుకోవడం వల్ల వ్యాధులకు గురికాకుండా ఉండవచ్చని డాక్టర్ ఎల్ సుబ్రహ్మణ్యం తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాష మరియమ్మ రవితేజ సిహెచ్ కే మోహన్ పద్మావతి నాగమణి ఆశ వర్కులో పాల్గొన్నారు

# రోడ్లు మరమ్మతులకు నిధులు లేవు



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 11.... మరమ్మతులకు నిధులు లేవు సాంకేతిక మంజూరు ప్రభుత్వానికి నివేదించడం జరిగింది అని ఆర్ అండ్ బి ఏఈ సుందర్ రావు అన్నారు లింగపాలెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముసునూరు వెంకటలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది ఈ సందర్భంగా కే గోకవరం ఎంపీటీసీ శివాజీ మాట్లాడుతూ వరి పంటలు మూట మూవీ రైతుల ఇబ్బందులు కొదుతున్నారని ఏవో దృష్టికి తీసుకెళ్లగా నష్టపోయిన రైతులకు పంట పొలాలను సర్వే చేస్తున్నామని చేస్తున్నామని అన్నారు సుమారు 14 వందలఎకరాలు పట్ట రాష్ట్రం వాటిలిందంటూ తెలిపారు ఈ సందర్భంగా సి ఆర్ ఏ ఈ మాట్లాడుతూ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు ఆరోగ్య కేంద్రాలు తురతి గతిగా పూర్తి చేయాలని ఈనెల 15వ తేదీలోగా పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారు సమావేశానికి కొంతమంది సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు ధికారుల దుమ్మా కొట్టరు కొల్లు శాఖల అధికారులు తమ తమ చేసిన సంక్షేమ కార్యక్రమాలు గురించి సమావేశంలో వివరించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టా సురేష్ తాసిల్దార్ మురళీకృష్ణ ఏవో మణికుమా జగన్నాథం వ్యవసాయ శాఖ అధికారి కోటగిరి మురళీకృష్ణ ఈవోపీఆర్డీ రత్న కుమార్ మండలంలోని సర్పంచులు శాఖల అధికారులు పాల్గొన్నారు

## జాబ్ మేళాలో దివీస్ లేబరేటీస్ కి 15 మంది ఎంపిక




లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 11: సోమవారం చింతలపూడి నందుగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివీస్ లేబరేటీస్ వారితో కాంపస్ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉద్యోగ మేళ చింతలపూడి వంటి రూరల్ ప్రాంత విద్యార్థులకు ఉపాధి పొందుటకు ఒక మంచి అవకాశమని, నేడు ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ ఉద్యోగాలలో కూడ మంచి అవకాశాలు ఉన్నాయని, కాకపోతే నేర్పు, ఓర్పు ల తో పని చేస్తే మంచి స్థాయి కీ చేరుకోవచ్చు అని చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.శ్రీనివాస రావు అన్నారు. ఈ ఉద్యోగ మేళ లో డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన విద్యార్థులు మరియు ఐ. టి. ఐ., చేసిన విద్యార్థులు కలిపి మొత్తం 31 మంది పాల్గొన్నారనీ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.బి.లవకుశ తెలియ జేశారు. విశాఖపట్నం దివీస్ లెబొరేటరి లిమిటెడ్ ప్రతినిది ఏ. రాజేష్ ఇంటర్వ్యూ లో పాల్గొన్న వారిలో 15 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యన్. జే. కే. నరేంద్ర కుమార్, అధ్యాపకులు డా. ఏ.వి. ఆర్ , వి.కుమార్, డి. శంకర పోలోయ్య , పి.కల్పన, దివిస్ ప్రతినిధి పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పైడిపర్రులో పల్లకి సేవ



అత్తిలి - డిసెంబర్ 11( ప్రభాత వార్త ):పైడిపర్రులో భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి శివాలయములో కార్తీక మాసం సందర్భంగా పల్లకి సేవ నిర్వహించారు. కార్తీక ఆఖరిసోమవారం కావడంతో పల్లకిలో ఉన్న అమ్మవారికి అయ్యవారికి పుష్పాలతో భక్తులు స్వాగతం పలికారు. అనంతరం అఖండ జ్యోతులతో స్వామివారికి అమ్మవారికి భక్తులు హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భవాని పీఠంమందు నిప్పుల గుండం తొక్కారు .

# ఘనంగా అన్నదాన కార్యక్రమం



నరసాపురం ప్రభాతవార్త :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మార్పిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సామాజిక వేత్త తెన్నేటి సురేష్ మాదిగ, మాల మహానాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర నాయకులు పట్టెం ముత్యాలు ఆధ్వర్యంలో నర్సాపురం అంబేద్కర్ సెంటర్లో సోమవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ నెల 6 న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమం మిచాంగ్ తుఫాన్ కారణంగా నిలుపుదల చేసి సోమవారం సుమారు ఐదు వందల మందికి రుచికరమైన వంటకాలతో అన్నదానం నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో పలువురు పాల్గొని అంబేద్కర్ లాంటి మహానుభావుల పేరుమీద, స్వర్గస్తులైన వారి పేరు మీద వారి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని నిర్వాహకులను అభినందించారు. ఈ మంచి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారికి నిర్వాహకులు తెన్నేటి సురేష్, పట్టెం ముత్యాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ఎస్ పట్టణ అధ్యక్షులు సిర్రా రాధా కృష్ణ, యూత్ నాయకులు తెన్నేటి శేఖర్ బాబు, డివిజన్ నాయకులు మెరిపే మోజెష్, మెట్టపల్లి సుందర్ సింగ్, మూటూరి లావణ్యకుమార్, కొల్లు రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మూలేశ్వర స్వామివారికి లక్ష బిల్వార్చన



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 11: మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ కృష్ణ దేవరాయ తెలగ కాపు బలిజ సంఘం ఆధ్వర్యంలో సోమవారం లక్ష పత్రి పూజ ఘనంగా నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా ఉదయం మూలేశ్వర స్వామి వారికి అభిషేకములు చేసినారు. అనంతరం వినాయకునికి గరిక పూజ, మూలేశ్వర స్వామి వారికి వివిధ రకముల పళ్ళ రసములతో అభిషేకములు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, అమ్మవారికి కుంకుమ పూజ, అఖండ దీపారాధన, నవగ్రహ మండపారాధన ,సూర్య గ్రహ మండపారాధన, జ్యోతిర్లింగార్చన, రుద్ర హెూమం ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కాయలనాని బాబు, జడ్డు నానాజీ, కొప్పినీడి గోపాలకృష్ణ, కాయల సూరయ్య, పోలిశెట్టి చంటి తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అంతర్జాతీయ రోటరీ సంస్థకు రూ.4 లక్షలు విరాళం గా అందజేసిన నిడదవోలు రోటరీ క్లబ్

నిడదవోలు డిసెంబర్ 11 (ప్రభాతవార్త): ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ రోటరీ సంస్థకు రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు 4 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. రోటరీడిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు అధికార పర్యటనలో భాగముగా రోటరీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విరాళాన్ని అందజేశారు డి. ముప్పవరంలో కీర్తిశేషులు వర్రె చంద్రరావు శ్రీమతి సత్యవతి రోటరీ కైలాసభూమి అభివృద్ధి పనులు నిమిత్తం ఒక లక్ష రూపాయలు గవర్నర్ గారు విరాళంగా ప్రకటించినారు. కార్యక్రమంలో నిడదవోలు మునిసిపల్ చైర్మన్ భూపతి ఆది నారాయణ,మారిశెట్టి అంమ్మి రాజు,గోపిరెడ్డి




శ్రీనివాన్,పొలాదాను శ్రీనివాసరావు,గొన్నబాతుల రామరావు,పొన్న సుబ్రమణ్య శర్మ,గుంటుపల్లి శివ కుమార్,మీసాల శివరామహరి ప్రసాద్,యారిశెట్టి రాజగోపాల స్వామి,కోసూరి అప్పారావు,కాళ్ళ రాంబాబు,కొత్తపల్లి నాగేశ్వరరావు, పెనుగొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యువ గళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు

ప్రభాతవార్త కొయ్యలగూడెం :ప్రజల శ్రేయస్సు ప్రజల యొక్క సమస్యలు గ్రామస్థాయి నుంచి తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ యువ నేత జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్ర అ నీ నరేష్ అన్నారు, ఈ సందర్భంగా కొయ్యలగూడెం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు యువనేత పారేపల్లి నరేష్ మాట్లాడుతూ నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు నడవడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు ,తెలుగు ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా నడిచారని ఇదే ఆశీస్సులు ఎల్లవేళలా నారా లోకేష్ పై ఉండాలని ప్రజలను కోరారు



## నిడదవోలులో నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

నిడదవోలు డిసెంబర్ 11 (ప్రభాతవార్త) : నిడదవోలు ఆర్టీసీ డిపో నుండి ప్రజలకు కావలసిన మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు 12వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిఎం రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిడదవోలు ఆర్టీసీ డిపో నుండి నుండి ప్రయాణికులు ప్రజలు వారికి కావలసిన సౌకర్యాలను తెలియజేస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి ఆ సౌకర్యాలను అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



ప్రయాణికులు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మహిళా ఉన్నతికి ఆటో రిక్షా పంపిణీ


పోడూరు, డిసెంబర్ 11, ప్రభాత వార్త : మహిళలు కూడా ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందు ఉంటున్నారని మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు చేరుకువడా శ్రీ రంగనాథరాజు అన్నారు. సోమవారం తూర్పుపాలెం క్యాంప్ కార్యలయం వద్ద సెర్ప్ ఉన్నతి మహిళా శక్తి ద్వారా ఆచంట మండలం కొడమంచిలి గ్రామానికి చెందిన యెల్లమెల్లి బేబీ అనే మహిళకు మంజూరైనా ఆటో రిక్షాను ఏమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – వైస్సార్ క్రాంతి పథం మరియు డి.ఆర్.డీ.ఏ, పశ్చిమ గోదావరి జిల్లా వారి ఆద్వర్యంలో పేద ఎస్సీ/ఎస్టి మహిళలకు ఉన్నతి 10% లబ్ధిదారుడు మిగిలిన 90%వడ్డీ లేని ఋణం ద్వారా బ్యాంకు కు జామచేయాలి. ఈ



పథకం ద్వారా ఈ ఆటో మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఏపి ఎం.సతీష్,ఆచంట మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ తదితరులు పాల్గున్నారు.


## వాసవి ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా మడిపల్లి భాస్కరం ఎన్నిక

నిడదవోలు డిసెంబర్ 11 (ప్రభాతవార్త) : వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా నిడదవోలు కి చెందిన సీనియర్ వాసవి సభ్యులు మడిపల్లి భాస్కరం ఎన్నికైనట్లు నిడదవోలు లో ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐకాన్ 2024 లో ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్ రవిచంద్రన్ ద్వారా పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి ఆశయాలకు అనుగుణంగా వాసవి క్లబ్బుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి వెంకటరమణ ఆలమూరు రాజశేఖర్ పలువురు సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపారు.



## ఇళ్లల్లోకి దూసుకుపోయిన లారీ....

ఉండి. డిసెంబర్11. ప్రభాత వార్త : గణపవరం టు ఉండి రాష్ట్రీయ రహదారిపై మార్కెట్ యార్డ్ సమీపంలో ఆదివారం సాయంత్రం లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇళ్లల్లోనికి దూసుకుపోయింది. లారీ స్పీడుకు రెండు చెట్లు నేలకొరిగాయి. లారీ ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. లారీ ఇళ్లలోనికి పూర్తిగా దూసుకుపోకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో లారీ అదుపుతప్పినట్లు విశ్వాసనీయ సమాచారం బట్టి తెలుస్తుంది.



ఎటువంటి ప్రాణనష్టం జరగపోవటంతో ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు.

## పట్టిసీంకు పోటెత్తిన భక్తులు

ప్రభాతవార్త పోలవరం..11: కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఉదయం న పట్టిసీమ రేవు నుండి పట్టిసీం పుణ్యక్షేత్రం కి లాంచీలో గోదావరి నదిపై ప్రయాణించి రేవుకు చేరుకుంటారు. పట్టిసీం ఆలయంలో వీరభద్రుని దర్శించుకోవడానికి టికెట్ కౌంటర్ల వద్ద 10 దర్శనం, అభిషేకం టికెట్లను ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు. భక్తుడు టికెట్లు తీసుకుని వీరభద్రుడిని దర్శించుకున్న అనంతరం భద్రకాళి అమ్మవారు, భవనారాయణ స్వామిని దర్శించుకుని, ధ్వజస్తంభం వద్ద దీపారాధన చేసుకుంటారు. కార్తీక మాసం కావడంతో పట్టిసీ%శీ% కొండపై భక్తులు భజన కార్యక్రమాలు చేపడుతున్నారు. అనంతరం పట్టిసీమ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు అన్న సభరాధనా కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశామని దేవస్థానం ఈవో సంగమేశ్వర శర్మ తెలుపుతున్నారు

## అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ విష్ణు విద్యార్థిని విజయదుందిభి

భీమవరం డిసెంబర్ 11ప్రభాతవార్త : మలేషియా దేశ రాజధాని జొహర్ బాహరు నగరంలో సోమవారం నుంచి ప్రారంభమైన 'ఏషియా క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ 2023' అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 84 కేజీల సబ్–జూనియర్ విభాగంలో భీమవరం పట్టణానికి చెందిన శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజీ ఫర్ విమెన్ లో కంప్యూటర్ విద్యార్దిని పిల్లి వందన మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈమె 3వ స్థానంతో పాటు స్క్వాట్ లో సిల్వర్ మెడల్, బెంచ్ ప్రెస్ లో బ్రాంజ్ మెడల్, డెడ్ లిఫ్ట్ లో బ్రాంజ్ మెడల్, ఓవర్ ఆల్ చాంపియన్షిప్ లో బ్రాంజ్ మెడల్, మొత్తం 4 మెడల్స్ ను గెలిచింది. ఈవిషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాస రావు, వైస్–ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస రాజు తెలిపారు. విద్యార్థిని వందన వెంకటలక్ష్మి, సాయిబాబా తల్లిదండ్రుల రెండవ పుత్రిక. వీరి మొదటి కుమార్తె కూడా ఇదే కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అంతర్జాతీయ స్థాయిలో దేశం, కళాశాల, తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచిన విద్యార్థినికి కళాశాల యాజమాన్యం, సిబ్బంది, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ విజయం తమందరికి గర్వకారణం అని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఒక వైపు ఇంజినీరింగ్ విద్యలో రాణిస్తూనే, మరో వైపు క్రీడల పట్ల అచంచల ఆశక్తిని కనబరచిన కుమారి పిల్లి వందన విద్యార్థినిలకు స్ఫూర్తిదాయకం అని పలువురు వందన ప్రతిభను కొనియాడారు . ఈ పోటీలు ఈ నెల 18వ తేదీవరకు జరుగుతాయి.



## ఎమ్మెల్యే కప్ సౌత్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు ( పోడూరు ), డిసెంబర్ 11,ప్రభాత వార్త : పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ఎమ్మెల్యే కప్ సౌత్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను చెరుకూరి బుద్ధావతారం రాజు పేరిట నిర్వహించనున్నట్లు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. స్థానిక లజపతిరాయ్ పేట క్షత్రియ సంక్షేమ పరిషత్తు కళ్యాణ మండపంలో ఇటీవల మృతిచెందిన చెరుకూరి బుద్ధావతారం రాజు సంతాప సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే రామానాయుడు తనకు బుద్ధావతారం రాజుతో గల అనుబంధాన్ని చెప్పుకొచ్చారు. క్షత్రియ సంక్షేమ పరిషత్, కాస్మోపాలిటన్ క్లబ్ ల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో కీలకపాత్ర వహించారు అన్నారు. టెన్నిస్ జాతీయ క్రీడాకారునిగా పేరుపొందిన బుద్ధావతారం రాజు నేడు భౌతికంగా లేకపోయినా ఆయన అందరూ హృదయాల్లో చిరస్మరణీయులు అన్నారు. బుద్ధావతారం రాజు అభిమానులు స్నేహితులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, క్షత్రియ సంక్షేమ పరిస్థితి నాయకులు వేగేశ్న రంగరాజు, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, ఆడిటర్ రామరాజు, భూపతి రాజు విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం కౌలు రైతులకే చెల్లించాలి



పెనుమంట్ర, డిసెంబర్–11, ప్రభాతవార్త: మిచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన కౌలు రైతుల పేరు మీదనే పంట నష్టపరిహారం జమా చేయాలని సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పెనుగొండ మండలం చినమల్లం గ్రామంలో మిచాంగు పెనుతుఫాను కు నేలనంటిన వరిచేలను పరిశీలించి నష్టాలను అంచనా వేస్తున్న అధికార బృందాన్ని కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సోమవారం పంట చేలు వద్ద కలసి రైతు భరోసా అధికారి మనోజ్ ను, వీఆర్వో కె.వి సత్యనారాయణలతో మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని కౌలు రైతు పేరున నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు వచ్చిన నష్టాన్ని భూ యజమాని పేరున ప్రభుత్వం నమోదు చేయించడంతో చాలామంది కౌలు రైతులు నష్ట పరిహారం పొందలేకపోతున్నారన్నారు. వారి పేరున రాకపోవడంతో కౌలుదార్లుకు నష్టపరిహారం అందకపోవడంతో నమోదు చేయించుకోవడానికి ఆసక్తి కనబరచడం లేదని అన్నారు. చాలామంది భూ యజమానులు వారి బ్యాంకు ఎకౌంట్లో పడిన నష్ట పరిహారం కానీ, సబ్సిడీలు కానీ కౌలు రైతులకు చెల్లించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల పేరున నష్టాన్ని నమోదు చేసి వారి కష్టాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇంకా 90 శాతం పంటలు చేలల్లోనే ఉండటంతో గ్రామాల్లో దళారీల దందా పెరిగిందని, రైతులు వాతావరణం సరిగా లేని కారణంగా తక్కువ రేటుకు బస్తా రూ.1250 రూపాయల నుండి రూ.1350 రూపాయలకు అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. తక్షణం ప్రభుత్వం చిన్న, సన్నకారు, కౌలు రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బొక్క పద్మారావు, కృష్ణమూర్తి, పిల్లి రాంబాబు, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురైన పంటలను పరిశీలించిన టిడిపి జనసేన బృందం



పెనుమంట్ర, డిసెంబర్–11, ప్రభాతవార్త: ముంపుకు గురైన పంటలను .తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకుల బృందం పరిశీలించింది.సోమవారం పెనుగొండ మండలం వడలి, చిన మల్లం కొడమంచిలి ఆచంట మండలం ఆచంట వేమవరం కరుగోరు మిల్లి గుమ్ములూరు గ్రామాల్లో టీడీపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో తుఫాన్ కారణంగా ముంపునకు గురైన పంట పొలాలను పితాని సత్యనారాయణ, అంగర రామ్మోహన్ రావు, వలవల బాబ్జీ బృందం సోమవారం పరిశీలించింది. కళ్ళాల్లో రైతులను కలసి క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అధికవర్షాల కారణంగా వరి పంటను కోయడానికి కుదరదని, మొలక మొలిచిన వెన్నులను చూపుతూ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మి–చాంగ్ తుఫాను వల్ల పంటలు కోల్పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జమసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## సకాలంలో అర్జీ దారుల సమస్యలను పరిష్కరించండి జె సి. రామ్ సుందర్ రెడ్డి

భీమవరం: డిసెంబర్ 11 ప్రభాతవార్త :ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత



శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి తో పాటు తో పాటు డి ఆర్ ఓ బి. శ్రీమన్నారాయణ రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కానాల సంగీత మాధుర్,జిల్లా వార్డు గ్రామ సచివాలయం అధికారి కె .సి హె చ్ అప్పారావు, పి డి డి ఆర్ డి ఏ వై ఎన్ ఎస్ ప్రసాద్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి డా: ఆర్ సి ఆనంద్ కుమార్, డి.ఎస్.పి బి.శ్రీనాథ్ లు హాజరైన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సమస్య పరిష్కారం కాలేదని తరచు కార్యాలయము చుట్టూ తిరగకుండా చూడాలన్నారు. ఈ రోజు నిర్వహించిన స్పందనలో 227 పిర్యాదులు అందాయి. స్పందన ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు క్రిమినల్ సభ్యులు మేళ్ళం దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## సరోజారెడ్డికి మధుర కవి భూషణ పురస్కారం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి అరుదైన పురస్కారం లభించింది. ఈర్ల సమ్మయ్య రూపొందించిన నూతన తెలుగు లఘు కవితా ప్రక్రియ మధురిమలులో 200లకు పైగా కవితలు రచించినందుకు గాను మేఘన సాహితీ కళావేదిక వారిచే మధుర కవి భూషణ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను సాహితీప్రియులు అభినందించారు.



## పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మిచౌంగ్ తుపానును జాతీయ విపత్తుగా ప్రకటించి భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటి కార్యదర్శి ఎస్కే.గౌస్ మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను వల్ల భారీగా వరి, పత్తి, మిరప, మినుము, పెసర, పొగాకు, అరటి, మొక్కజొన్న, వేలేరుపాడు, కుకునూరు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం, టి.నర్సాపురం తదితర మండలాల్లో పంటలు నష్టపోయిన రైతాంగానికి వరికి ఎకరానికి రూ.40వేలు, పత్తి, మిర్చి, పొగాకు పంటలకు రూ.50వేలు, మొక్కజొన్నకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బీమా వంద శాతం అమలు చేయాలని, గ్రామాన్ని యూనిట్గా తీసుకొని ప్రతీ రైతుకు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అఖిల



భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పనులు లేక ఖాళీగా ఉన్న వారికి పనులు చూపించాలని, వారికి జీవన భృతికి రూ.10వేలు తక్షణ సహాయం చేయాలని కోరారు. అనంతరం ఆర్డీవోకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. సీపీఐ(ఎంఎల్) నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారం అందుకున్న శేషరంగ ప్రసాద్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జాతీయ సేవా సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన జాతీయ సాంస్కృతిక సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం–2023 శ్రీమద్ది ఆంజనేయస్వామివారి దేవస్థానం స్థానాచార్యులు వేదాంతం వెంకటశేష రంగప్రసాద్ తెలుగు వెలుగు విశిష్ట కళాప్రపూర్ణ జాతీయ పురస్కారం అందుకున్నారు. జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాల్లో అందించిన విశిష్టమైన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. విశ్వకళా విరాట్ డాక్టర్ వంగాల శాంతికృష్ణ ఆచార్య, విశ్రాంత ఐఏఎస్ అధికారి మానేపల్లి సుబ్రహ్మణ్యం, సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకాతిరుమలరావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందు సాంబశివరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రంగప్రసాద్ను మద్ది దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అభినందించారు.



## ఏలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తన పూర్తి సహకారం అందిస్తా : బిజెపి జిఎస్ గారపాటి

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. తపన ఫౌండేషన్ సహకారంతో ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రెండు లక్షల 70 వేల రూపాయలతో ప్రత్యేకంగా తయారు చేసిన 30 ఇనుప బల్లలను చౌదరి, రేణుక దంపతులు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ గుత్తా గిరిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో గారపాటి చౌదరి మాట్లాడుతూ తాను చిన్నతనంలో తెలుగు మీడియంలోనే చదువుకొని కష్టపడి ఉన్నత స్థితికి చేరానని, సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతోనే 2008లో తపన ఫౌండేషన్ పెట్టి వివిధ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతోందని అన్నారు. ప్రతి ఒక్కరు సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరైన సౌకర్యాలు లేవని విషయం తెలిసి చాలా ఆవేదన చెందానని అందుకే కళాశాల ప్రిన్సిపాల్ తన దృష్టికి తెచ్చిన వెంటనే తమ వంతుగా విద్యార్థులకు క్లాస్ రూమ్ లో సౌకర్యం వంతంగా ఉ ండేవిధంగా ప్రత్యేకంగా తయారు చేయించిన 30 ఇనుప బల్లలను ఇవ్వటం జరిగిందని గారపాటి చౌదరి అన్నారు. కళాశాలలో కనీసం ఒక కంప్యూటర్ కూడా లేదని విద్యార్థులు గారపాటి చౌదరి దృష్టికి తేవడంతో ఆయన స్పందించి త్వరలోనే కళాశాలలో విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్స్ ను కూడా సమకూర్చే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిడిసి చైర్మన్ రఘు బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ 3 వేల మైలు రాయి దాటినందుకు టీడీపీ వేడుకలు

అత్తిలి–డిసెంబర్11( ప్రభాతవార్త ):యువనాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యువగళం పాదయాత్రకు సంఘీభావంగా తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నరేంద్ర సెంటర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ 219 రోజుల క్రితం కుప్పంలో మొదలైన పాదయాత్ర 3000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కోసి వేడుకలు చేసుకున్నామని అన్నారు . తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏ విధంగా అభివృద్ధి చేస్తారన్నది నారా లోకేష్ పాదయాత్రలో దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. పాదయాత్రను అడ్డుకోవడానికి ఈ ప్రభుత్వం ఎన్నో దుర్మార్గపు చర్యలు తీసుకుందని అన్నారు . వైసీపీ ప్రభుత్వం వైసీపీ నాయకులు ఎన్ని విధాలుగా పాదయాత్రను అడ్డుకోవాలని చూసినా పాదయాత్ర సంపూర్ణం చేసి తీరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు డాక్టర్ దాసరి శ్యామ్



చంద్ర శేఖ , పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు,ఇరగవరం మండల ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురాసాహెబ్, నియోజకవర్గంతెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, చదలవాడ నాని,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, మట్టా వెంకట్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ జహంగీర్ భాష పాల్గొన్నారు.

## నాదెండ్ల అరెస్టు అమానుషం అప్రజాస్వామ్యం - జనసేన నాయకర్

ప్రభాతవార్త నరసాపురం : జనసేన పార్టీ పీఏసీ ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును ఖండిస్తూ నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడడానికి వచ్చిన నాయకుడిని అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదు అని అన్నారు. పోలీసు వ్యవస్థను అధికార దుర్వినియోగానికి ఉపయోగించడం సరైన పద్ధతి కాదు అని మండి పడ్డారు. మీకు నిజంగా ప్రజల మీద ప్రేమ ఉంటే మొన్న విచౌంగ్ తుఫాన్ బాధితులకు అండగా నిలబడే విధంగా చర్యలు తీసుకోవాలి అని తెలియజేశారు. ప్రజలు ప్రతీదీ గమనిస్తున్నారు అని హెచ్చరించారు. రోడ్డు సమస్యపై మాట్లాడితే జైల్లో పెడతారా అని నిలదీశారు.రాబోయే రోజుల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం వస్తుంది అని మీరు చేసే అక్రమ కార్యకలాపాలకు తగు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని



హెచ్చరించారు. మనోహర్ ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, తోట నాని, యాదంరెడ్డి సుబ్బారావు, పోలిశెట్టి నళిని, ఇంటి మురళి, నల్లి రాజేష్ ,గ్రంధి నాని, మాట్ల సూర్య, కుసుమ కిరణ్ మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## లింగపాలెం మండల సర్వసభ్య సమావేశం

లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 11: మండలంలోని సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశం మందిరంలో ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు మిచాంగు తుఫాను వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పాడైపోయాయని ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఏఈ సుందరరావు మాట్లాడుతూ సుమారు పది కిలోమీటర్ల మేర రోడ్లు పాడైపోయినట్లు గుర్తించామని కనీసం మరమ్మతులకు కూడా నిధులు లేవు అని తెలియజేశారు. మైనర్ రిపేర్లకు అంచనాలు రూపొందించి సాంకేతిక మంజూరుకు ప్రభుత్వానికి నివేదించడం జరిగింది అని సంబంధిత నిధులు విడుదల కాగానే తక్షణ మరమ్మతులు పూర్తి చేస్తామని ఆర్ అండ్ బి ఏఈ తెలిపారు. గోకవరం ఎంపీటీసీ శివాజీ మాట్లాడుతూ వరి, పొగాకు, ప్రత్తి, వేరుశనగ పంటలు మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అగ్రికల్చర్ ఏవో మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా ఒక హెక్టారుకు 17 వేల రూపాయలు వరి పంటకు అందించడం జరుగుతుందని తెలిపారు. నష్టపోయిన రైతులకు పంట పొలాలను పూర్తి సర్వే చేసిన అనంతరం పంట నష్టం గుర్తించడం జరుగుతుందని, సుమారు 14 వందల ఎకరాలు పంట నష్టం ప్రాథమికంగా గుర్తించామని ఇంకా 18వ తేదీ లోపు గ్రామ సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్లు పంట నష్టాలు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్ ఏఈ జగన్నాథం మాట్లాడుతూ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,ఆరోగ్య కేంద్రాలు త్వరితగతిన ఈనెల 15వ తేదీలోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమావేశానికి సర్వసభ్య సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు సమావేశానికి అధికారులు దుమ్మా కొట్టడం గమనార్హం . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టా సురేష్, తహసీల్దార్ మురళీ కృష్ణ, అగ్రికల్చర్ ఏఓ కోటగిరి మురళీకృష్ణ, పి ఆర్ ఏఈ జగన్నాథం, ఈవోపీఆర్డీ రత్న కుమార్ మండలంలోని సర్పంచులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన పూల టీలు



రంగు రంగుల చూడచక్కని పూలు కనువిందు చేయడంతోపాటు మనసునూ ఆనందంతో నింపేస్తాయి. అంతేకాదు వాటితో తయారుచేసే వివిధ రకాల టీలు చక్కని ఆరోగ్యాన్నీ అందిస్తాయి. మరెందుకాలస్యం మనమూ ప్రయత్నిద్దామా..

**గులాబీ టీ..** కావాల్సినవి : ఎండిన గులాబీలు-మూడు, గులాబీనీరు-టీస్పూన్, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు, నిమ్మరసం- అర టీస్పూన్, నీళ్లు-లీటర్, గ్రీన్‌టీబ్యాగ్‌లు రెండు.

**తయారీ:** పావు లీటరు నీటిని బాగా మరిగించి గులాబీరేకలు, నిమ్మరసం వేయాలి. దీన్ని స్టవ్ మీద నుంచి దించి ఎనిమిది నుంచి పది గంటలపాటు పక్కన పెట్టేయాలి. ఇలా చేయడం వల్ల గులాబీరేకలు పూర్తిగా నానిపోతాయి. తర్వాత వాటిని వడకట్టేయాలి. దీంట్లో టీ బ్యాగులు వేసి మరిగించాలి. ఐదు నిమిషాల తర్వాత వాటిని తీసి తేనె, గులాబీనీరు వేసి బాగా కలపాలి. పాలతో కూడా దీన్ని తయారు చేయొచ్చు.

**దీంట్లో** ఎక్కువగా ఉండే విటమిన్-సి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ దగ్గూ, జలుబు బారినపడకుండా చేస్తుంది. ఇన్‌ఫెక్షన్లతో పోరాడుతుంది.



**శంఖుపుష్పాలతో....** కావాల్సినవి : శంఖుపుష్పాల రేకలు- అర కప్పు, తేనె-టేబుల్ స్పూన్, నిమ్మచెక్క-ఒకటి, నీళ్లు-రెండు కప్పులు.

**తయారీ :** నీళ్లను మరిగించి అందులో శంఖుపుష్పాల రేకలను వేయాలి. తక్కువమంట మీద కాసేపు మరిగిస్తే రంగు దిగుతుంది. ఈ నీళ్లలో తేనె కలిపితే తేనీరు సిద్ధం అవుతుంది. తర్వాత నిమ్మరసం పిండుకుని వేడిగా తాగేయాలి. అలాగే కొబ్బరినీళ్ల, ఐస్‌క్యూబ్స్ వేసి దీన్ని చల్లగానూ తయారుచేసుకుని తాగొచ్చు. ఆందోళన, ఒత్తిడిని నియంత్రించి మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. శక్తిస్థాయులను పెంచుతుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది.



**గోంగూరపూలతో...**

కావాల్సినవి : ఎండిన గోంగూరపూలు-ఆరు, నీళ్లు-రెండు కప్పులు, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు.

**తయారీ :** నీళ్లను బాగా మరిగించి దాంట్లో గోంగూరపూల రేకలను వేయాలి. స్టవ్ ఆపేసి గిన్నె మీద మూతపెట్టి ఐదు నిమిషాలపాటు అలాగే వదిలేయాలి. అప్పుడు పూలలోని సారమంతా నీళ్లలోకి దిగుతుంది. చివరగా తేనె కలిపితే సరిపోతుంది. వీటిలో విటమిన్-ఎ, సి, ఇనుము, జింక్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలోని పోషకాలు అంతర్గత వాపులను నియంత్రిస్తాయి. ఇవే కాక నీలంపూలతో నీలం టీ తయారుచేస్తారు. ❑



# ఒంటరి పెద్దల జీవితాల్లో వెలుగులు..



ఓ టీనేజీ పిల్లాడు డబ్బుల కోసం తెలియని వ్యక్తిని అత్యంత కిరాతకంగా చంపడమే కాదు.. ఆపై మృతదేశం ముందు డ్యాన్స్ చేస్తూ పైశాచికంగా ప్రవర్తించాడు. ఢిల్లీలోనే కాదు.. చిన్న కారణాలకే తోటివారిపై దాడికి దిగుతున్న ఉదంతాలను చూస్తున్నాం. ఈ టీనేజింగ్‌లు, వేధింపులు సరేసరి. ఇలాంటివారికి సరైన దిశను చూపిస్తున్నారు. మాకేమీ చేతకాదంటూ నిరాశలోకి కుంగిపోతున్న మహిళలు.. ఒంటరితనంతో బాధపడే పెద్దల జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నారు. చిన్మయి తమ్మారెడ్డి. అందుకే సామన్యాలే కాదు.. సెలబ్రిటిలూ తనను ఆశ్రయిస్తున్నారు.

సమస్యను చూసి బాధపడుతూ కూర్చోను. దాని పరిష్కారం కోసం వెతుకుతూ నన్ను నేను ఆనందంగా ఉంచుకుంటా. చిన్నప్పటి నుంచీ ఇదే తత్వం. చుట్టూ ఉన్నవాళ్లు బాధపడుతున్నా తట్టుకోలేను. స్కూల్లో ఉన్నప్పుడు స్నేహతురాళ్లతో కలిసి మురికివాడలకు వెళ్లి పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతలపై అవగాహన కల్పించేవాళ్లం. ఇలా చేయమని నాకెవరూ చెప్పలేదు. ఇదంతా నాన్న ప్రభావం. నాన్న బాలగంగాధర్ నిజామాబాద్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో పనిచేసేవారు. ఎవరికి సాయం కావాలన్నా కాదనకుండా చేసేవారు. అమ్మ రాణి. స్వస్థలం కృష్ణాజిల్లా అయినా నేను పుట్టి పెరిగింది రుద్రూర్‌లో.

**దారి మార్చుకుని...** నాకు ఫ్యాషన్ డిజైనింగ్ చేయాని ఉండేది. కానీ ఎదుటివారి ఆనందం మరింత సంతృప్తినివ్వడం గమనించి దారి మార్చుకున్నా. బిఏ సైకాలజీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, లైఫ్ కోచ్ కోర్సులు చేశా. అమెరికా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్‌నీ అందుకున్నా. కౌన్సెలింగ్ సైకాజలిస్ట్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డా. 13 ఏళ్ల ఆపై వయసు వారికి కౌన్సెలింగ్ చేస్తా. అమ్మాయిల్ని ఏడిపించడం, దాడి, వెంటపడటం చేసిన టీనేజర్లకు షీటీమ్ 'భరోసా'తో కలిసికౌన్సెలింగ్ ఇచ్చా. వీళ్లలో సానుకూలత నింపి, తిరిగి ఆ మార్గంలోకి వెళ్లకుండా చూశా. నిజానికి వీళ్ల సమయం గడపకపోవడం, మొబైల్లిచ్చి ఊరుకోవడం, బలవంతంగా తమ ఇష్టాలను రుద్దడం.. చేస్తుంటారు. తీరా వాళ్ల కోరుకున్నట్లుగా సాధించలేకపోతే తిడుతుంటారు. దీంతో ఆ పిల్లల్లోఆత్మవిశ్వాసం దెబ్బతిని దేనికీ పనికిరామన్న స్థితిలోకి వెళ్లిపోతారు. ఫలితమే తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం వగైరా. నేను లైఫ్‌కోచ్, మోటివేషనల్ స్పీకర్‌ని కూడా, యువత ఈ స్థితి వరకూ రాకుండా చేయాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు వెళ్లి వారితో ఈ చర్యల వల్ల కలిగే నష్టాలు చెప్పడమే కాదు ప్రేరణనీ నింపుతున్నా స్పెషల్ ఒలింపిక్ భారత్‌తో కలిసి మానసిక సమస్యలున్న పిల్లల కోసం పనిచేస్తున్నా. ఇవేకాదు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, టీచర్లు ప్రొఫెసర్లకు మోటివేషనల్ స్పీచ్‌లిస్తుంటా. పదిహేను వేలమంది పోలీసులతోనూ కలిసి పనిచేస్తున్నా.

**పెద్దవాళ్లయినా ...** ఇల్లు, పిల్లల కోసం కెరియర్‌ని పక్కన పెట్టేస్తారు. వాళ్లే లోకంగా బతికేస్తారు. తీరా చదువు కోసమని వాళ్లు దూరప్రాంతాలకు వెళ్లగానే 'నా అస్తిత్వమేం'టన్న సందిగ్ధంలోకి వెళ్లిపోతారు. ఎంతో అనుభవమున్న పెద్దవాళ్లూ పలకరించేవారు లేక కుంగిపోతుంటారు. వీళ్లకోసం 'రీ డిస్కవరీ, రీఇన్వెంట్' సెషన్లు నిర్వహిస్తుంటా. ఇప్పటివరకూ వేలమందికి కౌన్సెలింగ్ ఇచ్చా. అయితే వాళ్ల ఇబ్బందిని దగ్గరుండి చూస్తా కదా.. నా కారణంగా వాళ్ల జీవితాల్లో మార్పు రావడం చూస్తే చాలా సంతృప్తి. అందుకే పెళ్లి కూడ చేసుకోలేదు. నేనెప్పుడూ సలహాలు ఆలోచించి పెట్టుకోను. వాళ్లతో మాట్లాడి, సమస్య తెలుసుకున్నాక.. దానినుంచి బయటపడటానికి నాకు తోచిన, సులువైన మార్గాన్నే సూచిస్తా. కాబట్టే ఇంతమందితో కలిసి పనిచేసే అవకాశమొచ్చింది. సెలబ్రిటీలకూ కౌన్సెలింగ్ ఇస్తున్నా. హిందీ నటి మనీషా కోయిరాలా తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. క్యాన్సర్ బారిన పడ్డాక తెలిసిన వారి ద్వారా నన్ను సంప్రదించారు. ఆవిడకు పదేళ్లుగా కౌన్సెలర్‌గా ఉన్నా. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ ఎన్నో. ఆడవాళ్లు బలహీనుత అనుకుంటారు. ఒక బిడ్డని భూమిమీదకు తీసుకురావడానికి ఎంత నొప్పిని భరిస్తారు? దానిముందు ఏ సమస్య అయినా చిన్నదే. పోల్చుకోవడం, నెగెటివ్ ఆలోచనలు పక్కన పెట్టి మీకోసం మీరు ఆలోచించడం, నచ్చింది చేయడం ప్రారంభించండి. అప్పుడే ఆనందంగా సాగగలరు. ❑

# టిఫిన్ మానేస్తే ..

కొంత మంది అమ్మాయి లు బరువు తగ్గాల నుకొని అల్పాహారాన్ని మానివేస్తారు. తగ్గలేరు సరికదా నీరసం, నిస్సత్తువ తోడవుతాయి. జుట్టు రాలడం మొదలైంది. ఉదయం ఆరోగ్య పరంగా పలు ప్రయోజనాలను అందించే అల్పాహారాన్ని మానేయడం సరైనది కాదంటున్నారు నిపుణులు.


**జీవక్రియలు.** శరీరానికి దాదాపు 12 గంటల విరామం తర్వాత అందించే అల్పాహారం జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఈ విరామాన్ని పెంచినా లేదా పూర్తి దాటవేసినా కూడా జీవక్రియల వేగం క్రమేపీ మందగిస్తుంది. కెలోరీలను ఖర్చు చేసే శక్తిని నెమ్మదిగా శరీరం కోల్పోతుంది. దాంతో కొవ్వు పెరుగుతుంది. అల్పాహారాన్ని తీసుకోనివారిలో కన్నా తీసుకున్నవారిలో జీవక్రియల వేగం అధికంగా ఉన్నట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. శరీరంలోని చక్కెర స్థాయులను అల్పాహారం సమన్వయం చేస్తుంది. లేదంటే మైగ్రేన్ సమస్య, రక్తపోటు వంటివి వచ్చే ప్రమాదమూ ఉంది.



**శిరోజాలపై..** పలు రకాల అనారోగ్యాలకు కారణమయ్యే అల్పాహారం దాటవేత కురులనూ ప్రభావితం చేస్తుంది. ప్రొటీన్ల శాతం తగ్గడంతో శరీరంలోని కెరొటిన్ స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో శిరోజాల పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో జుట్టు రాలుతుంది. ఒత్తైన జుట్టు కావాలంటే ప్రొటీన్లను ఉదయం ఆహారంలో అధిక మొత్తంలో తీసుకోవడం తప్పని సరి. అల్పాహారం తీసుకోకపోవడంతో కొవ్వు స్థాయులు పెరిగి అధికబరువు సమస్య దరిచేరుతుంది. లండన్ క్యాన్సర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ప్రకటించిన నివేదిక ప్రకారం. ఈ సమస్య క్యాన్సర్‌కు కారణమవచ్చు. అలాకాకుండా ఉండాలంటే పోషకవిలువలున్న అల్పాహారాన్ని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ❑

# మీది జిడ్డు చర్మమా ?

జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసు కోవచ్చంటున్నారు నిపుణులు.



- పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక గడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.
- తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా పూసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.
- ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐష్‌క్యూబ్‌లతో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.
- గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోఎవాల. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన కేన్సర్‌గా పనిచేస్తుంది. గడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.
- సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడతే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్ల ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.
- నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ❑

# అలకలు మంచికేనట..

దంపతుల మధ్యచిన్నా, పెద్దా గొడవలు చాలానే వస్తుంటాయి. అందుకు పెద్ద పెద్ద కారణాలే అక్కర్లేదు. అవి ఎప్పుడైనా, ఎందువల్లైనా రావొచ్చు. అయితే, వాటి వల్ల మీ భాగస్వామి గురించి తెలియని కొత్త విషయాలను మీరు తెలుసుకోవచ్చు. తిరిగి వాటిని పునరావృత్తం కాకుండా చూసుకుని మీ బంధాన్ని బలపరుచుకోవచ్చు.



❖ తగాదా జరిగిన ప్రతిసారీ కొంతమంది విడిపోవానలుకుంటారు. కానీ, ఒక్కోసారి ఈ గొడవల వల్ల ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ బయట పడుతుంది. అది మరింతగా పెరుగుతుంది. నిజానికి బాధని గుండెల్లో పెట్టుకుని ఒంటరిగా కుమిలిపోయే కంటే.. దాన్ని వెళ్లగక్కేస్తే ఆ సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది. దాంతో ఇరువురి మధ్య మరింత నమ్మకం ఏర్పడుతుంది.

❖ గొడవల వల్ల లాభాలున్నాయి కదాని ప్రతిసారీ కయ్యానికి కాలు దువ్వకూడదండోయ్! తగాదాలనేవి అనుకోకుండా వచ్చినప్పుడు వాటిని వీలైనంత సామరస్యంగా పరిష్కరించుకోవాడానికే ప్రయత్నించాలి. అప్పుడు మాత్రమే దాంపత్య జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. వీలైనంత వరకు గొడవలకి వివాహ బంధంలో చోటు ఇవ్వకూడదు. అప్పుడు మాత్రమే భార్యభర్త అనుబంధం సాఫల్యం అవుతుంది. ❑

# చిన్న బొజ్జలో ఇబ్బందా ?

చంటి పిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగు పెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.



❖ వర్కౌట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంన్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.

❖ వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.

❖ బుజ్జి పొట్టపై కొబ్బరి నూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయాను గుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధాకాన్ని తగ్గిస్తాయి. ❑

## చెలి చిట్కా

పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తే వారం తాజాగా ఉంటాయి.



# తలకిందుల స్వర్గం

ఇక్ష్వాకు రాజు త్రిశంకుడు బొందితో స్వర్గానికి వెళ్లాలనుకున్నాడు. కులగురువు వశిష్ఠుడు అది అసాధ్యమన్నాడు. త్రిశంకువు ఆయనపుత్రులను అదే అడిగాడు. తండ్రి కాదన్న పని తాము చేస్తే ఆయన్ను అవమానించడమే నన్నారు వశిష్ఠుని వందమంది పుత్రులు. 'మరెవ్వరి సాయంతోనైనా అనుకున్నది సాధిస్తాను' అన్నాడు రాజు. గురుధిక్కారానికి శపించి రూపం మార్చారు గురుపుత్రులు. బ్రహ్మర్షి అయ్యేందుకు తీవ్ర తపస్సు చేస్తున్న విశ్వామిత్రుణ్ణి శరణువేడాడు త్రిశంకువు. విశ్వామిత్రుడు 'మజ్ఞం చేసి స్వర్గానికి పంపుతాను కానీ, నీ రూపాన్ని మాత్రం మార్చలేను' అన్నాడు. యజ్ఞానికి మునులందరినీ పిలుచుకుని రమ్మని తన కుమారులకు పుర మాయించాడు. విశ్వామిత్రునికి భయపడి అంతా వచ్చారు. కానీ వశిష్ఠుని పుత్రులు రాకపోగా హేళన చేశారు. అది విని విశ్వామిత్రుడు శపించాడు. హావిర్భాగాలను తీసుకోవడానికి దేవతలు నిరాకరించగా విశ్వామిత్రుడికి కోపం హెచ్చింది. తన తపశ్శక్తితో కొంత నష్టం కాగా మిగిలిన మహిమతో రాజును సశరీరంగా స్వర్గానికి వెళ్లమన్నాడు. గురుపుత్రుల శాపం పొందిన నీకు స్వర్గంలో ప్రవేశించే అర్హత లేదు. కనుక తలకిందులుగా వేళ్లాడు' అన్నాడు ఇంద్రుడు. అలా కిందికి పడుతున్న త్రిశంకువు రక్షించమంటూ విశ్వా మిత్రుణ్ణి ప్రార్థించాడు. ఆయన రాజుని ఆకాశం మధ్యలోనే నిలిపి, దక్షిణ దిక్కున సప్తర్షులను, కొన్ని నక్షత్రాలను సృష్టించి, దేవతలను కూడా సృష్టించబోయాడు. కానీ మునులూ దేవతలూ వారించారు. 'ఈ రాజుని స్వర్గంలో నిలబెడతానని మాటిచ్చాను. అందుకోసం నేను సృష్టించిన ఈ స్వర్గాన్ని శాశ్వతంగా ఉండనీయండి' అన్నాడు. అందుకు సమ్మతించిన దేవతలు త్రిశంకువును అక్కడే స్వర్గసుఖాలను అనుభవించమన్నారు. అందరూ సంతోషించారు. ❑



ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

# నేటినుంచి టి20ల్లో స్టాప్ క్లాక్ రూల్!



**న్యూఢిల్లీ:** పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఉన్న ఆదరణను కాపాడుతూనే ఈఫార్మాట్లలో వేగం పెంచే దిశగా అడుగులు వేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈనెల 12నుంచి పొట్టిఫారానమట్‌లో కొత్త నిబంధన అమలుకు తెచినచంది. విండీస్ ఇంగ్లండ్ జట్లమధ్య ప్రారంభం అయ్యే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి ఐసిసి స్టాప్‌క్లాక్ అనే నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ప్రయోగాత్మకంగా అమలులో ఉంటుందని ఐసిసి ఇటీవల వెల్లడించింది. స్టాప్ క్లాక్‌రూల్ పురుషుల వన్డే, టి20 ఫార్మాట్లలో అమలులో ఉంటుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య అధిక సమయం వృధా అవుతుందని భావిస్తున్న ఐసిసి ఈ ఫారానమట్లలో మరింత వేగం పెంచేందుకు ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకన్లసమయాన్ని మాత్రమే గ్యాప్‌టైమ్‌గా ఫిక్స్ చేసింది. బౌలింగ్ జట్టు ఈసమయంలోపే మరుసటి ఓవర్‌వేసేందుకు బౌలర్‌ను దించాల్సి ఉంటుంది. రెండుసార్లు ఈనిర్దిష్ట వ్యవధి దాటితే మూడోసారికి బౌలింగ్ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. ఈ పరుగులు బానయటింగ్ టీమ్ స్కోరుకు చేరతాయి. ఫీల్డ్ అంపైర్లు స్టాప్ క్లాక్‌తో ఈ సమయాన్ని నిర్ధారిస్తారు. నవంబరు 21న అహనమదాబాద్‌లోజరిగిన బోరునడ సమావేశంలో స్లాప్ క్లాక్ నిబంధన అమలుపై ఐసిసి నిర్ణయం తీసుకుంది.

# అండర్19 ప్రపంచకప్ షెడ్యూలు విడుదలచేసిన ఐసిసి



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జనవరి 19నుంచి ఫిబ్రవరి 11వరకూ జరిగే అండర్19 క్రికెట్ ప్రపంచకప్ 2024 షెడ్యూలును ఐసిసివిడుదలచేసింది. ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫొటీన్ వేదికగా జరిగే ఈమ్యాచ్‌లో యంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, అమెరికా జట్లతో తమ తొలి రౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. జనవరి 19న జరిగే టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు తలపడతాయి. 16 జట్లు నాలుగుగ్రూపులుగా విభజించిన ఈటోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు ఉండగా గ్రూప్‌బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్,స్కాట్లాండ్ జట్లు, గ్రూప్‌సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, నమీబియా జట్లు గ్రూప్‌డీలో ఆఫ్ఘనిస్తాన్,పాకిస్థాన్,న్యూజిలాండ్,నేపాల్ జట్లు పోటీపడనున్నాయి. తొలుత ఈటోర్నీని శ్రీలంకలో నిర్వహించాలని ఐసిసి భావించింది.అయితే ఆదేశ క్రికెట్‌బోర్డులో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఐసిసి వేదికను దక్షిణాఫ్రికాకు మార్చింది.

# విరుష్క బంధానికి ఆరేళ్లు!



**ముంబయి:** విరాట్‌కోహ్లీ అనుష్కశర్మ అంటే ప్రపంచక్రికెట్‌లో పరిచయం అక్కర్లేని జంట. ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయి నేటికి ఆరేళ్లు పూర్తయ్యాయి. ఇద్దరిప్రేమకు ప్రతిరూపంగా 2021 జనవరి 11న వీరికి వామికా కుమార్తె జన్మించింది. 2013లో ఒక షాంపూయాడ్‌లో మొదటిసారికలుసుకున్నారు. అప్పటినుంచి మంచి మిత్రులుగా కొనసాగారు. తర్వాత వీరిద్దరి మైత్రి ప్రేమగా మారింది. కొన్నినెలలపాటు ఈ ప్రేమజంట విహరించింది. చివరకు ఇరుకుటుంబాలను ఒప్పించి పెద్దల ఆశీర్వాదంతో 2017 డిసెంబరు 11న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో వివాహ బంధంలోకి ప్రవేశించారు. నేటితో ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జంటకు సంబంధించిన ఫోటోలు విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరిఫ్యాన్స్‌తోపాటు కోహ్లీ దంపతులకు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ఇపుడు విరుష్క జంటపేరు నెట్టింట్లో జోరుగాట్రెండింగ్‌లో ఉంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకూడా విరుష్క దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ట్రావిస్ హెడ్

**దుబాయి:** వనేనడప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ నవంబరు నెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికయానయరు. భారత పేసర్ మహ్మద్‌షమీ ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లు కూడా ఈ అవార్డురేసులో ఉండగా చివరకు హెడ్ విజేతగా నిలిచాడు. 2023 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఛాంపియన్‌గా నిలవడంలో ట్రావిస్ కీలక పాత్రపోషించాడు. చేతికి వేలి గాయం కారణంగా టోర్నీలో మొదటి సగం మానయచ్‌లకు దూరంగా ఉన్నా తర్వాత జట్టులో కీలకంగా మారాడు. ముఖనయంగా సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా ఆడాడు. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 62 పరుగులుచేసి ఆతడు తుదిపోరులో కూడా సత్తా చాటాడు. భారత్ ఇన్నింగ్స్‌లో కీలకమైన రోహిత్‌శర్మ క్యాచ్‌ను అందుకున్నాడు. 241 పరుగుల లక్ష్యఛేదనలో 47/3 స్కోరుతో కష్టాల్లో పడిన ఆసీస్‌ను ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులుచేసి ఆదుకున్నాడు. దీనితో ఏడు ఓవర్లుమిగిలి ఉండగానే ఆస్ట్రేలియా విజయం సాధించింది. మహిళల క్రికెట్‌లో బంగ్లాదేశ్ యువ స్పిన్ సంచలనం నహిదా అక్టర్ నవంబరునెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును గెలుచుకున్న మొట్టమొదటి బంగ్లాదేశ్ మహిళాక్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. బంగ్లా టాప్ ఆర్డర్ బ్యాటర్ ఫర్గానా పాక్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్‌ను వెనక్కినెట్టి, నహీదా ఈఅవార్డును సాధించింది.



# భారత్‌తో ఐదు టెస్ట్‌మ్యాచ్‌లకు ఇంగ్లండ్ జట్టు రెడీ




**ముంబయి:** భారత్‌లో వచ్చే ఏడాది జనవరి 25నుంచి మార్చి 11 వరకూ జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం 16 మంది సభ్యుల జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టుకు సారథిగా బెన్‌స్టోక్స్‌ను ఎంపికచేసిన ఈసిబీ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. పేస్‌బౌలర్ గస్ అట్కిన్సన్, ఆఫ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌బషీర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. గాయం కారణంగా గత కొంతకాలంగాజట్టుకు దూరంగా ఉన్న జాక్ లీచ్ భారత్‌తో సిరీస్‌తో టెస్ట్‌క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వఉన్నాడు. ఈ సిరీస్‌కోసం భారత జట్టునుప్రకటించాల్సి ఉంది. జట్టుపరంగా బెన్‌స్టోక్స్, రెహాన్ అహ్మద్, జేమ్స్ ఆండర్సన్,గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోబయ్ బషీర్, హ్యారీబ్రూక్, జాక్ నరకాలే,బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒల్లీపోప్,ఓలీ రాబిన్సన్, జోరూట్, మార్క్‌వుడ్‌లు ఎంపికయానయరు. తొలిటెస్టు జనవరి 25నుంచి 29వరకూ హైదరాబాద్‌లోను, రెండో టెస్ట్ ఫినరబవరి 2నుంచి ఆరువరకూ విశాఖలోను, మూడవ టెస్టు ఫిబ్రవరి 15నుంచి 19వరకూ రాజ్‌కోట్‌లోనూ నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 23నుంచి 27వరకూ రాంచీలోను, ఐదో టెస్ట్ మార్చి 7-11వరకూ ధర్మశాలలోను జరుగుతాయి.

# సెలెక్టర్ కావడంకోసం అన్నిఫార్మాట్లకు గుడ్‌బై



**కరాచి:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్‌క్రికెట్ జట్టు దారుణంగా పేలవ ప్రదర్శన ఇచినచంది. లీగ్‌స్టేజ్‌కే పరిమితం కావడంతో పాక్‌క్రికెట్ బోర్డు ప్రక్షాళనకు దిగింది. బాబర్ ఆజమ్ తన కెప్టెన్సీకి రాజీనామాచేసాడు. సెలక్షన్ కమిటీనికూడా పిసిబి మార్చేసింది. అయితే సెలక్షన్ కమిటీలోకి సభ్యుల ఎంపికపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఫిక్సింగ్ ఆరోపణలతో శిక్ష అనుభవించిన మాజీ కెప్టెన్ సల్మాన్‌భట్‌ను తీసుకోవడం మాజీలకు నచ్చలేదు. తాజాగా ఒక ఆటగాడు సెలక్షన్ కమిటీలోకి వచ్చేందుకు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 38 ఏళ్ల అసద్ షాఫిక్ అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దీనితో ఆతడిని సెలక్టర్‌గా నియమించేందుకు పిసిబికి సులువయింది. మైదానంలోకి రావాలన్న ఆసక్తి తగ్గుతున్నదని, అంతర్జాతీయ క్రికెట్‌కు ఫిట్‌నెస్ కూడా ఉండాలి. దీనితో వీడ్కోలు పలకాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపాడు. జాతీయ జట్టు సెలక్టర్‌గా బాధ్యతలుచేపడుతుండటం ఆనందంగా ఉందని, కఠినమైన సవాళ్లను ఎదుర్కోనాల్సి వస్తున్నదని, వాటన్నింటికీ సిద్ధంగా ఉంటానని అసద్ చెప్పాడు. జట్టునుంచి 2020లో తప్పించిన తర్వాత దేశవాళీ క్రికెట్‌లో ఆడటం ఆపలేదు. జట్టులో అవకాశం వస్తుందన్న ఆశతో ఉన్నానని అన్నాడు. ఇప్పటికే నా వయసు 38 ఏళ్లని క్రికెట్‌నుంచి పక్కకు వైదొలగాలని ఇతరులనుంచి చెప్పించుకోవడంకంటే ఆనిర్ణయమే బెటర్ అనిపించింది. 2010లో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం పాక్‌క్రికెట్‌కు క్లిష్టమైన రోజులని అన్నాడు. మిస్బా నాయకత్వంలో పాక్‌క్రికెట్‌కు క్లీన్ ఇమేజ్ దక్కిందని గర్వంగా చెపుతానని అన్నాడు. అసద్ పాక్ తరపున 77 టెస్టులు, 60 వన్డేలు, 10 టి20లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి ఆరువేలకుపైగా పరుగులు సాధించాడు.

# ఆపిల్‌కు మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై!




**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్ నుంచి మరో కీలక ఎగ్జిక్యూటివ్ వైదొలగనున్నట్లు తెలిసింది. ఐఫోన్, ఆపిల్ వాచ్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన టాంగ్ టాన్, కంపెనీ నుంచి నిష్క్రమించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి ఆయన అందుబాటులో ఉండక పోవచ్చునని విశ్వసనీయ వర్గాలను ఉలంకిస్తూ నివేదిక వెలువడింది. టాంగ్ టాన్ నిష్క్రమణ ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఆయన ప్రొడక్ట్ డిజైన్ విభాగానికి ఉపాధ్యక్షుడి హోదాలో పనిచేస్తున్నారు. ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల్లో ఐఫోన్, ఆపిల్ వాచ్‌లదే కీలక వాటా. కంపెనీ ఆదాయంలో దాదాపు సగం వీటి అమ్మకాల నుంచే వస్తోంది. టాంగ్ టాన్ వీటి రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎయిర్‌పాడ్స్ డిజైన్‌లోనూ ఆయన తోడ్పాటు చాలా ముఖ్యమైందని కంపెనీ వర్గాలు తెలిపారు. ఆయన కృషి వల్లే కంపెనీ వృద్ధిలో వాచ్, ఎయిర్‌పాడ్స్ కీలకంగా మారాయని వెల్లడించాయి. టాంగ్ టాన్ నేతృత్వంలోని ప్రొడక్ట్ డిజైన్ విభాగం ఉత్పత్తుల ఫీచర్లను నిర్ణయించడంలో చాలా కీలకంగా వ్యవహరించేదని కంపెనీలోని కొందరు వ్యక్తులు తెలిపారు. వాటి ఆకారం, లుక్ దగ్గరి నుంచి ఇంజినీరింగ్ వరకు అన్నీ టాంగ్ బృందమే నిర్ణయించేదని పేర్కొన్నారు. టచ్ ఐడి, ఫేస్ ఐడి, డిస్‌ప్లే వంటి హార్డ్‌వేర్ టెక్నాలజీస్ విభాగాధిపతి స్టీవ్ హోటెలింగ్ కూడా కంపెనీ నుంచి బయటకు వెళుతున్నారని తెలిపింది. ఇలా తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతోద్యోగులు వైదొలగడం ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# 70వేలకు చేరుకున్న సెన్సెక్స్



**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఆద్యంతం తీవ్ర ఊగిసలాట మధ్య చలించాయి. చివరకు లాభాలతో ముగిసాయి. రెండు ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం కూడా సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు తీవ్ర ఒడుదుడుకుల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలూ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 69,925.63 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,057.83 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. ఈ సూచీ 70వేల కీలక మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. చివరకు సెన్సెక్స్ 102.93 పాయింట్లు పెరిగి 69,928.53 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.70పాయింట్లు పెరిగి 20,997.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.39 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, యుపిఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, అదానీపోర్ట్స్, ఎల్‌టిఐఎమ్, ఐటిసి, కోల్ ఇండియా, ఎన్టీపీసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, గ్రాసిమ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిండాల్కో, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో డాక్టర్ రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, సిప్లా, ఐషర్‌మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బిపిసిఎల్ , ఒఎన్‌జిసి, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్, బ్రిటానియా, సన్‌ఫార్మా వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అయిన 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' షేరు విలువ సోమవారం బిఎస్ఇలో 20శాతంర్యాలీ చేసి రూ.85.02 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒ ఇష్యూ ధర రూ.32తో పోలిస్తే షేరు విలువ ఇప్పటి వరకు 165శాతం పెరగడం విశేషం. పిఎం కుసుమ్ పథకం కింద రుణాలిచ్చేందుకు ఐఆర్ఇడిఎ ప్రత్యేకంగా ఓరిటైల్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడమే ఈ ర్యాలీకి కారణంగా తెలుస్తోంది.

# డాలర్ల ట్రేడింగ్‌కు ఆర్‌బిఐ రెడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశీ ఆర్థిక వ్యవస్థను నిర్వహించడంలో ఆర్‌బిఐ పాత్ర ఎనలేనిది. పలు ఆర్థిక సంస్థలను నియంత్రిస్తూ, ఇండియాను వృద్ధిపథంలో నడిపించడానికి అలుపెరుగని పోరాటం చేస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే కొన్ని నిర్ణయాలు కఠినతరమైనా, క్లిష్ట పరిస్థితుల్లో తీసుకోక తప్పడం లేదు. స్వదేశీ సంస్థలను కంట్రోల్ చేయడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్‌బిఐ నియంత్రిస్తూ ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో విదేశీ కరెన్సీ సర్క్యులేషన్ రిజర్వ్ బ్యాంకు కనుసన్నల్లోనే జరుగుతుంది. సాధ్యమైనంత వరకు వాటిని ఖర్చుపెట్టడాన్ని అడ్డుకుంటూ, విదేశీ ద్రవ్య నిల్వలు పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే అనుకోని పరిస్థితుల్లో రూపాయి విలువ క్షీణిస్తున్న సమయంలో మాత్రం వెంటనే రంగంలోకి దిగుతుంది. సరిగ్గా ఇప్పుడు అదే చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. డాలరుతో పోలిస్తే భారత్ కరెన్సీ విలువ జీవిత కాల కనిష్టానికి చేరింది. దీంతో రూపీ నష్టాన్ని పరిమితం చేసేందుకు యుఎస్ డాలర్లను ఆర్‌బిఐ విక్రయించాలని చూస్తున్నట్లు మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆ పని చేయవచ్చని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో సోమవారం చాలా ఆసియా కరెన్సీలు క్షీణించగా, రూపీ నష్టాలు అదుపులోకి వస్తాయని భావించే వారూ ఉన్నారు. గతంలో నవంబరు 10న 83.42 వద్ద రూపాయి జీవితకాల కనిష్టాన్ని నమోదుచేసింది. అయితే ఈ స్థాయి వద్ద రూపాయి విలువను ఆర్‌బిఐ కాపాడే ప్రయత్నం చేస్తుంటుంది అని ఓ ప్రైవేట్ బ్యాంకుకు సంబంధించిన విదేశీ మారక ద్రవ్య ప్రతినిధి తెలిపారు.


# కొత్త వ్యాపారంలోకి కోకా-కోలా..

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన దిగ్గజ బెవరేజెస్ తయారీ సంస్థ కోకా-కోలా భారత మార్కెట్లపై భారీగా దృష్టిసారించింది. ఈ క్రమంలో అనేక కొత్త ఉత్పత్తులను విడుదల చేస్తోంది. కోకా-కోలా ఇండియా తాజాగా ఆల్కహాలిక్ బెవరేజెస్ మార్కెట్లోని వ్యాపారాన్ని టార్గెట్ చేసింది. దీనికి ముందు దేశంలో టీ బ్రాండ్ విడుదల చేసింది. అయితే ప్రస్తుతం లెమన్-డౌ ఉత్పత్తి పైలట్ టెస్టింగ్‌తో ఆల్కహాల్ మార్కెట్లోకి దూసుకుపోవాలని నిర్ణయించింది. రెడీ టు డ్రింక్ ఆల్కహాల్ విభాగంలో వ్యూహాత్మక విస్తరణపై కంపెనీ దృష్టిసారించింది. లెమన్-డౌ భారతదేశంలో కోకా-కోలా మొట్టమొదటి ఆల్కహాలిక్ పానీయాల సమర్పణను సూచిస్తుంది. కంపెనీ తొలుత దీనిని గోవా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో పైలట్ విక్రయాలను మొదలుపెట్టింది. ఆల్కహాలిక్ కాక్‌టైల్ లెమన్-డౌ దీనికి 'చుహై' అని కూడా పిలుస్తారు. ఇది జపాన్ నుంచి ఉద్భవించింది. భారతీయ ఆల్కహాల్ పంపిణీ, తయారీ రంగాలలోని సంక్లిష్టతలను గుర్తిస్తూ, కోకాకోలా భారీ నియంత్రణ, పన్నుల కారణంగా క్రమంగా మార్కెట్లోకి ప్రవేశించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.




# దిగిరానున్న ఉల్లి ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెరిగిన ఉల్లి ధరలు త్వరలోనే దిగొస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జనవరిలో కిలో ఉల్లి ధర రూ.40 దిగువకు చేరుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లి సగటు ధర రూ.57.02గా ఉంది. ఇటీవలి కాలంలో ఉల్లి ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఉల్లి ఎగుమతులను వచ్చే యేడాది మార్చి వరకు నిషేధించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో కిలో ఉల్లి ధర రూ.80 దాటింది. మండీల్లో రూ.60పైనే పలుకుతోంది. దీంతో కేంద్రం రంగంలోకి దిగి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు దిగొస్తాయని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ రోహిత్ కుమార్ సింగ్ పై విధంగా స్పందించారు. 'కొంతమంది కిలో ఉల్లి ధర రూ.100 దాటుతుందని అంటున్నారు. కానీ రూ.60 దాటదని మేం చెబుతూ వస్తున్నాం. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా సగటు ధర రూ.57.02గా ఉంది. ఇది రూ.60 దాటదు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. కొంతమంది వ్యాపారులు బంగ్లాదేశ్, భారత్ మార్కెట్ల మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని సాకుగా చూపి రైతులను మధ్యపెడుతు న్నారు. దీని వల్ల వ్యాపారులే నష్టపోతారు' అని రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. జులై నుంచి ఉల్లి ధర పెరుగుదల రేటు రెండంకెల్లో నమోదవుతోంది. అక్టోబర్‌లో ఇది 42.1 శాతం వద్ద నాలుగేళ్ల గరిష్టానికిచేరింది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 4 మధ్య దేశం నుంచి 9.75 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి అయింది. బంగ్లాదేశ్, మలేషియా, యుఎఇ మన ఉల్లిని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి సాగు విస్తీర్ణం తగ్గిందనే వార్తలు వెలువడినప్పటి నుంచి దేశంలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని కట్టడి చేయడం కోసమే కేంద్రం పలు చర్యలకు ఉపక్రమించింది.



## వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లలో అదానీ దూకుడు..

**ముంబై, డిసెంబరు 11:** ఈ యేడాది ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న అదానీ గ్రూప్ ఎట్టకేలకు తిరిగి నిలదొక్కుకోగలిగింది. అంతర్జాతీయ స్థాయిలో భారీ పెట్టుబడులను ఆకర్షిసూనత, ముందుకు దూసుకువెళ్తోంది. తాజాగా తమ కంపెనీల భవిష్యత్ ప్రణాళికను గ్రూప్ చైర్మన్ గౌతమ్ అంబానీ వెల్లడించారు. మల్టీ బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీల ర్యాలీ స్టాక్ మార్కెట్లో కొనసాగుతోంది. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వివిధ రంగాల్లో తమ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు గౌతమ్ అదానీ తెలిపారు. మొత్తం 7 లక్షల కోట్ల మేర ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. రాబోయే 10యేళ్లలో ఎనర్జీ సొల్యూషన్స్‌లో భారీగా పెట్టుబడి పెట్టేందుకు తమ ప్రణాళికను



ఇటీవల ప్రకటించారు. ఈ మేరకు స్టాక్ ఎక్ఛేంజీ ఫైలింగ్‌లో వివరాలు వెల్లడించారు. పర్యావరణ హితంగా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తున్నట్లు చెప్పారు. 2025 నాటికి కార్బన్-న్యూట్రల్ పోర్ట్ కార్యకలాపాలను జాతీయ ప్రమాణంగా సెట్ చేస్తామని ఎక్స్‌లో తెలిపారు. '2040 నాటికి ఎపిసెజ్‌ను నికర జీరోగా నిలపాలని భావిస్తున్నాం. పర్యావరణ అనుకూల పరివర్తనలో భాగంగా అన్ని క్రేన్లను విద్యుదీకరించడం, డీజిల్ ఆధారిత వాహనాలను బ్యాటరీ బేస్డ్ ఐటివిలుగా మార్చడం వంటి చర్యలు తీసుకోనున్నాం. ఇందుకుఅదనంగా 1000ఎండబ్ల్యు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఇన్‌స్టాల్ చేయాలని చూస్తున్నాం'అని సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు. గుజరాత్‌లోని కచ్ వద్ద తమ సంస్థ అభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు సంబంధించిన ప్రణాళికలను కూడా ఆయన పంచుకున్నారు. ఎడారిలో 726 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చేపట్టనున్న ఈప్రాజెక్ట్, అంతరిక్షం నుంచి కూడా కనిపిస్తుందన్నారు. 20 మిలియన్ల గృహాలకు కరెంట్ సరఫరా చేసేవిధంగా 30జిడబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.